నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సోమవారం
15 ఏప్రిల్ 2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల



## గ్రామ స్వరాజం చంద్రబాబుతోనే సాకారం

### ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలంటే చంద్రబాబు రావాలి

### రాష్ట్రంలో అవినీతి, అరాచకం తప్ప అభివృద్ధి లేదు

### కన్నతల్లికి, తోబుట్టువులకు న్యాయం చేయని జగన్

### రాష్ట్రంలోని మహిళలకు ఏం న్యాయం చేస్తాడో ఆలోచించాలి

### జగన్ మాయమాటలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు

### గొట్టిపాటి లక్ష్మిపై పూలవర్షం కురిపించిన చౌటపాలెం, శామంతపూడి



దర్శి, మేజర్‌న్యూస్: గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం చంద్రబాబుతోనే సాధ్యం అని, పంచాయతీరాజ్ వ్యవస్థను జగన్ నిర్వీర్యం చేశారని దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలంలోని తూర్పుచౌట్‌పాలెం, శామంతపూడి గ్రామాలలో గొట్టిపాటి లక్ష్మి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలోని వ్యవస్థలు అన్నిటిని జగన్ నాశనం చేసాడని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశలు రావాలంటే చంద్రబాబుతోనే సాధ్యం అన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్రంలో అవినీతి తప్ప అభివృద్ధి లేదన్నారు. లిక్కర్, శాండ్, గంజాయి మాఫియా రాజ్యమేలు తుందని దుయ్యబట్టారు. దేశంలో గంజాయి ఎక్కడ పట్టుబడిన ఏపినే కేంద్ర బిందువుగా జగన్ తయారు మిగతా 3లో



# యువత చేతుల్లోనే రాష్ట్ర భవిష్యత్తు






### సైకో పాలనలో యువత జీవితం అంధకారం

### చంద్రన్నతోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు

### సైకిల్ గుర్తుకు ఓటెయ్యాలి, టిడిపికి పట్టం కట్టాలి

### టిడిపి, జనసేన, బిజేపి యువత ఆత్మీయ సమావేశంలో దామచర్ల, మాగుంట పిలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్: యువత ఆలోచించాలి, సైకో జగన్ పాలనలో యువత జీవితం అంధకారం, చంద్రబాబు నాయుడు పరిపాలనలోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని ఎన్డీయే కూటమి నేతలు అన్నారు. ఆదివారం నగర పరిధిలోని అస్టోనా ఫంక్షన్ హాలులో టిడిపి, జనసేన, బిజేపి ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎన్డీయే కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్, ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బిజేపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ముందుగా మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందన్నారు. ఓటు రూపంలో అరాచక పాలనకు చరమ గీతం పాడాలన్నారు. ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ జగన్ పాలనలో యువత గంజాయి మత్తులో ఊగుతున్నారన్నారు. యువతకు ఉద్యోగాలు లేవు, నిరుద్యోగ యువత సమస్య పెరిగిందన్నారు. జాబ్ క్యాలెండర్ ఊసే లేదన్నారు. యువత జీవితాలు మిగతా 3లో



## నమ్మకానికి అందలం కోటపాటి జనార్ధన్

టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా కోటపాటి జనార్ధన్ నియామకం

టిడిపి శ్రేయస్సు కోసం అనునిత్యం శ్రమించిన నేత

తల్లి విశాలక్ష్మమ్మ జిల్లా, రాష్ట్రస్థాయిలో సర్పంచిగా గుర్తింపు

కోటపాటి జనార్ధన్‌రావు టిడిపి పట్ల చూపిన విధేయత ఆయనకు రాష్ట్రస్థాయి పదవి

కోటపాటి జనార్ధన్‌కు అభినందనలు తెలిపిన ఉగ్ర, పువ్వాడి, ఏలూరి, యారవ

# సానుభూతి కోసమే రాయిదాడి డ్రామా: ఎమ్మెల్యే గొట్టిపాటి



అద్దంకి, మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రచారంలో తీవ్ర ప్రజా వ్యతిరేకత వ్యక్తంకావడంతో సానుభూతి కోసమే జగన్‌రెడ్డి గులకరాయి డ్రామా ఆడుతున్నాడని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్‌రెడ్డి ప్రజలకు చెప్పుకోవడనికి ఒక మంచి పని చేయలేదని అనుభవారాహిత్యం, అవినీతి అక్రమాలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని అన్నారు. గడిచిన ఐదు సంవత్సరాలలో రాష్ట్రానికి ఒక పరిశ్రమ తీసుకు రాలేదని, ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని, రాష్ట్ర పురోగతిని సైతం బలిచ్చారని, అరాచకత్వంతో ఆంధ్రప్రదేశ్‌ను అగాధంలోకి నెట్టి చేసేది లేక కొత్త డ్రామాలకు తెరలేపేరని విమర్శించారు. నాలుగు రోజుల్లో సంచలనమైన సంఘటన జరుగుతుందని, ఎన్నికల మూడును మార్చేస్తుందంటూ వైసీపీ సోషల్ మీడియా చెప్పిన నాలుగో రోజే ఈ రాయిదాడి ఘటన ఈ డ్రామాలో భాగం కాదా అని ప్రశ్నించారు. 2019 ఎన్నికల్లో కోడి కత్తి డ్రామా, మా చిన్నానను చంపేశారు, ఒక్కఛాన్స్ అంటూ మిగతా 3లో

# తెదేపాలోకి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాస్టి

### ఎంపీటీసీ జాస్టి హేమలత, సర్పంచ్ గర్నపూడి కోటమ్మ చిన్నబ్బాయి

### మాజీ సర్పంచ్ జాస్టి గోపాలకృష్ణ, ఉప సర్పంచ్ కొమెర వెంకటేశ్వర్లు

### వీరితో పాటు 500 కుటుంబాలు పార్టీలోకి చేరిక

### పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, మేజర్‌న్యూస్: వైసీపీ సీనియర్ నేత మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాస్టి వెంకట నారాయణ (బాబు) తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు ఆయనకు ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్, ఎంపీటీసీ లతో పాటు వందమంది వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ జాస్టి వెంకటనారాయణ బాబు మాట్లాడుతూ కూటమి అభ్యర్థి తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నాయకత్వాన్ని బలపరిచేందుకు భారీ మెజార్టీ సాధించే విధంగా కృషి చేస్తానని మిగతా 3లో

## అంబేద్కర్ కు ఘన నివాళి: జిల్లా కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటుహక్కును అందరూ వినియోగించుకున్నప్పుడే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ కు ఘన నివాళి అర్పించినట్టు అవుతుందని జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాషా పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత జ్యోతి వెలిగించి అనంతరం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి సత్తిబాబు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ డిబోరా, మత్స్య శాఖ ఎ డి సైదా, జిల్లా లోని సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ అధికారులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ కు నివాళులర్పించిన అడిషనల్ ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: నవభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు ఏప్రిల్ 14 న జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అడిషనల్ ఎస్పి టీ.పీ.విఠలేశ్వర్,పోలీస్ అధికారులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప మేధావి, సంఘ సంస్కర్త, ఆర్థిక శాస్త్రవేత్త, రాజనీతిజ్ఞుడని కొనియాడారు. ఆఈ కార్యక్రమంలో ఆడిషనల్ ఎస్పీతో పాటు డిసిఆర్బి ఇన్స్పెక్టర్ బాలమురళీకృష్ణ, వెల్ఫేర్ ఆర్.ఐ డి.శ్రీనివాసరెడ్డి,ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తానన్న తాండ్ర



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: భరత మాత ముద్దు బిడ్డ, దార్శనికుడు, భారత రాజ్యాంగ నిర్మాత మరియు భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపిటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు ఆధ్వర్య ంలో ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, సెక్రటరీ సయ్యద్ అఖిల్, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, మేకా ఏడుకొండలు, కృష్ణా రావు, అబ్దుల్ రజాక్, పసుపులేటి ప్రసాద్, పి రాధాకృష్ణ మూర్తి, పీట సారథి, పోతు రాజు రెడ్డి, అడే కిషోర్ మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ కు నివాళులర్పించిన అగ్నిమాపక సిబ్బంది



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్:భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్.అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా బాపట్ల పట్టణం లో ఉన్న అగ్నిమాపక ఫైర్ స్టేషన్ లో అగ్నిమాపక అధికారి వెంకటేశ్వరరావు డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో ఏ ఎస్సై అబ్దుల్ మునాఫ్, ఫైర్ సిబ్బంది ఉన్నారు.

# టీడీపీ లో చేరిన వివిధ సామాజిక వర్గాలకు చెందిన 160 కుటుంబాలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో వైసీపీ పార్టీ నుండి టీడీపీలోకి వివిధ సామాజిక వర్గాలకు చెందిన 160 కుటుంబాలకు చెందిన, ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ,కాపు తదితర సామాజిక వర్గాలకు చెందిన వారు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పనిచేయాలని నిశ్చయించుకొని వైసీపీ పార్టీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారికీ మాజీ మంత్రి,వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కూటమి అభ్యర్థి నక్కాఆనందబాబు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి నక్కా ఆనందబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన నెలకొందని,జగన్ మోహన్ రెడ్డి ఎన్ని డ్రామాలు ఆడిన ప్రజలు జగన్మోహన్ రెడ్డిని నమ్మే పరిస్థితిలో లేరని ఆయన అన్నారు.కోడి కత్తి డ్రామా,బాబాయ్ ని హత్య చేసి చంద్రబాబు నాయుడు హత్య చేశాడని ప్రచారం చేయటం ద్వారా సింపతితో ముఖ్యమంత్రి అయ్యాడని,ప్రజలు జగన్మోహన్ రెడ్డి ఆడిన నాటకాలు అన్ని తెలుసుకుని ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ లో జేరి చంద్రబాబు నాయుడుతో నడవాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆనందబాబు అన్నారు.నిన్న విజయవాడ రోడ్ షోలో కొత్త నాటకానికి తెర లేపి రాయి విసిరి నట్లు డ్రామా ఆడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు.సీఎం హెూదాలో ప్రచారం నిర్వహిస్తుంటే అడుగడుగునా విద్యుత్ కు అంతరాయం ఏర్పడటం సమంజసమేనా అన్నారు. పూర్తి సెక్యూరిటీ కలిగి ఉన్న వ్యక్తిని సిబ్బంది ఎప్పుడూ కంటికి రెప్పలా చూస్తారని అటువంటి వివిఐపి పైదాడి జరుగుతుంటే,పోలీసులు గాని, దాడి చేసే వ్యక్తి చుట్టుపక్కల ఉన్న వైసీపీ కార్యకర్తలు గానీ గమనించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.2019 ఎన్నికలకు ముందు ఆడిన డ్రామాలతో పోలిస్తే, ఇది కూడా అటువంటిదేనని అ నిపిస్తుందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.ఏది ఏమైనా,ఎవరు ఎన్ని డ్రామాలు ఆడినా ప్రజలందరూ కూడా నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా గెలిపించాలని,ఎంపీ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణ ప్రసాదను,ఎమ్మెల్యేగా తనను సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, మండల పార్టీ కన్వీనర్ వాకా శేషుబాబు,నాయకులు బట్టు మల్లికార్జునరావు,యర్రంశెట్టి కరుణ శ్రీనివాస రావు,యడ్ల జయశీలరావు, కనపర్తి సుందరరావు,మాజీ ఎంపీపీ వేజెండ్ల సతీష్,లంకా ప్రసాద్,మాజీ గ్రామ సర్పంచ్ లు మండవ రామకోటేశ్వరరావు,రాయన ప్రసాదరావు,గోవర్ధనగిరి విజయ్, మద్దా చిననాంచారయ్య,రావూరి ప్రసాద్ రావు, ఎంపీటీసీ దున్న తిరుపతి బాబు, జంగంశ్యాంసన్,కంభం సుధీర్,ఆదిన బసవ పున్నయ్య,పోకూరి సురేంద్ర,కనపర్తి రమేష్,డొక్కు సాయి,అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ,జనసేన కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేజ్రీవాల్ అరెస్టుకు ఇండియా కూటమి నిరసన




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఇండియా కూటమి బాపట్ల జిల్లా శాఖ పార్టీలైన కాంగ్రెస్ సిపిఐ సిపిఎం సమాజ్ వాది పార్టీ,ఆప్, వి సి కె తదితర పార్టీల ప్రతినిధులు ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా బాపట్ల రైల్వే స్టేషన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి వారికి ఘనమైన నివాళి అర్పించి వారి యొక్క ఆశయ సాధనకు పునరంకితం అవుతామని ప్రతిజ్ఞ చేసి తదుపరి అంబేద్కర్ విగ్రహం సాక్షిగా విలేకరులతో మాట్లాడుతూ తొలుత కార్యక్రమ సమన్వయ కర్త బాపట్ల జిల్లా సమాజవాది పార్టీ అధ్యక్షుడు మేధ శ్రీనివాసరావు లోక్ సభ ఎన్నికలు తరుముకొస్తున్న సమయంలో పంజాబు ఢిల్లీ రాష్ట్రాలలో అధికారంలో ఉన్న ఆప్ జాతీయ కన్వీనర్ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రివాల్ ను అరెస్టు చేసి, ఆ పార్టీ ఎన్నికలకు సరిగ్గా సమాయత్వం అవలేని పరిస్థితిని కల్పించుట దుర్మార్గం అని విమర్శించారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంటా అంజిబాబు మాట్లాడుతూ అంబేద్కర్ పటిష్ట మైన భారత రాజ్యాంగం రూపొందించుటలో వారు ఎన్నో వ్యయప్రయాసలు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. బాపట్ల జిల్లా సిపిఎం కార్యదర్శి గంగయ్య మాట్లాడుతూ ప్రపంచంలో నేడు కొన్ని దేశాలలో భారతదేశంలో జరుగుతున్న ప్రజాస్వామ్యం అపహాస్యము గురించి చర్చ జరుగుట చాలా సోచనీయం అన్నారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలు అయిన సామ్యవాదము,సమానత్వము, లౌకికవా దం మొదలైన వాటిని కాపాడుకోవాల్సిన అవసరాన్ని నొక్కి వక్కాణించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దండు రేణుక, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దేవరాజ్, శీలం సాగర్, ప్రభుదాస్, సిపిఎం నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, కే నాగేశ్వరరావు, వై భాస్కరరావు, సమాజవాది పార్టీ నాయకులు బోయిన సూరిబాబు, కాండ్రు శరత్ కుమార్, మోర్ల చిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత, బలహీన వర్గాల అభివృద్ధి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక ఐలాండ్ సెంటర్ గల విగ్రహానికి, మండలంలోని నడింపల్లి గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులుపూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, చెరుకుపల్లి టౌన్ టిడిపి అధ్యక్షులు నాగుల పున్నారావు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు చుక్కా కోటయ్య, బాపట్ల పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు ఉప్పాల సాంబశివరావు, కావూరు సర్పంచ్ చెల్లి జ్యోతి, రవికుమార్, టిడిపి నాయకులు ఎం ఆర్ కె మూర్తి, కందుల వెంకటేశ్వరరావు, నాగుల నరేంద్ర, పులి కొండలు, దివి శ్రీనివాసరావు, ఈ ఊరి దుర్గాప్రసాద్, మోహన్ బాబు, వేము సోమయ్య, బడుగు ఫణి, బడుగు రాజేష్, పెద్దపల్లి లీలా కృష్ణ, నాయుడు అంబేద్కర్, ముత్తయ్య, దాసరి రమణ మాస్టర్, తుళ్లూరు నాగబాబు, పులి కిరణ్, సూరి తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పై జరిగిన దాడిని ఖండిస్తూ ధర్నా నిర్వహించిన కోన



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు కోన రఘుపతి. మొన్న రాత్రి విజయవాడలో వైయస్ జగన్మోహన్ రెడ్డి మీద జరిగిన దాడికి నిరసనగా బాపట్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ దగ్గర గల అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జి లు ధరించి నిర సన తెలియజేశారు.ఈ సందర్భంగా కోన రఘుపతి మాట్లాడుతూరాజకీయాల్లో వ్యక్తి దాడులు తీవ్రమైన విషయం విధానాలపై, సిద్ధాంతాలపై ఘర్షణ పడాలే గాని ఈ రకమైన ప్రేరేపణ హర్షింపదగినది కాదు.ఆది నుండి ఆంధ్ర ప్రదేశ్ లో ప్రతిపక్షం జగన్ మోహన్ రెడ్డి పై తమ అక్కసును వెళ్లగక్కుతూనే ఉన్నారు. తండ్రీ, సుపుత్రుడు, దత్త పుత్రుడు మొదట్నుంచి వారి కార్యకర్తలను జగన్ పై ద్వేషాన్ని నింపే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. ఒక ముఖ్య మంత్రిని సైకో అనడం నుంచి మొదలు ఎవరైతే ఎక్కువ కేసులు పెట్టించు కొంటారో వారికే పదవులు అని వారి కార్యకర్తలని రెచ్చగొ డ్డటం వంటి నీచ రాజకీయాలు చేస్తున్నారు. ఆ ప్రేరేపణ లో భాగమే ఈనాటి మానాయకుడి పై దాడి. ఈ దాడిని ప్రజా స్వామ్యవాదులు అందరూ ఖండించాలని అలాగే వైఎస్ ఆర్సీపీ కార్యకర్తలు ,అభిమానులు సంయవనం పాటించాల ని కోరారు.

## ప్రముఖ లాయర్ తెలుగుదేశం పార్టీలో చేరిక



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన, భట్టిప్రోలు మండలం పల్లెకోన గ్రామ నివాసి మద్దా చిన నాంచారయ్య ఆదివారం తెలుగు దేశం పార్టీలో చేరారు. ఆనందబాబు నాంచారయ్యకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,మండల పార్టీ కన్వీనర్ వాకా శేషుబాబు,మాజీ ఎంపీపీ వేజెండ్ల సతీష్, మాజీ వైస్ ఎంపీపీలు యడ్ల జయసీల రావు, కనపర్తి సుందరరా వులు,పల్లికోన మాజీ సర్పంచ్‌లు మండవ రామకోటేశ్వరరావు,రాయన ప్రసాదరావులు, రావూరి ప్రసాద్, రాజుల పాటి వెంకటేశ్వరరావు, బుల్లెద్దు పాపారావు తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన అగ్నిమాపక వారోత్సవాలు



కొండపి, మేజర్‌న్యూస్: కొండపి అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలు ఆదివారం ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా అగ్నిమాపకాధికారి సీహెచ్.వెంకట్రావు ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అగ్నిమాపక వారోత్సవాల కరపత్రికను సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. ప్రకృతి విపత్తులు సంభావించిన సమయంలో అగ్నిమాపక సిబ్బంది వాడే పరికరాల ను, కరపత్రం ఆవిష్కరణ సమయంలో ప్రదర్శించారు. కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మాన్‌లు, డిఒపీలు, అగ్నిమాపక భటులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# యువత చేతుల్లోనే రాష్ట్ర భవిష్యత్తు



**మొదటి పేజీ తరువాయి** బాగుపడాలంటే మళ్లీ చంద్రబాబు నాయుడు పాలన రావాలన్నారు. యువత బాగా ఆలోచించాలి, సైకో జగన్ సర్కార్‌ను గద్దె దించాలన్నారు. ఎన్నడులేని విధంగా ఒంగోలులో బాలినేని ఫ్యాక్షన్ రాజకీయాలు చేస్తున్నారన్నారు. యువతను గంజాయి మత్తులోకి దించి, టిడిపి నేతలపై ఉసిగొల్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ జగన్ రెడ్డి ఏపికి అప్పులాంధ్రప్రదేశ్‌గా మార్చారన్నారు. యువతకు జాబ్ రావాలంటే బాబు అధికారంలోకి రావాలన్నారు. సైకిల్ గుర్తుకు ఓటేసి ఒంగోలు ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్‌ను గెలిపించాలన్నారు. బిజేపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ మాట్లాడుతూ ఎన్డీయే కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా బిజేపి పని చేస్తుందన్నారు. అరాచక పాలనకు చమర గీతం పాడాలన్నారు. ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్, ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎద్దుశశికాంత్ భూషణ్, సూర్యప్రకాశ్‌రెడ్డి, జనసేన కార్పొరేటర్ మలగా రమేష్, చిట్టెం ప్రసాద్, కల్యాణ్ ముత్యాల, బిజేపి జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## 36వ డివిజన్‌లో ఆత్మీయ సమావేశం

### హాజరైన దామచర్ల, రియాజ్, గోరంట్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్: 36వ డివిజన్ కార్యకర్తలు, నాయకులతో ఆదివారం రాత్రి ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్ధన్, సతీమణి నాగసత్యలత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కలసికట్టుగా పనిచేయాలని సూచించారు. జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, గోరంట్ల రవికుమార్, ఈదర మోహన్, మంత్రి శ్రీనివాసరావు, తెదేపా, జనసేన, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అందరివాడు అంబేద్కర్.

### ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



అద్దంకి మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు అద్దంకి పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో పట్టణంలోని బంగ్లా రోడ్డు నందుగల అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన వేడుకలకు వైకాపా ఇన్చార్జి హనిమి రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద జరిగిన జయంతి వేడుకల్లో ఇన్చార్జి తో పాటు నియోజకవర్గ పరిశీలకులు వెంకారెడ్డి, మాజీ ఎంపీపీ జ్యోతి హనుమంతరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ వైస్‌చైర్మన్ దేసు పద్మేష్, రవికుమార్, సురేష్ భువనేశ్వరి తదితరులున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలకు నియోజకవర్గ ఇన్చార్జ్ అడుసుమల్లి కిషోర్ బాబు అధ్యక్షత వహించగా మాజీ కేంద్రమంత్రి జేడీ శీలం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ అండ్ మైనారిటీస్ ఐక్యవేదిక మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్‌బాబు అధ్యక్ష వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సింగరకొండ రహదారిలోని బదిరుల ఆశ్రమ పాఠశాలలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాత్మ పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలోను అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.



## అశోక్ రెడ్డి కృషితోనే సిమెంట్ రోడ్లు, త్రాగునీరు

### 4వ వార్డు ఇంటింటి ప్రచారంలో అశోక్ రెడ్డి సతీమణి పుష్పలీల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో సిమెంట్ రోడ్లు, త్రాగునీరు అశోక్‌రెడ్డి కృషితోనే సాధ్యమైందని ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి సతీమణి శ్రీమతి పుష్పలీల ప్రజలకు వివరించారు. పట్టణంలోని 4వ వార్డు ఏబిఎం పాలెంలో ఇంటింటికి తిరిగి నాడు తెలుగుదేశం హయాంలో జరిగిన అభివృద్ధిని గుర్తు చేస్తూ, మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. తాము గిద్దలూరులో స్థానికంగా కూతవేటు అంత దూరంలో ఉంటామని మీకు ఏ సమస్య పరిష్కారం చేస్తామన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో గిద్దలూరు ఎన్డీయే కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న ముత్తుముల అశోక్ రెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న మాగుంట శ్రీనివాసరెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 20 కుటుంబాలు టిడిపిలో చేరిక



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: 2014లో జరిగిన అభివృద్ధి తప్ప 2019లో అభివృద్ధి శూన్యం అంటూ రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహ కార్యదర్శి దామచర్ల సత్య పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని దావగూడూరు గ్రామంలో వైసీపీ పార్టీ నుంచి 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమం రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి దామచర్ల సత్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్టు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు మండల టిడిపి సీనియర్ నాయకుడు పి.పెదబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దావగూడూరు మాజీ సర్పంచ్ చదలవాడ బ్రహ్మేంద్రం పాల్గొన్నారు.

## హరిహరసుత అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

### అయ్యప్పస్వామి జన్మనక్షత్రం, విశేషపూజలు, భక్తులకు అన్నదానం



ఒంగోలు, మేజర్‌న్యూస్: భక్తులు కోరిన కోర్కెలు తీర్చే స్వామి హరిహరసుత అయ్యప్ప స్వామి అని ఒంగోలు కొత్తపట్నం బస్టాండ్ కూడలి వద్ద ఉన్న హరిహరసుత అయ్యప్ప స్వామి దేవాలయం ఛైర్మన్ కాలే వెంకటేశ్వర్లు అన్నారు. అయ్యప్ప స్వామి వారి జన్మ నక్షత్రం సందర్భంగా ఆదివారం ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక అలంకారం, పూజలు నిర్వహించారు. పూజారి వెల్లూరి మణికంఠ శర్మ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ కాలే వెంకటేశ్వర్లు మాట్లాడారు. అన్నదాన కార్యక్రమాన్ని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సెక్రటరీ పువ్వాడ సురేష్ కుమార్, ట్రెజరర్ నాళం శివ గోవర్ధన్, కమిటీ సభ్యులు బాలకృష్ణారావు, గోపాలరావు, డీకే బాబు, హరికోటేశ్వరరావు, బొమ్మనిశెట్టి శ్రీరాములు, టి చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజం చంద్రబాబుతోనే సాకారం

**మొదటి పేజీ తరువాయి** చేశారని అన్నారు. యువత జీవితాలతో జగన్ చెలగా టం ఆడుతున్నారన్నారు. కన్నతల్లికి, తోడ బుట్టిన చెల్లెళ్లకు న్యాయం చేయని జగన్ రాష్ట్రంలోని మహిళ లకు ఏం న్యాయం చేస్తారని ఎద్దేవా చేశారు. జగన్ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని అన్నారు . తూర్పు చౌటపాలెం, శామంతపూడి గ్రామాలలో గొట్టిపాటి లక్ష్మి పై ప్రజలు పూల వర్షం కురిపించారు. ఆ గ్రామాలలో గొట్టిపాటికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు ఎదురేగి హారతలు ఇస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు, గొట్టిపాటి లక్ష్మి తల్లి మాజీ ఎమెల్యే గొట్టిపాటి నరసయ్య భార్య పద్మ, టిడిపి, జనసేన, బి.జె.పి నాయకులు పాల్గొన్నారు.

## సానుభూతి కోసమే రాయిదాడి డ్రామా

**మొదటి పేజీ తరువాయి** డ్రామాలేశారని ఇప్పుడు టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ప్రభంజనం సృష్టిస్తుందని తెలుసుకొని రాయిదాడి డ్రామాకు తెరలేపేరని దుయ్యబట్టారు. రాత్రి 7 గంటల నుంచి కరెంటు తీసేయడం, 8:10కి దాడి ఘటన అంటూ ప్రచారం చేయడం, రాత్రి 11 గంటలకు కుటుంబ సమేతంగా ఆసుపత్రికి వెళ్ళటం ఇదంతా మీ సానుభూతి నాటకాలు అన్నారు. ఘటన జరిగిన నాలుగవ నిమిషానికి క్యాట్ బాల్‌తో ఉపయోగించారని సాక్షి బ్లూ మీడియా, జగన్ సోషల్ మీడియాకు ఎలా తెలుసని ప్రశ్నించారు. డ్రామా జరిగినప్పుడు చుట్టూ వైసిపి కార్యకర్తలు, పోలీసులని, మరి నిందితుడిని ఎందుకు పట్టుకోలేకపోయారని ప్రశ్నించారు. విజయవాడలో సీఎం పర్యటనలో మూడు గంటలు కరెంటు కోత నిర్వహించారంటే సీఎం పర్యటన ప్రాంతానికి కరెంటు ఇవ్వలేని దుస్థితిలో రాష్ట్రం ఉందా అని ఎద్దేవా చేశారు. చీకట్లో జగన్ రోడ్డు షోకు అనుమతించారంటే ఇది ముందస్తు కుట్రలో భాగం కాదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రికే రక్షణ కల్పించలేని సిఎస్, డిజిపి, ఇంటిలిజెన్స్ చీఫ్ ను ఈసీ తక్షణమే విధుల నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. డ్రామాలు ప్రజలు నమ్మే రోజులు పోయాయని, గుణపాఠం చెప్పడనికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## 30 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశంపార్టీలో చేరిక

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కలుజువ్వ లపాడు ఎస్సీ పాలెంలో 30 కుటుంబాలు తెలుగు దేశం పార్టీ తీర్థం పుచ్చు కున్నారు. పార్టీలో చేరిన వారిలో ముండ్లపాటి పెద అంకయ్య, ముండ్లపాటి విజయ్, ముండ్లపాటి కృప, ముండ్లపాటి వెంకటయ్య, ముండ్లపాటి చిన్నయ్య, ముండ్లపాటి సుబ్బమ్మ, ముండ్లపాటి అనూష, ముండ్లపాటి మధుమతి, ముండ్లపాటి కమలమ్మ, కందుల కృపయ్య( పాస్టర్), ముండ్లపాటి ముంగయ్య, ముండ్లపాటి నరసమ్మ, ముండ్లపాటి మీరమ్మ, ముండ్లపాటి సౌజన్య, ముండ్లపాటి కృపమ్మ, ముండ్లపాటి దానమ్మ, డోల నరసమ్మ, ప్రమీలమ్మ, దూదేకుల నాసర్వలి (గార్లదిన్నె ), ముండ్లపాటి జ్యోతి, ముళ్ళపాటి కమలమ్మ, దర్శనం సామేలు, ముండ్లపాటి సామేలు తదితర 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైసీపీకి ఓట్లు వేసి తప్పు చేసామని తమ ఓట్లు దండుకొని ఎస్సీలను నిలువునా వైసిపి పార్టీ మోసం చేసిందని బడుగు బలహీన వర్గాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు పులివేముల ఏసుదాసు, మాజీ సొసైటీ అధ్యక్షుడు తిప్పిరెడ్డి వెలగొండ రెడ్డి, మాజీ సర్పంచి వెంకటసుబ్బారెడ్డి, నాలి బాలయ్య యాదవ్, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోండా ఉమాను సన్మానించిన దారపనేని



పామూరు, మేజర్‌న్యూస్: విజయవాడ సెంట్రల్ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి బోండా ఉమామహేశ్వరరావును కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఆది వారం విజయవాడలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. కనిగిరి ప్రాంతానికి చెందిన ఓటర్లు నివాస ముంటున్న ఎన్టీఆర్ నగర్, మధురానగర్, రాజరాజేశ్వరి నగర్, సింధూనగర్‌లో నివాసం ఉంటున్న వారిని తెలుగుదేశం పార్టీ సెంట్రల్ కార్యాలయానికి తీసుకువెళ్లి పరిచయ వేదిక కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికలలో ప్రచార పర్వం భారీగా నిర్వహించి తన గెలుపునకు కృషి చేయాలని తెలిపారు. దారపనేని చంద్రశేఖర్, నూతంగి నారాయణ, నూతంగి నరసింహారావు బోండా ఉమామహేశ్వరరావును సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.

## తెదేపాలోకి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాస్తి

**మొదటి పేజీ తరువాయి** తెలిపారు. అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా ఎమ్మెల్యే ఏలూరి విశేష కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్ గర్నెపూడి కోటమ్మ, మాజీ సర్పంచ్ జాస్తి గోపాలకృష్ణ, ఎంపీటీసీ జాస్తి హేమలత, మాజీ ఎంపిటిసి ఉప సర్పంచ్ కొమర వెంకటేశ్వర్లు, పంచాయతీ మెంబర్లు కొమరవెల్లి చిన్నబ్బాయి చాటగడ్డ బ్రహ్మదేవి, గోపతోటి వెంకటేశ్వర్లు, నల్లపనేని రంగారావు, నాగండ్లదేవి, తాటి లక్ష్మి, బండి సుబ్బాయమ్మ, తన్నీరు మహాలక్ష్మి, గోపతోటి నాగేశ్వరరావుతో సహా 500 కుటుంబాలు వైసీపీని వీడి ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో టిడిపిలో చేరారు.

## ప్రజలకు అండగా ఉండే అనగాని గెలిపిద్దాం: తెలుగు ప్రొఫెషనల్ వింగ్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ తెలుగు ప్రొఫెషనల్ వింగ్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని కుంచలవారిపాలెం గ్రామం నుండి చెరుకుపల్లి అంబేద్కర్ సెంటర్ వరకు సైకిల్ యాత్ర నిర్వహించారు. ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో 9మంది తెలుగు ప్రొఫెషనల్ విన్ సభ్యులు సైకిల్ యాత్రను అనగాని శివప్రసాద్ ప్రారంభించారు. గ్రామాలలో ప్రతి వీధికి సైకిల్ యాత్రతో వెళ్లి ప్రజలను చైతన్య పరుస్తూ సైకిల్ గుర్తుకే ఓటు వేయాలని చెబుతూ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, బాపట్ల పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాత ఏడుకొండలు, రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమార్ స్వామి, కేసన రామకృష్ణ గౌడ్, నాగుల నరేంద్ర, తుళ్లూరు నాగబాబు, చందన శ్రీనివాసరావు, మండవ తాతాజీ, పిట్టు శ్రీనివాస్ రెడ్డి, నాగేంద్ర రెడ్డి, ఎం ఆర్ కే మూర్తి, కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, వీరంకి వెంకట శివ, దుర్గారెడ్డి, శివారెడ్డి, చెల్లు రవికుమార్, చుక్క కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత జన్మదిన వేడుకలు



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రపంచ మేధావి మహనీయులు డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ ఆశయాలను అమలుపరుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు రేపల్లె వైఎస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్ తనయులు మోపిదేవి రాజీవ్, డాక్టర్ ఈవూరు సృజన్ అన్నారు. ఆదివారం బి.ఆర్.అంబెద్కర్ 133 వ జయంతి ని పురస్కరించుకుని 15 వ వార్డులోని అంబెద్కర్ విగ్రహాన్ని కి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆ మహనీయుని బాటలో ప్రతి ఒక్కరం నడిచి ఆయన ఆశయాలనుముఖ్యమంత్రి ని గెలిపించు కోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచం మొత్తం మెచ్చిన మేధావి అంబెడ్కర్



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రపంచం మొత్తం మెచ్చిన ప్రపంచం మీద డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ ఆశయాలను అమలు పరుస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని రేపల్లె వైఎస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్ అన్నారు. ఆదివారం అంబెద్కర్ జయంతి ని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూభారత రాజ్యంగా నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి కుల వివక్షకు తావు లేకుండా అత్యున్నత విలువలతో కూడిన లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామిక దేశంగా తీర్చిదిద్దేందుకు అంబేద్కర్ అనుసరించిన ఆశయాలు, కార్యాచరణ మహోన్న తమైనవని అన్నారు. ఆ మహనీయుని జయంతి సంద ర్భంగా దేశానికీ ఆయన అందించిన సేవలను స్మరించు కుంటూ ఘనంగా నివాళులు అర్పించటం గొప్ప కార్యం అన్నారు. విజయవాడ నగర నడి బొడ్డున ఆ మహనీయుని విగ్రహాన్ని ఏర్పాటు చేసి జగన్మోహన్ రెడ్డి తన సత్తా ఏమిటో చూపించారని తెలిపారు అని అన్నారు.

# విశ్వబ్రాహ్మణ ఆత్మీయ సమావేశంలో నక్కా ఆనందబాబు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి రానున్న రోజుల్లో తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని రాష్ట్ర మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు.ఆదివారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన విశ్వబ్రాహ్మణ ఆత్మీయ సమావేశం కు భట్టిప్రోలు మండల విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు చేకూరు శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆనందబాబు మాట్లాడుతూ మండల కేంద్ర మైన భట్టిప్రోలు నందు కమ్యూనిటీ హాలు స్థల సేకరణ,భవన నిర్మాణం,వెల్లటూరులోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవస్థానం ఆగిపోయిన జీర్ణోద్ధరణ పనులు,వెల్లటూరులోని విశ్వబ్రాహ్మణ స్మశానానికి దారి ఏర్పాటు,మండల కేంద్రమైన కొల్లూరు లో అసంపూర్తిగా ఉన్న వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణమండప రెండు అంతస్తులు నిర్మాణం,వేమూరు మండలం వేమూరు నందు కమ్యూనిటీ హాలు కొరకు స్థలము-నిర్మాణం.చుండూరు మండలంలో గతంలో అన్యాక్రాంతమైన రుద్రభూమి స్థలమునకు హద్దులను నిర్ణయించి,ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. అమృతలూరు మండలం అమర్తలూరు నందు కమ్యూనిటీ హాల్ కు స్థలము నిర్మాణము మరియు రుద్రభూమి ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేసి, ప్రభుత్వం వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు నాయుడుతో చర్చించి సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని మరియు పోటీ చేస్తున్న సభ్యులను ఆశీర్వదించి,గెలిపించే దిశగా తమరంతా కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,విశ్వబ్రాహ్మణ సంఘం సమన్వయకర్త బ్రహ్మశ్రీ చోడవరపు రామకృష్ణ,జిల్లా అధ్యక్షులు కడలి జగదీష్ కుమార్,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మత్సా సుధాకర్ లు ప్రసంగించారు.వేమూరు,కొల్లూరు, చుండూరు,అమృతలూరు, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శ్యామ సుందర రావు, సత్యనారాయణ, వెంకట సుధాకర్, యలమర్తి మోహన రావు లతో పాటు రత్నాకర్ లింగాచారి,మూర్తి సురేష్,క్రాప రవికుమార్,వెల్లటూరు సువర్ణాచారి నియోజకవర్గ పరిధిలోని విశ్వబ్రాహ్మణ సంఘాలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి లాభం చేకూరింది: ఈ వూరి గణేష్



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గడచిన ఐదు సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి లాభం చేకూరిందని రేపల్లె వైసీపీ అభ్యర్థి ఈ వూరి గణేష్ అన్నారు. ఆదివారం మండలంలోని అడవులదీవిగ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్సెక్షన్ నాయకుడు చంద్రబాబు నాయుడు మాయమాటల్లో పడి మంచి నాయకుడిని వదులుకోవద్దు అన్నారు. ఈరోజు మీ పిల్లలు పైసా ఖర్చు లేకుండా డిగ్రీలు, బీటెక్కు, పై చదవులు చదువుతున్నారంటే ఒక్క జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాల వల్లే నని ఆయన వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఎంపీ మోపిదేవి వెంకటరమణరావు బలపరిచిన నన్ను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోపిదేవి విజయనిర్మలా హరినాథ్ బాబు స్థానిక సర్పంచ్ సొంతి శ్రీనివాసరావు, యార్లగడ్డ మదన్, బెల్లంకొండ బలరాం, రైతు బాబు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ 133వ జయంతి వేడుకల్లో అశోక బాబు



చుండూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: ప్రపంచ మేధావి నవభారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా చుండూరు మండలం యడ్లపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వేమూరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక బాబు మరియు స్థానిక ప్రజలు మండల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అనంతరం వరికూటి అశోక్ బాబు మరియు వారి సతీమణి వరికూటి లక్ష్మి 34వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా భట్టిప్రోలు మండలానికి చెందిన మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు దావూరి వెంకట లలితామల్లేశ్వరరావు జెడ్పిటిసి తిరువీధుల ఉదయభాస్కరి బాలాజీ అశోక్ బాబు ను ఆయన సతీమణిని లక్ష్మి ని పూలమాలతో సత్కరించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఏర్పాటు చేసిన కేకు కటింగ్ కార్యక్రమంలో కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## తెలుగుదేశం అధినేత ను కలిసిన న్యాయవాదులు



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రజా రైతు వ్యతిరేక ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను తక్షణమే రద్దు చేయాలని రేపల్లె బార్ అసోసియేషన్ నాయకులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని టిడిపి కార్యాలయంలో రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేసన వెంకట గోపాల రావు ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ సైకో జగన్ తన నిరంకుశ పాలనలో భాగంగా ప్రజా రైతు వ్యతిరేక చట్టమైన టైటిలింగ్ యాక్ట్ ను ప్రవేశపెట్టడం కారణంగా పేద బడుగు బలహీన వర్గాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని టిడిపి, జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వం రాగానే తక్షణమే ఈ చట్టాన్ని రద్దు చేస్తామని న్యాయవాదులకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రేపల్లె బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పమిడి పాముల భూషణం , జనరల్ సెక్రటరీ గరికిపాటి గిరిధర్, కార్యవర్గ సభ్యులు ఆళ్ల సూరిబాబు, రామారావు న్యాయవాదులు కొలుసు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు స్ఫూర్తిదాయకం: మాజీ మంత్రి ఆనందబాబు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు స్ఫూర్తిదాయకమని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. అంబేద్కర్ 133వ జయంతి ని పురస్కరించుకొని భట్టిప్రోలు శివారు అద్దేపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాలు, పాలకులు వ్యవహరిస్తున్న తీరు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పెడదోవపట్టించే విధంగా ఉన్నాయన్నారు.రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పాలకులు వ్యవహరిస్తున్నారని ఆయన గు ర్తు చేశారు.మహనీయుని త్యాగాలు యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు తూనుగుంట్ల సాయిబాబా,యడ్ల జయశీలరావు, బట్టు మల్లికార్జునరావు,కంభం సుధీర్, కనపర్తి సుందర్రావు, కనపర్తి రమేష్, పోకూరి సురేంద్ర,ఆదిన బసవపున్నయ్య, లంక మురళి, కుందేటి కోట్లు,డొక్కు శ్రీనివాసరావులు, ఇంతియాజ్, శంషుద్దీన్,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అనగానిని గెలిపించండి



రేపల్లె, మేజర్‌న్యూస్: నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి ప్రస్తుత ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి అనగాని సత్య ప్రసాద్ నిరంతర శ్రమిస్తున్నారని తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు అనగానే శివప్రసాద్ అన్నారు ఆదివారం పట్టణంలోని ఐదు ఆరు ఏడు ఎనిమిది వార్డులలో శంఖారావం కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రతి ఇంటికి వెళ్లి తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలకు అందిచబోతున్న పథకాలను ప్రతి ఒక్కరికి వివరించారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ జగన్ రెడ్డి మోసపు మాటలు చెప్పి అధికారం చేపట్టి రాష్ట్రాన్ని 30 సంవత్సరాలు వెనక్కి నెట్టారని ఆరోపించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటే మన పిల్లల భవిష్యత్తు బాగుపడుతుందని దానికి అనుగుణంగా కూటమి అభ్యర్థులను అందరం కలిసి అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి పర్యటనను విజయవంతం చేయండి



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: ఒంగోలు వైసీపీ ఎంపీ అభ్యర్థి చెవి రెడ్డి భాస్కర్ రెడ్డి సోమవారం బేస్తవారిపేట మండలంలో పర్యటిస్తున్నట్లుగా బేస్తవారిపేట మండల ఎంపీపీ వేగినాటి ఓసూరా రెడ్డి రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం 8:30 గంటలకు బేస్తవారిపేట మండల వైసీపీ నాయకుల ఆత్మీయ సమవేశాన్ని గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. మండలంలోని ఎంపీటీసీలు, జడ్పిటిసి, మాజీ జెడ్పి టిసిలు, ఎంపిటిసిలు, మాజీ ఎంపీటీసీ లు ప్రజా ప్రతినిధులు, వైయస్ఆర్‌సిపి నాయకులు, గృహసారథులు, కార్య కర్తలు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# సానుభూతి కోసం గులకరాయి డ్రామా: వేగేశన



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్ రెడ్డి ప్రజలకు చెప్పుకోవడానికి ఒక్క మంచి పని లేదు.అనుభవరాహిత్యం, అవినీతి, అక్రమాలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ఐదేళ్లలో ఒక్క పరిశ్రమ తేలేదు,ఒక్కప్రాజెక్టు పూర్తీ చెయ్యలేదు. రాష్ట్ర పురోగతిని సైతం బలి ఇచ్చారు. అరాచకత్వంతో ఆంధ్రప్రదేశ్‌ను అగాధంలోకి నెట్టారు.ఇప్పుడు జగన్ రెడ్డి చేపట్టిన ఎన్నికల ప్రచారంలో తీవ్ర ప్రజా వ్యతిరేకత వ్యక్తమవడంతో కొత్త డ్రామాకు తెరలేపారు.గొడ్డలి వేటు, కోడికత్తి డ్రామాలు అయిపోయాయి ఇప్పుడు గులకరాయి దాడి డ్రామాకు జగన్ తెరలేపారు.నాలుగు రోజుల్లో సంచలనమైన సంఘటన జరుగుతుంది, ఎన్నికల్ మూడ్ ను మార్చేస్తుందంటూ వైసీపీ నేత అవుతు శ్రీధర్ రెడ్డి చెప్పిన నాలగవ రోజే ఈ గులకరాయి సంఘటన జరగడం ఈ డ్రామాలో భాగం కాదా? రాత్రి 8 గంటల నుంచి కరెంటు తీసేయడం 108 దాడి ఘటన అంటూ ప్రచారం చేయటం రాత్రి 11 గంటలకు కుటుంబ సమేతంగా ఆసుపత్రికి వెళ్లడం ఇదంతా మీ సానుభూతి నాటకాలు కాదా? ఘటన జరిగిన 4వ నిమిషానికే క్యాట్ బాలో ఉపయోగించారు అని సాక్షి, బులుగు మీడియాకు జగన్ సోషల్ మీడియాకు ఎలా తెలుసు? డ్రామా జరిగినప్పుడు చుట్టూ ఉన్నది వైసిపి కార్యకర్తలు, పోలీసులు మరి నిందితుడిని ఎందుకు పట్టుకోలేక పోయారు? మీరే చేయించుకున్న కుట్ర కాబట్టి పట్టుకోలేదు.క్యాట్ బాలో దాడి జరిగితే సరిగ్గా ఎలా కనుబొమ్మపై తగులుతుంది? ప్రజలు అమాయకులు కాదు.విజయవాడ సీపీ వైఫల్యమా? లేక కుట్రలో భాగస్వామ్యమా? గుర్తుతెలియని వ్యక్తి రాళ్లు విసురుతుంటే భద్రతా వలయం ఏమైంది? విజయవాడలో సీఎం పర్యటనలో ఎందుకని 3గంటలు కరెంట్ కోత నిర్వహించారు? సీఎం పర్యటన ప్రాంతానికి కరెంట్ ఇవ్వలేని దుస్థితిలో రాష్ట్రం ఉందా? చీకట్లో జగన్ రోడ్ షోకు ఎలా అనుమతించారు? ఇది ముందస్తు కుట్రలో భాగం కాదా?జగన్ గొడ్డలి, కోడి కత్తి అయ్యిపోయి ఇప్పుడు క్యాట్ బాల్ డ్రామా మొదలుపెట్టారు? యాత్రకు ప్రజా స్పందన కరువయ్యింది. బస్సు యాత్ర తుస్సు మన్నది ప్రజా వ్యతిరేకత అర్థమయ్యి ఈ సానుభూతి నాటకం. సాక్షి బలుగు మీడియా నందు పుంఖాలు పుంఖాలుగా కథనాలు వస్తున్నాయి. మీ డ్రామా లను ప్రజలు నమ్మే రోజులు పోయాయి మీకు గుణపాఠం చెప్పటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

## ప్రతి ఒక్కరికీ న్యాయం తెలుగుదేశంతోనే సాధ్యం: ఎమ్మెల్యే స్వామి



కొండపి, మేజర్‌న్యూస్: ప్రతి సామాన్యుడికి సంక్షేమం అందించే ప్రజా ప్రభుత్వం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని కొండపి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మండలంలోని కట్టవారపాలెం గ్రామానికి చెందిన వైసిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్‌తో పాటు కొన్ని కుటుంబాలు ఎమ్మెల్యే స్వామి సమక్షంలో ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండవాలు కప్పి తెలుగుదేశం లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ వైసీపీ ప్రజల్లో విశ్వాస కోల్పోయింది అన్నారు. జగన్మోహన్ రెడ్డి సంక్షేమ ముసుగులో దోపిడీకి దౌర్జన్లకు దిగబడ్డారని ఆయన ఆరోపించారు. రాబోయే రోజుల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని ప్రతి ఒక్కరికి బాబు సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంద న్నారు. పార్టీలో చేరిన వారిలో వైసిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ కుంచాల ప్రసాద్, తన్నీరు లక్ష్మయ్య, తన్నీరు హరికృష్ణతోపాటు మరో 10 కుటుంబాలు వారు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కొండపి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు.

## అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: ప్రపంచంలో అతి పెద్ద ఘన తంత్ర ప్రజాస్వామిక దేశంగా మన దేశాన్ని తీర్చి దిద్దడంలో అంబేద్కర్ కృషి మరువలేనిదని దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగాకి దర్శి పట్టణంలోని చౌటపాలెం రోడ్డులోని ఎంపీడీఓ ఆఫీస్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులును గొట్టిపాటి లక్ష్మి అర్పించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాలలో సాంఘిక, రాజకీయ, విద్యా చైతన్యలను రగిలించిన స్ఫూర్తి ప్రదాత, నిత్య సమర శీలి భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఆ మహనీయులు స్మృతికి నివాళ్ళు అర్పించుట ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, పట్టణ అధ్యక్షులు వాసు, నియోజకవర్గ ఎస్‌సి సెల్ అధ్యక్షులు పరిశుద్ధరావు, గొర్రె సుబ్బారెడ్డి, కనకం శ్రీనివారసరావు, తదితర ఎస్.సి సోదరులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబెద్కర్ జయంతి వేడుకలు



రేపల్లె, మేజర్‌న్యూస్: అంబేద్కర్ అడుగుజాడల్లో యువత నడుస్తూ ఆయన ఆశయాలను నెరవేర్చటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేటీరు గ్రామ వైఎస్ఆర్ పార్టీ ఇంచార్జ్ కనపర్తి రవికిరణ్ అన్నారు ఆదివారం అంబేద్కర్ జయంతి పుష్కరించుకొని స్థానిక గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ముఖ్యమంత్రి నడు స్తున్నారని అందులో భాగంగానే ప్రతి పేదవారు స్వేచ్ఛగా సమాజంలో నివసించగలుగుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు రావు నెహ్రూ లక్ష్మీ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పులివర్తి సోమయ్యకు జాతీయ విశిష్ట సేవా రత్న మహానంది అవార్డు



కొల్లూరు, మేజర్‌న్యూస్: 2000 సంవత్సరంలో కొల్లూరు లో ఎస్ ఇన్ఫో కంప్యూటర్ విద్యాసంస్థను స్థాపించి వేలాది మంది పేద విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇచ్చి వారిని ఉన్నత స్థాయికి తీసుకొచ్చినందుకు విశ్వకర్మ సేవా ట్రస్ట్, ఆంధ్రప్రదేశ్ వారు పులివర్తి సోమయ్యకు ఆదివారంఉదయము గుంటూరులోని తన్విక ఫంక్షన్ హాల్ లో ఉగాది జాతీయ విశిష్ట సేవ రత్న మహానంది అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ ఇన్ఫో కంప్యూటర్ విద్యా సంస్థ డైరెక్టర్ పులివర్తి సోమయ్య మాట్లాడుతూ 2000 సంవత్సరంలో కొల్లూరులో కాంట్రాక్టు సంస్థ ఏర్పాటు చేసి ఎన్టీఆర్ టెస్ట్ , హార్వెస్ట్ ఇండియా , ఈరే మినిస్ట్రీస్, గ్రేస్ ఫౌండేషన్ , వేములపల్లి రవి కిరణ్, కొల్లూరు లోని ఫోర్ ఫ్రంట్ ఇంటర్నేషనల్ స్కూల్ సహకారంతో గ్రామీణ ప్రాంతంలోని సుమారు 15,000 మంది విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇచ్చి ప్రభుత్వ రంగ సర్టిఫికెట్స్ అందజేసి మన్నారు.మా దగ్గర కంప్యూటర్ శిక్షణ పొందిన విద్యార్థులు తెలంగాణ, బెంగళూరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రభుత్వ , ప్రైవేట్ రంగాలలో స్థిరపడ్డా రన్నారు.అంతేకాకుండా ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నవారు కూడా అనేకమంది మా దగ్గర శిక్షణ పొందారు. స్వచ్ఛంద సంస్థలు దాతలు సహకారంతో అనేక మంది పేద విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.

## ఇండియా కూటమికే ముస్లిం సోదరుల మద్దతు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర కార్యవర్గ సమావేశం బాపట్ల సాయి ప్యాలెస్ లో నిర్వహించారు. ఆంధ్ర రాష్ట్ర జరగబోవు సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పలు నిర్ణయాలు తీసుకున్నారు. అందులో మొదటిది ముస్లింల అభ్యున్నతి, ముస్లింల రాజకీయ చైతన్యం గురించే పుట్టిన ముస్లిం ఐక్యవేదిక కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు 160 నియోజకవర్గాలలో ముస్లిమేతర సోదరులకు ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న ముస్లిం సోదరులందరూ కలిసి వారిని గెలిపించి వారి గెలుపులోనే తమ గెలుపు ఊహించుకుంటూ వారి నీ రాజకీయంగా ఎదుగుదలకు మా ముస్లిం సహోదరులకు ఎంతో తోడ్పాటు చేస్తున్నారు ప్రతి నియోజకవర్గంలో కూడా 5000 నుంచి 1, లక్ష ముస్లిమ్స్ ఓట్లు ఉన్న ముస్లిం సభ్యులు ముస్లిం ఇతర సభ్యులకు 160 నియోజకవర్గాలలో గెలిపిస్తున్నందున ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ముస్లిం ఐక్యవేదిక ఒకటే విజ్ఞప్తి చేస్తున్నది మిగతా 15 నియోజకవర్గాలలో ఏదైతే ఈ మూడు పార్టీలు ముస్లింలకు టికెట్లు ఇచ్చినదో వారిని పూర్తి సహాయ సహకారాలు అందించి గెలిపించ వలసినదిగా కోరుచున్నాము, లోక్సభ అభ్యర్థులకు సంబంధించి ముస్లింలకు వ్యతిరేకంగా ఎన్నో నల్ల చట్టాలను తెస్తూ భారతదేశంలో అభివృద్ధిని కుంటుపరిచేటట్టు ప్రతి వర్గాన్ని విస్మరిస్తూ భారతదేశాన్ని ఆర్థికంగా వెనుకబడేటట్టు చేసిన చేస్తున్న భారతీయ జనతా పార్టీని దూరం పెట్టి, వారికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరిస్తున్న ప్రాంతీయ పార్టీలను పక్కనపెట్టి పూర్తిగా కాంగ్రెస్ కూటమి అయిన ఇండియా కూటమికి మద్దతు ఇవ్వవలసినదిగా కోరారు.

## ముఖ్యమంత్రి పై రాళ్ల దాడిన నిరసిస్తూ నిరసన



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి బస్సు యాత్ర సందర్భంగా ప్రజలలో వస్తున్న స్పందన చూసి ఓర్చుకోలేక తెలుగు దేశం పార్టీ దాని మిత్రపక్షాలు అసూయ తో రాళ్ల దాడి చేయించడం వారి అవివే కానికి నిదర్శనం అని మున్సిపల్ వైస్ చైర్మన్ గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్ అన్నారు. ఆదివారం జగన్మోహన్ రెడ్డి పై రాళ్ళ దాడిని నిరసిస్తూ స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద మోకాళ్లపై ఉండి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ రాజకీయాలలో పేద ప్రజలకు మంచి చేసిన వారిని పేదలు ఎప్పుడు గుండెల్లో పెట్టుకుంటారని అలాంటి వ్యక్తికి వస్తున్న ఆదరణ చూసి తెలుగు దేశం జనసేన బిజెపి నాయకులు ఓర్చుకోలేక దాడులకు తెగబడడం సభ్య సమాజానికి ఏ విధమైన సంకేతాలు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ ఘటనకు పాల్పడిన వారిని వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు గడ్డం రాధా కృష్ణమూర్తి వైఎస్ఆర్ పార్టీ నాయ కులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైజ్‌లో అట్టహాసంగా ఫేర్‌వెల్ వేడుకలు





ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక వల్లూరు సమీపంలోని రైజ్ కృష్ణ సాయి ప్రకాశం గ్రూప్ అఫ్ ఇన్స్టిట్యూషన్స్ నందు ఆదివారం సిఎస్ఇ, ఎంసిఎ విభాగాలకు చెందిన విద్యార్థులు వీడ్కోలు వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాలల కరెస్పాండెంట్ శిద్దా హనుమంత రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ ఇస్కాల చిన రంగమన్నారు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ సాయి ప్రకాశం కళాశాల సియస్ఇ విభాగానికి చెందిన విద్యార్థులు ఫేర్‌వెల్ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఇంజినీరింగ్ తృతీయ సంవత్సరం విద్యార్థులు తమ సీనియర్స్ అయిన నాల్గొవ సంవత్సరం విద్యార్థులను రోబో బొమ్మను తయారు చేసి తద్వారా రోబో వాయిస్ తో ఆహ్వానించిన తీరు అందరిని అలరించింది. ఎంసిఎ విభాగపు విద్యార్థులు తమ బ్రాంచ్‌కి చెందిన బ్యానర్లను ఆవిషరించిన తీరు అద్భుతం. ఈ కార్యక్రమంలో ప్రధానంగా తృతీయ సంవత్సరపు విద్యార్థులు తమ సీనియర్స్‌కి వారి గుర్తుగా బహుమతులను అందచేశారు. అధ్యాపకులను సన్మానించి వారి గౌరవాన్ని తెలియచేశారు. సీనియర్ విద్యార్థులు వారి అనుభవాలను అందరితో పంచుకుంటూ భావోద్వేగానికి గురి అయ్యారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాలల డైరెక్టర్ డాక్టర్ భాస్కర రావు మాట్లాడుతూ 4వ సంవత్సవరం సియస్‌సి విద్యార్థులకు ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులలో 75శాతం విద్యార్థులకు ఉద్యోగాలను కల్పించినట్లు, తృతీయ సంవత్సరంలో ఉన్న విద్యార్థులకు కూడా ట్రైనింగ్ ఇస్తున్నట్లు తెలియచేశారు. ఇలాంటి కార్యక్రమాలను విద్యార్థులే స్వయంగా నిర్వహించటం వలన వారిలోని ఐక్యత, స్కిల్స్, సీనియర్స్ ద్వారా వారి అనుభవాలను తెలుసుకొనేందుకు ఎంతగానో దోహత పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చైర్మన్ ఇస్కాల చిన రంగమన్నారు మాట్లాడుతూ ఫేర్ వెల్ సంబరాలలో విద్యార్థులు స్వయముగా చేసిన ఏర్పాట్లను, సీనియర్స్ పట్ల వారు చూపించిన అభిమానాన్ని కొనియాడారు. సియస్ఇ విభాగాధిపతి డాక్టర్ కె.నారాయణ రావు, యంసిఎ విభాగాధిపతి ఎవి రమణ, విద్యార్థులు, పాల్గొని విజయవంతం చేశారు.

## భారీ మెజార్టీ సాధనకు కృషి చేస్తాను

### - మాజీ చైర్మన్ జాష్టి వెంకటనారాయణ

మార్టూరు, మేజర్‌న్యూస్: కేంద్ర మాజీ మంత్రి రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సూచనల మేరకు కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నాయకత్వాన్ని



బలపరిచేందుకు భారీ మెజార్టీ సాధించే విధంగా కృషి చేస్తానని మాజీ చైర్మన్ జాష్టి వెంకటనారాయణ బాబు తెలిపారు. సర్పంచ్ గర్నెపూడి కోటమ్మ,మాజీ సర్పంచ్ జాష్టి గోపాలకృష్ణ, ఎంపీటీసీ జాష్టి హేమలత, మాజీ ఎంపిటిసి ఉప



సర్పంచ్ కొమర వెంకటేశ్వర్లు, పంచాయతీ మెంబర్లు కొమరవెల్లి చిన్నబ్బాయి చాటగడ్డ బ్రహ్మ దేవి, గోపతోటి వెంకటేశ్వర్లు, నల్లపనేని రంగారావు, నాగండ్లదేవి, తాటి లక్ష్మి, బండి సుబ్బాయమ్మ, తన్నీరు మహాలక్ష్మి, గోపతోటి నాగేశ్వరరావు తో సహా 500 కుటుంబాలు వైసీపీని వీడి ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో టిడిపిలో చేరారు.

## ఎమ్మెల్యే రవికుమార్ సమక్షంలో వైసీపీ నుండి టిడిపిలోకి చేరికలు



పంగులూరు, అద్దంకి, మేజర్ న్యూస్: రాష్ట్ర భవిష్యత్తు తెలుగు దేశం ద్వారానే సాధ్యమని పలు గ్రామాల నుండి పలువురు వైసీపీని వీడి అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అద్దంకి మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన 10 కుటుంబాలు వైసిపిని వీడి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో తెలుగుదేశంపార్టీలో చేరారు .నీలం ప్రసాద్, అనంత బ్రహ్మయ్య, అనంత రత్నాకర్, నీలం నరసింహారావు. నీలం రమేష్ బాబు. బుర్ర సాయి. నీలం శ్రీను. పొట్లూరి కనకయ్య తదితరులకు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**కొరిసపాడులో :**

కొరిశపాడు మండలం కొరిశపాడు గ్రామ ఎస్సీ(మాదిగ పల్లె)కు చెందిన తేళ్ళ ఏడుకొండలు,తేళ్ల ఆనందరావు,తేళ్ళ చిరంజీవి,తేళ్ళ వెంకటేశ్వర్లు, తేళ్ళ



సాల్మన్, తేళ్ల అంజయ్య, తేళ్ల ఏసురాజు 15కుటుంబాలు వైసీపీని వీడి ముప్పవరంలోని తెదేపా కార్యాలయంలో గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు, వారందరికీ ఎమ్మెల్యే రవికుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఘనంగా ఆహ్వానించారు.కొరిశపాడు గ్రామం ఎస్సీ (మాలపల్లె) కి చెందిన కట్టా శివకుమారి ఆద్వర్యంలో కొమ్మాలపాటి



భాను, కొమ్మాలపాటి కొమ్మాల పాటి నాగేంద్రం, అంజమ్మ, కవిత, మరియు,తెలగతోటి మౌనిక, ఉలవపాటి సుగుణ, కొమ్మాలపాటి పూర్ణచంద్రరావు, కెనరసింరావు, దార అధిమూర్తి, కాళీ, బ్రాహ్మయ్య, కట్ట రమేష్, గుడిమెట్ల నాగేశ్వరావు లకు చెందిన 20కుటుంబాలు వైసీపీని వీడి ముప్పవరంలోని తెదేపా కార్యాలయంలో గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఉమ్మడి కూటమి ద్వారానే సాధ్యమని, రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్న జగన్ కు ప్రజలే బద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే రవికుమార్ అన్నారు. ఉమ్మడి అభ్యర్థి గా తనను, బాపట్ల ఎంపీ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు .

## చంద్రబాబు తోనే ఆంధ్రప్రదేశ్‌కు పూర్వవైభవం: ఎమ్మెల్యే గొట్టిపాటి





అద్దంకి, మేజర్ న్యూస్: గడిచిన ఐదు సంవత్సరాల వైకాపా పాలనలో అన్ని వర్గాల ప్రజలు మానసికంగా ఆర్థికంగా చితికిపోయారని మరల ఆంధ్రప్రదేశ్ కు పూర్వ వైభవం రావాలంటే చంద్ర బాబుతోనే సాధ్యపడుతుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మేదర మెట్ల లోని సోమవరప్పాడు ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు పర్య టిస్తూ తెదేపా మినీ మేనిఫెస్టో కరపత్రాలను ప్రతి ఒక్కరికి అందిస్తూ టిడిపి అధికారంలోకి రాగానే అమలు చేయనున్న పథకాల గురించి వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన పలు సమస్యలపై స్పందిస్తూ అధికారంలోకి రాగానే త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్థానికులకు హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసానికి తెరలేపిన జగన్ పాలనలో ఇబ్బంది పడని వర్గం అంటూ లేదని దళితుల ఓట్ల తో గద్దెనెక్కిన జగన్ రెడ్డి అదే దళితులపై దమనకాండ చేశాడని అన్నారు. సామాన్యుడి నుండి శాసనసభ్యుని వరకు ప్రశ్నించిన ప్రతి దళితులపై దాడులకు తెగబడ్డాడని డాక్టర్ సుధాకర్, అనితారాణి ఇలా ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. ఇప్పటివరకు కేవలం మంది మార్బలానికి దోచిపెట్టడమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న జగన్ అధికార యంత్రాంగానంతా ప్రత్యర్థులు, ప్రజలపై ఉపయోగిస్తూ పగ ప్రతీకారాలంటూ రాష్ట్రాన్ని 50 సంవత్సరాల వెనక్కి తీసుకెళ్లారని అన్నారు. మహిళలు, యువత, రైతులు, ఉద్యోగులు, వ్యాపారులు, కార్మికులు, వీరిలో అన్ని వర్గాలు ఈ ఐదేళ్ల జగన్ పాలనలో మానసికంగా ఆర్థికంగా చితికిపోయారని విద్యా, వైద్యం, ఉద్యోగం పారిశ్రామిక రంగాలన్నీ కుదేలయ్యాయని అన్నారు. వైసిపి అరాచక పాలనకు మరో నెల రోజుల్లో ముగింపు పడుతుందని చంద్రబాబుతోనే ఆంధ్రప్రదేశ్ కు మళ్ళీ పూర్వ వైభవం వస్తుందని ఆ దిశగా ప్రజలంతా సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి అభ్యర్థులకు పట్టం కట్టాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు.

## దర్శి అభివృద్ధిలో ఆర్య వైశ్యుల పాత్ర కీలకం

### - వైకాపా ప్రభుత్వంలో ఆర్య వైశ్యులపై దాడులు - సుబ్బారావు గుప్తాపై దాడి హేయమైన చర్య - డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి






దర్శి, మేజర్‌న్యూస్: దర్శి అభివృద్ధిలో ఆర్య వైశ్యల పాత్ర కీలకం అని ఆర్య వైశ్యులందరూ తనను ఆదరించి ఓటు వేసి గెలిపించాలని ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. అద్దంకి రోడ్డులోని శ్రీపద్మావతి కల్యాణ మండపంలో ఆర్య వైశ్యలుతో గొట్టిపాటి లక్ష్మి ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ మన దర్శి పట్టణంలో అత్యధికంగా చిన్న మధ్య తరగతి వ్యాపారాలతో అనేక వర్గాల ప్రజలు జీవనోపాధి పొందుతున్నారు. అందులో ముఖ్యంగా ఆర్యవైశ్యులు వ్యాపారాన్ని వృత్తిగా ఎంచుకొని జీవిస్తున్నారు. అది నాకు అర్థమవుతుంది. ఎన్నో ఏళ్లుగా మన దర్శి పట్టణా అభివృద్ధిలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకంగా ఉంటోంది. అసలు వ్యాపార రంగం అంటేనే ఆర్యవైశ్యులు అని ఎవరైనా చెప్పక తప్పదు. నేనైతే మీ అందరికీ ఒక్కటే హామీ ఇస్తున్నాను. నాకు అవినీతి చేయాల్సిన అవసరం లేనే లేదు. టాక్సల వసూలు వల్ల మీరు గతంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అవన్నీ నా దృష్టికి వచ్చాయి. వ్యాపారులను ఇబ్బంది పెట్టే మనస్తత్వం నాకు లేదు. వ్యాపారులకు నేను అండగా ఉంటాను. ఎల్లప్పుడూ నా పూర్తి సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా వుంటాను. అధికారుల పేర్లుతో, అనధికార్ల పేర్లతో వేధింపులు ఉండవు. ఇది నా వాగ్దానం. మీకు ఏదైనా సహాయం కావాలంటే ఎప్పుడైనా నేరుగా నా దగ్గరకు రావచ్చు. నేను వైద్య వృత్తిలో ఉన్నాను నాకు సాధక బాధకాలు తెలుసు. వ్యాపారస్తుల బాధలు తెలుసు. మెడికల్ వ్యాపారులతో నాకు చాలా పరిచయాలు ఉన్నాయి. అదేవిధంగా అనేక వ్యాపారులు పడుతున్న బాధలు నేను తెలుసుకున్నాను. మీరు స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకోవచ్చు. వచ్చేది మన కూటమి ప్రభుత్వం.చంద్రబాబు నాయుడు , పవన్ కళ్యాణ్ నాయకత్వంలో స్వేచ్ఛాయుత వ్యాపారానికి, వ్యాపార వర్గాలకు అండగా ఉండే ప్రభుత్వం వస్తుంది. ఆ ప్రభుత్వంలో మీకు ఎలాంటి ఇబ్బందులు ఎలాంటి టాక్సులు ఉండవు. ఇది నా హామీ. ఇప్పటికే వైసిపి ప్రజాప్రతినిధులకు టాక్సల మీద టాక్సులు మీరు కట్టి ఉన్నారు. ఇకపై అలాంటి పరిస్థితులు ఉండవు.నేను మీ ఆడబిడ్డను. మీ కుటుంబంలోని ఒక బిడ్డగా నన్ను ఆదరించండి. నన్ను నమ్మండి.దర్శిలో వ్యాపారాల అభివృద్ధికి నా వంతు కృషి చేయడంతో పాటు పూర్తి సహకారం అందిస్తాను.

ఒంగోలు యంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాస రెడ్డి తనయుడు రాఘవ రెడ్డి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపా రావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు సూరే సుబ్బారావు, ఆర్య వైశ్య నాయకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బి.జె.పి పట్టణ అధ్యక్షులు అచ్యుత్ గురు వర్ధన్ రావు, తాత ప్రసాద్, స్టేట్ వాణిజ్య విభాగం మెంబెర్ మునగ వెంకన్న, దర్శి వాణిజ్య విభాగం మెంబెర్ జెమిలి నాగేశ్వరరావు, కాళ్ళ వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, దేవతి మహానంద, మున్సిపల్ కో అపషన్ నెంబర్ ఒగ్గు పవన్ కుమార్, దర్శిలోని ఆర్య వైశ్య, టిడిపి, బి.జె.పి, జనసేన నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో ఇంటూరి సౌజన్య



కందుకూరు మేజర్ న్యూస్: పట్టణంలోని18 వ వార్డు, సిపిఐ కార్యాలయము, కోటారెడ్డి హాస్పిటల్ ఎదురువైపు ప్రాంతములలో ఇంటింటి ప్రచారంను కందుకూరు నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు గెలుపు కోసం భార్య సౌజన్య బిజెపి, జనసేన నాయకులు తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులతో విశేష సేవలు అందించి తమకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకొని ఎంతో మందిని ఆదుకున్న ఇంటూరి నాగేశ్వరరావు ను గెలిపించాలని ఇంటింటికి తిరిగి ఓటర్లను అభ్యర్థించారు..తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలో పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాల పంపిణీ చేశారు.. మే 13వ తారీకు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు పార్లమెంట్ ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కందుకూరు నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ ఘట్టమనేని హరిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షుడు మల్లేపల్లి ప్రసాదరావు, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు అధ్యక్షులు నగర జై కృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ ఈదర రవణమ్మ, రావి జాలయ్య, చిడిపోతు కోటేశ్వరరావు, గనిపినేని మల్లికార్జున, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు..

# వైసీపీ గూండాలను బాపట్ల నుండి తరిమికొడతా:వేగేశన నరేంద్రవర్మ ప్రతిజ్ఞ

మీరేంత గూండాగిరి చేసినా మే 13వరకే, ఆపై వచ్చేది ప్రజా ప్రభుత్వమే, వైసీపీ అల్లరి మూకలను హెచ్చరించిన ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్.

రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సాక్షిగా దళితులపై దాడులా? దళిత మహిళలపై దౌర్జన్యాలా?

ఏ దళితుల ఓట్లతో అయితే కోన రఘుపతి గద్దెనెక్కాడో?అదే దళితుల శక్తేంటో? ఈ ఎన్నికల్లో చూపిస్తాం: పల్లం సరోజని, బాపట్ల పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి

ఓటమి భయంతోనే కోన రఘుపతి రౌడీ మూకలతో దాడులకు పాల్పడ్డాడు దగ్గుమల్లి కిరణ్ కుమార్ అంబేద్కర్ సేవా సమాజ అధ్యక్షులు



బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా బాపట్ల అంబేద్కర్ సర్కిల్ లో, పెదనందిపాడు ఫ్లై ఓవర్ దగ్గర అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకుంటోన్న దళితులపై వైసీపీ అల్లరి మూకలు దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్య విరుద్ధమని, మహిళలపట్ల అసభ్యంగా ప్రవర్తించి దిగజారుడు రాజకీయాలకు కేరాఫ్‌గా కోన రఘుపతి నిలిచారని బాపట్ల నియోజకవర్గ టీడీపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మగారు అన్నారు.శాంతి బద్ధంగా నివాళులు అర్పిస్తున్న తమ పై వైసీపి మూకలు ప్రత్యక్ష దాడులకు పాల్పడటమే కాకుండా దిగజారుడు రాజకీయాలకు పరాకాష్టగా నిలిచారు. ప్రజల మద్ధతుతో ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటానని, బాపట్ల నుండి వైసీపి గూండాలను తరిమికొట్టి ప్రజలకు సురక్షిత పాలన అందిస్తానని వేగేశన నరేంద్ర వర్మ ప్రతిజ్ఞ చేశారు. దళిత వ్యక్తికి బాపట్ల ఎంపీ టిక్కెట్ ఇవ్వడం దుర దృష్టకరమని రఘుపతి మాట్లాడి, దళిత సోదరుల మనో భావాలను కించ పరచడమే, కాకుండా కుల,మతాల మధ్య చిచ్చు పెట్టి నీచ రాజకీయాలకు బీజం వేసిన వ్యక్తిగా రఘుపతి వచ్చే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకుంటాడని నరేంద్ర వర్మ హెచ్చరించారు. కోన రఘుపతి పాల్పడుతోన్న అరాచకాలపై పోలీస్టేషన్ లో కేసు పెట్టడమే కాకుండా, ఎన్నికల కమిషన్ తో పాటు జిల్లా ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. సమాజంలో పద్దెనిమిదేళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కును కల్పించిన మహానుభావుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని ఆయన జయంతి రోజునే ఆయన సాక్షిగా దళితులపై, మహిళలపై జరిగిన దాడిని ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా పరిగణిస్తున్నట్లు బాపట్ల పార్లమెంట్ టీడీపి కూటమి పార్టీల ఉమ్మడి ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ అన్నారు. బాపట్ల వైసీపి అభ్యర్థి కోన రఘుపతి ఓటమి భయంతో తమపై ఉద్దేశ పూర్వకంగా దాడులకు పాల్పడు తున్నారని మండి పడ్డారు, ప్రజా స్వామ్యంలో ఎన్నికలు సజావుగా, శాంతియుతంగా జరిగేలా చూడాలని ఆయన అధికారులకు, ఎన్నికల కమిషన్‌ను కోరారు. ప్రజల భయభ్రాంతులకు గురిచేసే క్రమంలో కుట్ర పూరిత రాజకీయాలకు కోన రఘుపతి తెరలేపారని ధ్వజమెత్తారు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని మే 11వరకు ఎన్ని కుట్రలు, కుయుక్తులు చేస్తారో? చెయ్యండి ఆపై వచ్చేది ప్రజా ప్రభుత్వమేనని వైసీపి అల్లరి మూకలను కృష్ణ ప్రసాద్ హెచ్చరించారు. ఫ్రీ అండ్ ఫెయిర్ పోల్ జరిగేలా చూడాలని కృష్ణ ప్రసాద్ ఎన్నికల కమిషన్ కు విజ్ఞప్తి చేశారు.

బాపట్ల అంబేద్కర్ సేవా సమాజ అధ్యక్షులు దగ్గుమల్లి కిరణ్‌కుమార్ మాట్లా డుతూ ప్రశ్నించే దళితులపై అక్రమ కేసులు బనాయించి వేదింపులకు పాల్పడుతోన్న కోన రఘుపతికి ఈ ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. దళితులంటే మంచి వైపు నిలబడే అంబేద్కర్ వారసులని అలాంటి దళితుల ఇవాళ మంచి పక్షాన నిలబడే నరేంద్ర వర్మ వెంట నడవడం కోన రఘుపతి జీర్ణించుకోలేకనే తమపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. కోన రఘుపతికి ఓట్లుతోనే దళితులందరూ సరైన గుణపాఠం చెప్తారని కిరణ్ హెచ్చరించారు. బాపట్ల పార్లమెంట్ తెలుగు మహిళా అధ్యక్షురాలు పల్లం సరోజని మాట్లాడుతూ అంబేద్కర్ సాక్షిగా మహిళల చీరలను లాగి యావత్తు స్త్రీ జాతికే తీవ్రమైన అవమానం చేశారని ఆవేదన చెందారు. వైసీపి ఆగడా లను పోలీసులు చూస్తూ ఊరుకున్నారే తప్ప, ఎలాంటి చర్యలు తీసుకోక పోవ డంపై ఆమె మండిపడ్డారు. మహిళాలోకం మొత్తం ఏకమై కోనరఘుపతి అంతు చూస్తామని , దళితుల ఓట్లు, మహిళల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే కోన రఘుపతి ఇవాళ అదే దళితుల పట్ల మహిళల పట్ల అమానుషంగా ప్రవర్తించి తనలో రాక్ష సత్వాన్ని ప్రదర్శించిన తీరుపై నిప్పులు చెరిగారు. కోన రఘుపతికి ఓడించి తీరుతామని ఆమె మహిళా లోకం తరపున సవాల్ విసిరారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, గోలపల శ్రీనివాస రావు, మందపాటి ఆంధ్రయ్య,ముప్పిరి రాజశేఖర్ బాబు, దార అశోక్, సంధ్యరాణి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం



### 133వ జయంతి వేడుకలో కలెక్టర్, దళిత నేతలు ఘన నివాళి



ఒంగోలు, మేజర్‌న్యూస్: అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక హెచ్. సి.ఎం. కాలేజీ సెంటర్, ప్రకాశం భవనం సమీపంలో ఉన్న ఆయన విగ్రహాలకు ఎస్.పి. గరుడ్ సుమిత్ సునీల్తో కలసి కలెక్టర్ పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక వివక్షను నిర్మూలించడానికి జీవితాంతం పోరాడిన బి.ఆర్. అంబేద్కర్ ను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాల్సి ఉందన్నారు. అంబేద్కర్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకొని వ్యక్తిగతంగా ఉన్నత స్థానానికి ఎదగడంతోపాటు సమాజ అభివృద్ధికి కూడా తమ వంతు బాధ్యత నిర్వహించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్.పి మాట్లాడుతూ జిల్లా ప్రజలకు అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. విద్యకు అంబేద్కర్ అధిక ప్రాధాన్యత ఇచ్చారని, నేటి యువత కూడా ఆయనను ఆదర్శంగా తీసుకొని ఉన్నత విద్యావంతులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, జిల్లా బి.సి. సంక్షేమ అధికారి డి.టి.సి. ఆర్.సుశీల, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు, దళిత సంఘాల నాయకులు నీలం నాగేంద్ర, బిల్లా చెన్నయ్య, చప్పిడి వెంగళరావు, టి.ఆనంద్, బిల్లా వసంతరావు, వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హౌసింగ్ బోర్డు కాలనీలో అంబేద్కర్ జయంతి వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాలనీలోని అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతీ ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఈదర వెంకట సురేష్ బాబు చిన్నారి, డివిజన్ అధ్యక్షులు ఆర్ రాజేష్, కరుణాకర్, బివి సాగర్, జెసిబి రాజు, గొల్లపూడి కోటి, మురతోటి అశోక్ , హరిబాబు, రామాంజనేయులు, సాయి, శ్రీకాంత్, శౌరి, పాల్, కోటి, ఉమేష్, బాబు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నన్ను గెలిపించండి...

### ఒంగోలులో సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతా – 16వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఆర్ గౌస్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులో నగరంలో ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతానని, హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి బీఆర్ గౌస్ అన్నారు. ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు ఉంగరాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 16వ డివిజన్లో గల పోతురాజుపాలెం అరవకాలని బాలాజీ నగర్‌లలో ప్రజలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ముందుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఇదా సుధాకర్ రెడ్డితో కలసి మొదట జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. దేశంలో సిఏఏఎన్ఆర్‌సి లను వ్యతిరేకించిన ఏకై పార్టీ కాంగ్రెస్ అని ప్రజలు వాస్తవాలు గమనించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మమ్మల్ని గెలిపించాలని గౌస్ ఓటర్లను అభ్యర్థించారు. ఈ రాష్ట్ర ఎస్సీ సెల్ కో చైర్మన్ ఉద్దండి మల్లికార్జున రావు, కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సుదర్శన రవి, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తంగిరాల సౌమ్య, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బండి కిషోర్, షేక్ సుభాన్, దండుపాళ్ ప్రసాద్, ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాయపాటి గిడియన్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం : ఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత, సమసమాజ స్వాప్నికుడు భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ప్రకాశం జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం హెచ్ సి యం కళాశాల ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహమునకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆ మహనీయుని చిత్రపటానికి జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప విద్యావేత్త, మహా జ్ఞాని, న్యాయవాది, సంఘ సంస్కర్త, రాజనీతిజ్ఞుడని, కుల, మత, ప్రాంతాలకు అతీతంగా రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికీ అందాలని ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించారని, పేదలు, బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు పాటుపడ్డారని, అంటరానితనం, వివక్ష నిర్మూలించాలని అలుపెరగని పోరాటం చేసిన కృషీవలుడని కొనియాడారు. అంబేద్కర్ చదువుకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని, ఎన్నో కష్టాలు ఎదురైనా ఎంతో పట్టుదలగా చదువుకున్నారని, ప్రతి ఒక్కరూ చదువుకు ప్రాముఖ్యత ఇవ్వాలని దాని ద్వారానే మార్పు వస్తుందన్నారు. నేటి తరం యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ (క్రైమ్) శ్రీధర్ రావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఏఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, డిసిఆర్బీ సిఐ భీమా నాయక్, సీతారామరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## భరతమాత ముద్దుబిడ్డ భారతరత్న అంబేద్కర్: మంత్రి సురేష్



టంగుటూరు, మేజర్‌న్యూస్: భరతమాత ముద్దుబిడ్డ రాజ్యాంగ నిర్మాత భారతరత్న అంబేద్కర్ అని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. టంగుటూరు మండలంలో ఆదివారం జరిగిన భారతరత్న అంబేద్కర్133వ, జయంతి వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ట్రంకు రోడ్డులోని భారతరత్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలోని రాజ్యాంగాలలో భారత రాజ్యాంగం ప్రతిష్టమైనదని తెలిపారు. అందువలననే ముఖ్యమంత్రి జగనన్న విజయ వాడ నడిబొడ్డులో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి భారత ప్రజల ప్రశంసలందు కున్నారని మంత్రి సురేష్ తెలిపారు. మండలంలోని అనంతవరం, పలు గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలకు మంత్రి సురేష్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

## సిద్ధం బస్ యాత్ర ఆదరణ ఓర్వలేక సీఎం పై చేసిన దాడి హేయమైన చర్య



రేపల్లె, మేజర్‌న్యూస్: ఎంతో దిగ్విజ యంగా జరుగుతున్న సిద్ధం బస్సు యాత్ర ఆదరణను చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు ముఖ్యమంత్రి జగన్మోహ న్ రెడ్డి పై చేసిన దాడిని డి.సి.ఎం. ఎస్.చైర్ పర్సన్ యార్లగడ్డ భాగ్యలక్ష్మి మదన్ తీవ్రంగా ఖండించారు.ఆదివారం మీడియాతో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిగా ఓట్లు అడుక్కోవడం మంచిదేన గాని తిరిగి అధికారంలోకి వచ్చే జగనన్న పై ఇలాంటి దాడులు చేయడం అమానుష మన్నారు. భవిష్యత్తులో ప్రతిపక్ష పార్టీలు ఇలాంటి దాడులు చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరిం చా రు. సిద్ధం బస్సు యాత్ర ఎంతో విజయవంతంగా జరు గుతుందని ప్రజల బ్రహ్మరథం పడుతున్నారని జగనన్న కు ప్రజలలో వస్తున్న అభిమానం స్పందన చూసి ఓర్చుకో లేక చంద్రబాబు వెన్నుపోటు రాజకీయాలకు తెలదీస్తు న్నారని ఆరోపించారు. చంద్రబాబు జనసేన బిజెపి ఎన్ని కుయుక్తులు పన్నిన జగనన్న విజయాన్ని ఎవరు ఆపలేరు అని ఆమె తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు మంచి చేసిన వ్యక్తులను గుండెల్లో పెట్టుకుంటా రని ఆ విధంగానే జగన్ అన్నను రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదవారు జగనన్న పై అభిమానం పెంచుకున్నారని తెలి పారు. అలాంటి వ్యక్తికి హాని చేయాలని చూస్తే రాష్ట్ర ప్రజలు చూస్తూ ఊరుకోరని ఆ పార్టీ లను భూస్థాపితం చేయ డానికి కూడా వెనకాడ బోరని ఆమె హెచ్చరించా రు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించిన బాపట్ల తెదేపా అభ్యర్థులు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకల సందర్భంగా మూర్తి రక్షణ నగర్ లో దళిత యువత ఆధ్వర్యంలో బాపట్ల నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలను వేసి ఘనంగా నివాళులు అర్పించి, కేకును కట్ చేశారు. అనంతరం పెదనంది పాడు ఫ్లైఓవర్ వద్దగల డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ టీడీపి, బీజేపీ, జనసేన ఉమ్మడి ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్, వేగేశన నరేంద్ర వర్మ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, జనసేన, బీజేపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేపల్లెలో యదేచ్ఛగా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు

- ప్రభుత్వ జీతం తీసుకుంటూ వైసీపీ నాయకునిగా చలామణి
- పట్టణంలో వైట్ కాలర్ పారిశుద్ధ్య కార్మికుడి లీలలు
- ఈసీకి సవాల్ విసురతున్న వైసిపి ఉద్యోగి



రేపల్లె రూరల్, మేజర్‌న్యూస్: ప్రభుత్వ జీతం తీసుకుంటూ వైసీపీ నాయకునిగా చలామణి అవుతూ నిబంధనలు అతిక్రమించి అధికార పార్టీ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. పురపాలక సంఘం పారిశుధ్య కార్మికులుగా గత నాలుగున్నర సంవత్సరాలుగా విధుల్లో చేరి, అధికార పార్టీని అడ్డుపెట్టుకొని విధులు నిర్వహించకుండా అక్రమంగా జీతం తీసుకుంటున్నాడు. పారిశుద్ధ్య కార్మికునిగా పేరు నమోదు చేసుకున్న చిత్రాలు ఓబేదు తాను ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నాననే విషయం మర్చిపోయి, ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తున్నాడు. అధికార పార్టీ నాయకుల అండదండలతో ఈసీకి సైతం సవాలు విసురుతూ వైసిపి కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటున్నాడు. ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల ప్రచారాలకు రాజకీయ పార్టీల కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఎన్నికల కమిషన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, నిబంధనలు అతిక్రమించి అధికార పార్టీ అండదండలతో వైసిపి కార్యకర్తగా తనదైన శైలిలో ప్రతిపక్ష పార్టీలపై విరుచుకుపడుతున్నాడు. పురపాలకు సంఘానికి చెందిన పారిశుధ్య కార్మికునిగా విధులు నిర్వహిస్తున్న చిత్రాల ఓబేదు, వైసీపీ ప్రభుత్వ ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు ఒక్కరోజు కూడా పారిశుధ కార్మికునిగా విధులు నిర్వహించిన దాఖలాలు లేవు. ఇతనిని వైట్ కాలర్ పారిశుద్ధ్య కార్మికుడని పలువురు సొంత పార్టీ వ్యక్తులే చమత్కరిస్తుంటారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఏ చిన్న కార్యక్రమం జరిగిన తానున్నానంటూ ముందుకు వస్తాడు. శనివారం రాత్రి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై రాళ్ల దాడి జరిగిందని తెలియడంతో చిత్రాల ఓబేదనే వైట్ కాలర్ పారిశుద్ధ్య కార్మికుడు మిగిలిన పార్టీ కార్యకర్తలతో కలిసి పట్టణంలోని రాజ్యలక్ష్మి థియేటర్ సెంటర్లో మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు దిష్టిబొమ్మను దహనం చేశారు. అంతటితో ఆగకుండా చంద్రబాబు నాయుడు పై చర్యలు తీసుకోవాలని, పవన్ కళ్యాణ్, పురందరేశ్వరి లను శిక్షించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశాడు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గడ్డం రాధాకృష్ణమూర్తి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతుండగా మధ్యలో అతన్ని అడ్డుకుని, చిత్రాల ఓబేదు మాట్లాడుతూ విజయవాడలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వస్తున్న జనాదరణను చూడలేక దాడి చేశారని అన్నారు. విజయవాడ నడిబొడ్డులో అంబేద్కర్ విగ్రహం పెట్టినప్పటి నుండి జగనన్నను అంతం చేయాలని కుట్రపన్ని టిడిపి బిజెపి, జనసేన, నాయకులు దాడికి తెగబడ్డారంటూ రెచ్చగొట్టాడు. ఇది పేదలకు, పెత్తందారులకు మధ్య జరుగుతున్న పోరాటానికి నిదర్శనమని ఇందులో పెత్తందారులు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ పురంధరేశ్వరి, కాంగ్రెస్ పార్టీ పెద్దలని విమర్శించాడు. 24 గంటల్లో జగన్ పై దాడి చేసిన వారిని అరెస్టు చేయకపోతే ఉద్రిక్తత పరిస్థితులు తీసుకువస్తామని తీవ్రస్థాయిలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశాడు. అనంతరం ఆదివారం ఉదయం పట్టణంలోని 18 వ వార్డులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గణేష్ తరపున చేస్తున్న ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ తర్వాత వైసీపీ శ్రేణుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన మోకాళ్లపై నిరసనలలో పాల్గొని మరల చంద్రబాబు నాయుడుని శిక్షించాలంటూ నినాదాలు చేశాడు.

# కందులూరులో టీడీపీలో చేరిన 50 కుటుంబాలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: ప్రజా ప్రభుత్వం టిడిపి తోనే సాధ్యమని కొండేపి నియోజకవర్గంలో టిడిపి పార్టీని గెలిపించుకుందాంమని, నియోజకవర్గ అభివృద్ధి భాధ్యత నాదీ అని ఎమ్మెల్యే స్వామి నాయకులు కార్యకర్తలకు భరోసా కల్పించారు. మండలంలోని తూర్పు నాయుడు పాలెంలో ఎమ్మెల్యే స్వామి స్వగృహంలో ఆదివారం మండలంలోని కందులూరు గ్రామానికి చెందిన 50 కుటుంబాలు వైసిపి పార్టీ నుంచి టిడిపిలోకి దామచర్ల బసవయ్య ఆధ్వరంలో ఎమ్మెల్యే స్వామి సమక్షంలో టిడిపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి మాట్లాడు తూ వైసీపీ ప్రభుత్వం హయాంలో ఐదు సంవత్సరాల్లో రాష్ట్ర అభివృద్ధి యాభై సంవత్సరాలు వెనక్కి పోయిందని విమర్శించారు. రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి ని చేయాల్సిన బాధ్యత మనదే. కొండేపి నియోజకవర్గంలో ఆరు మండలాల్లో టిడిపి అధికారంలోకి రాగానే త్రాగు, సాగు నీటి సమస్య శాశ్వతంగా పరిష్కరిస్తాం చేస్తా. సంగమేశ్వరం ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి రైతాంగానికి అంకితం చేస్తానని హామీ ఇచ్చారు. కొండేపి నియోజకవర్గంలో గత ఐదు సంవత్సరాల్లో టిడిపి హయాం లో అభివృద్ధి కనపడుతుంది తప్ప వైసిపి హయాంలో ఎన్ని రోడ్లు వేశారో రాష్ట్ర ప్రజలకు ఏమి చేసారో చెప్పాలని డిమాండ్ చేశారు. వైసీపీ అరాచక పాలన చూసి వైసిపి నాయకులు ఆ పార్టీ పట్ల అసూయతో రాష్ట్ర అభివృద్ధి చేసేది చంద్రబాబు అని నమ్మకంతో ప్రజలు వైసిపి పార్టీ నుంచి టిడిపి లోకి వేలమంది చేరుతున్నారు. రాష్ట్రంలో వైసిపి పని అయిపోయింది. అనంతరం కందులూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు ఆ పార్టీ ను వీడి టిడిపిలోకి 50 కుటుంబాలు చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కామని విజయకుమార్, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, టిడిపి నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు దామచర్ల శ్రీనివాసులు, దామచర్ల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్ పురం బస్టాండు కూ డలి వద్ద పట్టణానికి చెందిన రేనాటి వెం కటేశ్వర్లు(ఆర్.వి), రేనాటి బ్రదర్స్ అధ్వ ర్యంలో మంచినీటి చలివేంద్రాన్ని పట్ట ణానికి చెందిన పలువురు ప్రముఖులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ వేసవికాలంలో ఎండలు తీవ్రం గా ఉన్నందున ప్రయాణికులకు పాదచా రులకు వాహనదారులకు చల్లని తాగునీ రు ఏర్పాటు చేయడం అభినందనీయ మని తెలుపుతూ చాలివేంద్రాన్ని ఏర్పా టు చేసిన దాతలు రేనాటి బ్రదర్స్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# పాముల పల్లె, కొండ పేటలో ఎన్నికల ప్రచారంలో కల్పనా రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: వైఎస్సార్ రైతు భరోసా పథకం కింద ప్రతి రైతుకు ఒక్కొక్కరికి రూ.67,500 చొప్పున ఐదేళ్లలో రూ.34,288.17 కోట్ల పెట్టుబడి సాయం. ఇచ్చిన హామీకంటే ప్రతి రైతుకూ రూ.17,500 ఎక్కువ సాయం అందించిన సీఎం జగనన్న. స్థానిక పాములపల్లి చర్చిలో ప్రార్థనలు చేసి ప్రచార కార్యక్రమ ంను కల్పనా రెడ్డి, సోదరి పద్మావతి, వైసిపి నాయకు లు, కార్యకర్తలు, అభిమానులు ప్రారంభించారు. గిద్దలూరు నగర పంచాయితీ పరిధిలో పాములపల్లి, కొండ పేట గ్రామాల్లో చైర్మన్ పాముల వెంకట సుబ్బ య్య, కౌన్సిలర్ శ్రీరాములు, వేమిరెడ్డి రామచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గిద్దలూరు వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి సతీమణి కల్పనా రెడ్డి, సోదరిమణులు పద్మావతి, అరుణ, కుటుంబ సభ్యులు, నగర పంచాయితీ నాయకులు వైస్ చైర్మన్‌లు ఆర్‌డి రామకృష్ణా రావు, కాతా దీపిక, జేసీస్ టౌన్ కన్వీనర్ ఈశ్వర్ నాయుడు, బాదం గోపాల్, కో-ఆప్షన్ షేక్ మస్తాన్ వలీ, కౌన్సిలర్లు దొంతా లక్ష్మీదేవి, మత్తయ్య, దేమా శ్రీరాములు, మానం బాలి రెడ్డి, ముద్దర్ల శ్రీను, నాసరి శ్రీను, పోలేపల్లి శివ, షేక్షా వలి, పెద్ద వలీ, గర్రె సుబ్బారావు, పరుచూరి నాగేశ్వర రావు, గోనా రంజిత్, చేరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కంచిపల్లే సర్పంచి సమాధుల రాజేశ్వరి, నిర్మలా దేవి, రమాదేవి, అనసూయమ్మ, హారూన్ రషీద్,అంబవరపు శ్రీకాంత్ రెడ్డి, కోటా రఘు, సూరేపల్లి రామకృష్ణ, గఫూర్, కలువ సుబ్బారావు, పాలుగుళ్ళ నరసింహారెడ్డి, పి.సుబ్బా రెడ్డి, సునీల్ రెడ్డి, బాలచెన్నయ్య, అంగం వాసు, అద్దంకి జనార్ధన్, కోటా సత్యం, ఖాతా నరసింహ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్పనా రెడ్డి మాట్లాడుతూ పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మెహన్ రెడ్డి ప్రజలకు నవరత్నాల సంక్షేమ పథకాలు అందించారని, అందులో భాగంగానే జూన్ 2019లో ప్రారంభించబడిన 'వైయస్సార్ రైతు భరోసా' పథకం తొమ్మిది నవరత్న సంక్షేమ పథకాలలో ఒకటని. ఎన్నికలకు ముందు ఏటా రూ.12,500 చొప్పున ఐదేళ్లలో రూ.50 వేల సాయం ఇస్తామని సీఎం వైఎస్ జగన్ ప్రకటించారు. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా ఇచ్చిన హామీ కంటే రూ.17,500 ఎక్కువగా ప్రతి రైతుకూ సాయం అందించి సీఎం జగన్ రైతన్నల పట్ల తనకున్న చిత్తశు ద్ధిని చాటుకున్నారు. భూ విస్తీర్ణంతో ముడి పెట్టకుండా చివరికి 5 సెంట్ల భూమి ఉన్న రైతుకు సైతం రూ.13,500 చొప్పున ఏటా పెట్టుబడి సాయం అందించిన ఘనత కేవలం సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మాత్రమే సాధ్యమయ్యింది అని, గత ప్రభుత్వం సంపూర్ణ రైతు రుణ మాఫీ చేస్తామని చెప్పి అరకొర చేసి రైతులను బలితీసుకుంది అని, జగనన్న పాలనలో రైతు ఆత్మహత్యలు కనుచూపుమేరలో కూడా కనిపించడం కానీ వినిపించడం కానీ లేవని అందుకు జగనన్న పాలనే నిదర్శనమన్నారు. జగనన్నకు మీ ఆశీస్సులు ఉండాలని కావున జగనన్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందిన ప్రతి ఒక్కరు, గిద్దలూరు, ప్రజల అభివృద్ధి కోసం, మంచి ఆరోగ్యం, సంక్షేమం కోసం జగనన్నను మరో సారి గెలిపించాలని, అంతేకాకుండా జగనన్న బలపరిచిన గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ కుందూరు నాగార్జున రెడ్డికి, ఎంపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మి ఆశీస్సులు తెలియజేయాలని కల్పనా రెడ్డి ప్రజలను, నాయకుల ను, కార్యకర్తలను, అభిమానులను కోరారు. ముం దుగా గిద్దలూరు టౌన్ 15, 16వ వార్డులకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహి ళా ప్రతినిధులు పులమాలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం పాములపల్లి, కొండపే ట గ్రామాల్లోని ప్రతి గడప - గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి ఐదేళ్ళ పాలనలో అందించిన సంక్షేమ పథకాల కరపత్రాలను అందిం చడం జరిగింది.

## ఎంపీ అభ్యర్ధి చెవిరెడ్డి పర్యటనను విజయవంతం చేయండి
### - మండల వైస్సార్సీపీ అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఒంగోలు వైసీపీ ఎంపీ అభ్యర్థి చెవి రెడ్డి భాస్కర్ రెడ్డి సోమవారం రాచర్ల మండలంలో పర్యటిస్తు న్నట్లుగా గిద్దలూరు మండల వైస్సార్సీపీ అధ్యక్షులు పూలి రామకృష్ణ రెడ్డి తెలిపారు. సోమ



వారం మధ్యాహ్నం గిద్దలూరు మండల వైసీపీ నాయకుల ఆత్మీయ సమవేశాన్ని గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, మండలంలోని ప్రజా ప్రతినిధిలు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముప్పలపాడు గ్రామంలో నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి పండుగను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కోటపాటి శేషయ్య మాట్లాడుతూ అందరివాడు పేదల పక్షపాతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్



జయంతి ఉత్సవము మారుమూల ప్రాంతమైన మన ముప్పలపాడులో నిర్వహించటం అభినందనీయమన్నారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లటానికి మనమందరం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కుడారి రామ్ మోహన్ రావు, పెరుమల బాల చెన్నయ్య, దమ్ము చెన్నకేశయ్య, దమ్ము వెంకట చెన్నయ్య, దమ్ము చెన్నయ్య, కొటికల వెలుగొండయ్య, శెట్టి వెంకట రామచంద్రయ్య, కొటికల చిన బాదుర్ల, కోటపాటి చిన్న శేషు, కొటికల బాల వెంకటేశ్వర్లు, కొటికల సాయి పరశు రాం, కొటికల బాలబాదుర్ల, కోటపాటి చంద్రకళ, దమ్ము కుమారి, కొటికల శ్రావణి, కొటికల లక్ష్మమ్మ, కోటపాటి సుబ్రహ్మణ్యం, కోటపాటి సిద్ధార్థ, కొటికల యశ్విన్, కొటికల రాజు, దమ్ము హరి కేశవులు, దమ్ము హరిణి, దమ్ము నాని తదితరులు పాల్గొన్నారు.

## నగర పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ కార్యాలయంలో ఆదివారం నాడు ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది తొలుత భారతరత్న అంబేద్కర్ చిత్రపటంకు గిద్దలూరు



నగర పంచాయతీ కమిషనర్ వారి కార్యాలయ సిబ్బంది కలిసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ వి.శ్రీనివాసరావు మాట్లాడాతూ "అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా న్యాయ కోవిదుడుగా గొప్ప మానవతావాదిగా అంబేద్కర్ పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నారు. మనమందరం బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో అడుగులు ముందుకు వేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆశిష్ కుమార్, సీనియర్ సహాయకులు ఈసామియా, శానిటరీ ఇన్స్పెక్టర్ టపావళి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కి ఘన నివాళి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి 133 సందర్భంగా గాంధీ బొమ్మ సెంటర్లో ఉన్న పార్కు దగ్గర ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించడం



జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు పిడతల రమేష్ రెడ్డి, ప్రకాశం జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి దుదేకుల బాదుల్లా, జిల్లా ప్రచార ఇన్చార్జి రాచర్ల కాసులు, గరీబ్ కళ్యాణ్ ఇన్చార్జి కమలపాటి చంద్రమోహన్, గిద్దలూరు టౌన్ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కొప్పుల నరసింహులు, గిద్దలూరు రూరల్ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వర ఆంజనేయులు, బిజెపి సీనియర్ నాయకుడు జయప్రకాష్ పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తుందని అరాచక రాజ్యాన్ని తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. మన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఓటు అనే ఆయుధం మనకు ఇచ్చారు. ఓటును ఉపయోగించి భావితరాలు బాగుపడాలంటే తెలుగుదేశం పార్టీకి ఓటేయాలని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అణగారిన వర్గాల హక్కుల కోసం ఆధునిక భారతదేశం కోసం అలుపెరగని పోరాటం చేసిన ఆర్థికవేత్త భారతరత్న డాక్టర్ బాబాసాహెబ అంబేద్కర్‌కి మండల పార్టీ తరపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుందూరు నారాయణరెడ్డి, మురహారి నరసయ్య, గాయం రామిరెడ్డి, సానికొమ్ము బ్రహ్మారెడ్డి శావలి చిన్న వెంకటేశ్వర్లు, ఉడుముల సుబ్బారెడ్డి, కత్తి తిరిపాలు, బలసాని కోటయ్య, మాసెపోగు ఎర్రయ్య, చీకటి వెంకటసుబ్బయ్య, కోటపాటి శేషయ్య, బలసాని కోటయ్య, తాతపూడి బుజ్జి, మాసిపోగు ఎర్రయ్య, కూడలి దశరథ, సుమిత్ర తిరుపతిరెడ్డి, సుంకి శాల కృపయ్య, కొండపరెడ్డి రమణారెడ్డి, గాయం సుబ్బారెడ్డి, షేక్ సఫీర్ కూడలి దశరథ దేవి రెడ్డి, రాజారామిరెడ్డి, పెంచికల రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

## కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

పర్చూరు, మేజర్‌న్యూస్: చిన్మయ్ మిషన్ పర్చూర మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థతో పాటు పెదకాకాని శంకర్ కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిభిరానికి విశేష స్పందన వచ్చింది. స్థానిక



కూనపురెడ్డి ప్రమీలారాణి డిగ్రీ కళాశాలలో ఆదివారం ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 330 మందికి ఉచితంగా కంటి వైద్య పరీక్షలు చేసి, 220 మందికి శుక్లాలు అవసరమని గుర్తించామని, అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా అందజే శామని పాబోలు ఉదయభాస్కర్ తెలిపారు. శుక్లాలు ఆపరేషన్ వారికి ఈ నెల 16, 17, 18, 19 తేదీలలో పెదకాకాని శంకర్ కంటి ఆసుపత్రి చేస్తారని వివరించారు. ఈ కార్య క్రమంలో కాసా అజయ్‌బాబు, కొత్తూరి వెంకటేశ్వరరావు, కఠారి సత్యనారాయణ, కొసనా వెంకటేశ్వర్లు, బగ్గిశెట్టి నరసింహం, ఆకుల సురేష్, రావి నాగయ్య, కొత్తూరి వీరాంజనేయులు, తవ్వా భావన్నారాయణ, సిహెచ్ బసవయ్య, పూర కాశి, కొత్తూరి సుబ్బారావు, రేవంత్, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ గాంధీ పార్కు నందు ఆదివారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా 11వ వార్డు కౌన్సిలర్ లొక్కు రమేష్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు పూలదండలేసి ఘనంగా



నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, బిజెపి నాయకులు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బ్రహ్మానందం జ్ఞాపకార్ధం చలివేంద్రం

పర్చూరు, మేజర్ న్యూస్: పర్చూరు రోటరీ క్లబ్ ఆఫ్ సెంట్రల్ మరియు సపోర్టు సంస్థ ల సంయుక్త ఆధ్వర్యంలో కొమ్మలపాటి బ్రహ్మానందం జ్ఞాపకార్ధం వారి కుటుంబ సభ్యులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక వై జంక్షన్ వద్ద ఉన్న అభయాంజనేయస్వామి భారీ విగ్రహం వద్ద ఆదివారం రోటరీ క్లబ్ సభ్యులు సంపోర్టు సంస్థ ప్రతినిధులు చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా




కోట హరిప్రసాద్, నాగభైరు శ్రీనివాసరావులు మాట్లాడుతూ వేసవిలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంధ్రం ఏర్పాటు చేసినందుకు కొమ్మలపాటి బ్రహ్మానందం కుటుంబ సభ్యులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంబి సదానందరెడ్డి, తేళ్ల రమేష్‌చంధ్ర, దండా శ్రీనివాసరావు, తోకల కృష్ణమోహన్, కోట శ్రీనివాసరావు, గడ్డిపాటి శ్రీనివాసరావు, మున్నంగి వెంకట సుబ్బయ్య, పోలిశెట్టి చంధ్రం, పాబోలు వెంకన్న, మానుకొండ శ్రీని వాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రజక ఆత్మీయ సమావేశం
### -ముఖ్య అతిధిగా కరణం వెంకటేష్‌బాబు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: రజక ఆత్మీయ సమావేశం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధి కరణం వెంకటేష్‌బాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. స్థానిక రంగనాయకులు-బాపనమ్మగార్ల కళ్యాణ మండపంలో ఆదివారం రజక సామాజిక వర్గ ఆత్మీయ సమావేశం నిర్వహించగా ముఖ్య అతిధిగా కరణం వెంకటేషబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా కరణం



వెంకటేష్‌బాబు మాట్లాడుతూ రజకులంతా ఐక్యమై మీ సమస్యలను పరిష్కరించుకోవడానికి మీ పవిత్రమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహనరెడ్డి, బాపట్ల పార్లమెంట్ అభ్యర్ధిగా నందిగం సురేష్‌ను, ఎమ్మెల్యేగా నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిమటా సాంబు, భీమవరపు శ్రీనివాసరావు, చింతలపూడి తులసీరామ్, మన్నెం బాజిబాబు, రమణ, మిర్యాల కోటేశ్వరరావు, వెన్నూరి అనిల్, ఎం వెంకయ్య, కె అంకయ్య, ఎం కొండయ్య, ఎ సీతారామయ్య, పేరాల విజయ్, చెన్నుపల్లి కోటి, రాంబాబు, ప్రశాంత్, కిషోర్, ముక్తిపాటి చంద్ర పలు గ్రామాల రజక పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

## ఉమ్మడి కూటమిచే అంబేద్కర్ జయంతి

చీరాల, మేజర్ న్యూస్: ఉమ్మడి కూటమి ఆధ్వర్యంలో ఎంఎం కొండయ్య మరియు తెన్నేటి కృష్ణప్రసాద్ అధ్యక్షతన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక ముక్కోణం పార్కు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం టిడిపి, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి నాయకులతో కలిసి ఎంఎం కొండయ్య, తెన్నేటి కృష ్ణప్రసాద్‌లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళి అర్పించారు. అనంతరం ఏరియా హాస్పటల్‌లోని



రోగులకు పండ్లు, బ్రెడ్ అంద జేశారు. ఈ కార్యక్రమంలో నాతాని ఉమామహేశ్వరరావు, సజ్జా వెంకటేశ్వరరావు, గౌరీ అమర్నాథ్, గంజి పురుషోత్తం, గజవల్లి శ్రీనివాసరావు, మొహిద్దీన్, అవ్వారు సాంబయ్య, జగదీష్, అందే ఉమామహేశ్వరరావు, తారక్, గూడూరు శివరాంప్రసాద్, మంచాల రామిరెడ్డి, కారంపూడి పద్మిని, కర్పూరపు సుబ్బలక్ష్మి, భాగ్యలక్ష్మి, నాగేశ్వరమ్మ తదితర ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి బిఆర్ అంబేద్కర్

చీరాల, మేజర్ న్యూస్: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు గుర్తు చేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక కోటయ్య అనాధ వృద్ధాశ్రమానికి ఆదివారం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఒక బస్తా బియ్యాన్ని, మిఠాయిలను బహుకరించారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ



లండన్ విశ్వవిద్యాల యం నుంచి డాక్టరేట్ పొందిన మొట్టమొదటి భారతీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారుగుళ్ళ గురుప్రసాద్, అమరా వీరాంజ నేయులు, బుర్ల వెంకటేశ్వర్లు, డి రత్నబాబు, తుపాకుల వెంకట సుబ్బారావు, నారాయణమూర్తి తదితర వాకింగ్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమం వైకాపాతోనే సాధ్యం

## - తండ్రి గెలుపుకోసం విస్తృత ప్రచారం నిర్వహించిన కృష్ణచైతన్య

పొదిలి,మేజర్‌న్యూస్: అన్నివర్గాల సంక్షేమం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని గిద్దలూరు ఎమ్మెల్యే,మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు తనయుడు అన్నా కృష్ణచైతన్య అన్నారు.ఆదివారం నగర పంచాయతీ పరిధిలోని 19వ వార్డు తన తండ్రి అన్నా రాంబాబు,ఎంపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఇంటింటి తిరుగుతూ ఐదేళ్ళ పాలనలో జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షే మ పథకాలను ప్రజలకు వివరించారు.రానున్న ఎన్నికల్లో వైకాపా ఓటు వేయాలని అభ్యర్థించారు.అన్నా,చెవిరెడ్డిల గెలుపు మార్కాపురం నియోజకవర్గ అభివృద్ధికి మలుపన్నారు.ఎన్నికల ప్రచారానికి వచ్చిన కృష్ణచైతన్యకు ప్రజలు అడుగడుగునా ఘనస్వాగతం పలికారు.మహిళలు తిలకం దిద్ది హారతులు పట్టారు.పలువురు నాయకులు కృష్ణ చైతన్యకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి,పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్‌బేగం,జిల్లా ప్రధానకార్యదర్శి జి శ్రీనివాసులు,జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి,క్లాస్‌వన్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి,కొనకనమిట్ల ఎంపిపి



మోరబోయిన మురళీకృష్ణయాదవ్,శివాలయం ఛైర్మన్ యక్కలి శేషగిరి,మాజీ శివాలయం ఛైర్మన్ కంకణాల రమేష్,మాజీ ఎంపిపి కోవిలకుంట్ల నరసింహారావు,మందలపు శ్రీనివాసరెడ్డి,మాజీ వైకాపా పట్టణ అధ్యక్షులు షేక్ రబ్బానీబాష,మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్‌వలి,ఎస్సీసెల్ అధ్యక్షులు మల్లాపురం నరసింహులు,అధికార ప్రతినిధి కోగర వెంకట్రావ్,ఆర్యవైశ్య సంఘం నాయకులు తాతా సత్యన్నారాయణ,కొత్త్తూరి శ్రీను,షేక్ నాయబ్‌రసూల్,ముల్లా జాకీర్,వెలుగోలు కాశి,మందగిరి రమేష్,నాని తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ జీవితాన్నే అంకితం చేశారు

### - రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః సమాజంలోని సామాజిక అసమానతలను తొలగించి, అణగారిన వర్గాలకు సమన్యాయం అందించాలనే లక్ష్యంతో డాక్టరు.బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగంలో అనేక అంశాలకు చోటు కల్పించారని, భారత రాజ్యాంగ రూపకల్పనలో ఆయన చేసిన కృషికి దేశప్రజలు ఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉంటారని రాష్ట్ర మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ వైఎస్సార్‌పార్టీ అభ్యర్థి మేరుగ నాగార్జున పేర్కొన్నారు. ఆదివారం చీమకుర్తిలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ డాక్టరు.అంబేద్కర్ 134వ జయంతిని ఘనంగా జరిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర మంత్రి మేరగ నాగార్జున పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మేరగ నాగార్జున మాట్లాడుతూ నిరుపేద, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని బి.ఆర్.అంబేద్కర్ అంకితం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, మండల పార్టీ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షుడు క్రిష్టిపాటి శేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైఎస్సార్‌పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ కు నివాళులు అర్పించిన ఎమ్మార్పీఎస్

కందుకూరు, మేజర్ న్యూస్: ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి ఆధ్వర్యంలో కందుకూరులోని డాక్టర్ బిఆర్ అబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమలో భాగంగా ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు జలదంకి నరసింగరావు మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు వర్ల దేవదాసు మాదిగలు మాట్లాడుతూ అంబెద్కర్ ను స్మరించుకోవడం అంటే జాతి భవిష్యత్తుని పునర్ నిర్మించు కోవడమే అన్నారు తను పడిన కష్టాన్ని అంటరాని తనాన్ని తన జాతి పడ కూడదని సంకల్పంతో అనేక శ్రమలను ఓర్చుకొని కష్టపడి చదివి రాజ్యాంగాన్ని రచించి షెడ్యూల్ కులాలు మరియు షెడ్యూల్ తెగల కోసం రిజర్వేషన్ల సాధించి తద్వారా షెడ్యూల్ కులాల, తెగల అభివృద్ధి కోసం తన పాత్ర పోషించిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాంసోను, నరేష్ నవీన్, రాజేష్ సైమన్ కిషోర్ మరియన్, హనోక్ సామ్యేలు ప్రీతం ప్రణయ్ దాదా తదితరులు పాల్గొన్నారు.



## దూబగుంటలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

కందుకూరు, మేజర్‌న్యూస్ : కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని దూబగుంటలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వ ర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ 133వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వ హించినారు. కార్యక్రమంలో పొన్నలూరు ఎంపీపీ కొండా బత్తిన మాధవరావు, పల్నాటి చెన్నయ్య, దారా మాధవరావు, తుమ్మ హరిబాబు, బండి భగత్ సింగ్, నత్త నాగరాజు, అంబేద్కర్ యూత్ ఫోర్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు, అనంతరం విద్యార్థిని విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసినారు.



## బాంసెప్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

కందుకూరు, మేజర్ న్యూస్: అంబేద్కర్ గారి 134 వ జయంతి కార్యక్రమం పురస్కరించుకొని కందుకూరు లోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం కు బాంసెఫ్, భారత్ ముక్తి మోర్చా ఆధ్వర్యంలో పూల మాల వేయడం జరిగింది. ఈ సందర్భంగా భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గడ్డం వెంకట్రావు ఎస్సీ ఎస్టీ ఓబీసీ ముస్లిం, మైనారటి ప్రజలందరిని మహాపురుషులైన బుద్ధ, శివాజీ మహారాజ్, మహాత్మా పూలె, బాబా సాహెబ్ అంబేద్కర్, పెరియార్, కాన్షిరాం సిద్ధాం తాలను అనుసరించే విదంగా గ్రామీణ ప్రాంత ప్రజలను, యువత ను మేల్కొపాలని అన్నారు. ఈవీఎం లు రద్దు చేసి బ్యాలెట్ తో ఎన్నికలు నిర్వాహనించాలని రాజ్యాంగం ను కాపాడాలని అన్నారు. బాంసెఫ్ నాయకులు, కార్యకర్తలు ఈవీఎం హటావో దేశ్ బచావో జైభీమ్, జైములనివాసి అని నినాదాలు ఇవ్వడం జరిగింది. కందుకూరు బాంసెఫ్ కార్యాలంలో బాబాసాహెబ్ అంబేద్కర్ కు పూలమాల వేసి నివాళు ళుఅర్పించడం జరిగింది. కార్యక్రమంలో న్యాయవాది మాదవరావు, బి ఎమ్ ఎమ్ రాష్ట అధ్యక్షులు గడ్డం వెంకటరావు దనుంజయరావు. బ్రహ్మనాయుడు. జహీర్, నాగరాజు, కనకాద్రి, పురిమిట్ల మాదవరావు,పుర్షోత్తం,ఫైరోజ్, కోటి రామయ్య,మహేష్ పాల్గొన్నారు.



## ప్రచారంలో దూసుకపోతున్న అన్నా కోడలు అనూష

పొదిలి,మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రచారంలో అన్నా కృష్ణచైతన్య సతీమణి అన్నా అనుషా దూసుకపోతోంది.తమ మామ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు గెలుపును కాంక్షిస్తూ ఆదివారం అన్నా కృష్ణచైతన్య సతీమణి అన్నా అనూష నగర పంచాయతీ పరిధిలోని 12వ వార్డులో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.వైకాపా ఐదేళ్ళ పాలనలో అందించిన సంక్షేమ పథకాలను ఆమె ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు.ప్రజలకు సంక్షేమ పథకాలు ఎథావిదిగా కొనసాగాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ



మరోమారు అధికారంలోకి రావాలన్నారు.తన మామ అన్నా రాంబాబును గెలిపించాలని అభ్యర్థించారు.అన్నా రాంబాబు గెలుపు మార్కాపురం నియోజకవర్గ అభివృద్ధికి మలుపని చెప్పారు.కార్యక్రమంలో నగర పంచాయతీ వైకాపా కన్వీనర్ షేక్ నూర్జహాన్‌బేగం,మహిళా నాయకులు దోర్నాల వరలక్ష్మమ్మ,వాకా రమాదేవి,మెట్టు రమణమ్మ,తాతా లక్ష్మి సింధూరి,గుంటూరి అనురాధ,కొత్తూరి ప్రసన్న,తాత సుభాషిణి,మాధవి,తాతా హరిత,కొండా రాధ,కొండా జ్యోతి,భూమా పద్మావతి,మాజీ ఎంపిటిసి షేక్ గౌసియాబేగం,మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి,జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి,మాదాలవారిపాలెం సొసైటి అధ్యక్షులు ఆనికాళ్ళ ఈశ్వరరెడ్డి,మాజీ శివాలయం ఛైర్మన్ కంకణాల రమేష్,ఆర్యవైశ్య సంఘం నాయకులు తాతా సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### - అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే గొట్టిపాటి

అద్దంకి, మేజర్ న్యూస్ : ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. స్వాతంత్ర సమరయోధులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి



సందర్భంగా మేదరమెట్ల లోని సోమవరప్పాడు ఎస్సీ కాలనీ నందుగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి రాజ్యాంగ రచయిత భారతదేశంలో దళిత వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేశాడని అన్నారు. ఆర్థిక నిపుణుడిగా, మేధావిగా, సంఘసంస్కర్తగా, రాజకీయవవేత్తగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా దేశాభివృద్ధి కోసం కృషి చేసిన చిరస్మరణీయుడని అన్నారు. ఆయన స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్లి రాబోయే రోజుల్లో అందరం కలిసి సమ సమాజ నిర్మాణం కోసం పోరాడుదామని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలులో లేదని బడుగు బలహీన వర్గాల పై దాడులు నిత్యకృత్యంగా మారాయని రాబోయే రోజుల్లో అంబేద్కర్ గారి రాజ్యాంగం అమలు అయ్యే దిశగా అందరం కలిసి పని చేద్దామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా, భాజపా, జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు

కంభం, మేజర్‌న్యూస్: షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ రాష్ట్ర



అధ్యక్షుడు కాటమాల చెన్నకేశవ ఆధ్వర్యంలో ఆది వారం భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతిని జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చెన్నకేశవరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం త్యాగం చేసిన గొప్ప ఏకైక వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలోముఖ్య అతిథిగా ఎంపీడీవో కాశివలి, ఎంఈఓ మాల్యాద్రి, విశ్రాంత ఉద్యోగులు ప్రసాద్, పాండు, కలాం పాల్గొని ప్రసంగించారు. ఎస్‌సి ఆర్‌పిఎస్ కమిటీ సభ్యులు కాటమాల అజిత్ కుమార్, సుభాష్, లింగయ్య, అనిల్, సుధీర్, సిఐటియు నాయకులు అన్వర్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ శ్రీను, పలక, రిక్ష యూనియన్ మెంబర్స్ కార్మిక సంఘ మెంబర్స్ గురప్ప, కమిటీ మెంబర్స్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు కాటమల చెన్నకేశవరావు అంబేద్కర్ 133వ జయంతి కేకు కట్ చేసి అందరికి పంచి పెట్టడం జరిగింది.

## ఘనంగా మహనీయుడు డా.బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సౌర్వభౌమాది కారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యంగాన్ని రూపొందించారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని యావత్ భారతావని ఆయన దేశానికి అందించిన విలువైన సేవలను స్మరించుకుంటూ ఈ నేపథ్యంలో స్థానిక ఫారెస్ట్ ఆఫీసు దగ్గర హైవే రోడ్డు మీద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా సత్కరించి స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయితీ పరిధిలోని ముఖ్యమైన వైసిపి నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బిసి, ఓసి మైనార్టీ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# సీఎం జగన్‌పై దాడిని ఖండిస్తూ..చీమకుర్తిలో వైసీపీ శ్రేణుల నిరసన

## - జగన్‌పై చంద్రబాబే దాడి చేయించారు : రాష్ట్ర మంత్రి మేరుగ

చీమకుర్తి, మేజర్‌న్యూస్‌: ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ప్రజాదరణ చూసి ఈర్ష్యతో చంద్రబాబు రగలిపోతున్నారని, చంద్రబాబుకు ప్రజల్లో ఆదరణ ఎలా తెచ్చుకోవాలో తెలియటం లేదని, జగన్‌కు వస్తున్న ఆదరణ చూడలేకే టిడిపి అధినేత చంద్రబాబు దాడులు చేయించారని, చంద్రబాబును తక్షణమే అరెస్టు చేయాలని, పవన్ కుట్రలపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్‌రెడ్డిపై జరిగిన రాళ్ల దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఆదివారం చీమకుర్తి పట్టణంలో రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జునతో కలసి వైసీపి శ్రేణులు భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.



ఎన్.యస్.పి.కాలనీ నుంచి ప్రారంభమైన నిరసన ఇసుకవాగు, మెయిన్‌రోడ్డు, బస్టాండ్ సెంటర్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, మండల పార్టీ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షులు క్రిష్టిపాటి శేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైఎస్సార్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ పై జరిగిన దాడిని ఖండించిన హనిమి రెడ్డి

## - నల్ల బ్యాడ్జీలతో నామ్ రహదారిపై నిరసన

అద్దంకి, మేజర్ న్యూస్: విజయవాడలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై శనివారం రాత్రి జరిగిన దాడిని అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థి పానెం హనిమిరెడ్డి ఖండించారు. సీఎం జగన్ పై జరిగిన దాడికి నిరసనగా హనిమిరెడ్డి తో పాటు నాయకులు కార్యకర్తలు భారీగా నల్ల బ్యాడ్జీలు ధరించి నామ్ రహదారిపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల రాగానే చంద్రబాబు తో పాటు మిగిలిన ప్రతిపక్షాలందరూ కలిసి జగన్మోహన్ రెడ్డిని లేకుండా చేయాలనే దురుద్దేశంతో ఎలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. గడిచిన ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో శాంతియుతంగా పాలన ఎలా సాగించారో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అన్నారు. జగన్మోహన్ రెడ్డికి ప్రజల్లో ఉన్న ఆదరణ చూడలేని ప్రతిపక్షాలు ఈ విధమైన దాడులకు బరితెగిస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో 175 స్థానాల్లో గెలవడమే కాకుండా భారీ మెజారిటీలు సాధిస్తామని తెలిపారు. ఇటీవల జరిగిన సిద్ధం సభలలో కనిపించిన ప్రజలే అందుకు నిదర్శనం అన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గెలిచే పరిస్థితి లేదని చంద్రబాబుకు కూడా తెలుసని అందుకే జగన్మోహన్ రెడ్డి పై దాడులు చేయటం వంటివి చేస్తున్నారన్నారు. మరొకసారి ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడితే తగిన బుద్ధి చెప్తామన్నారు.



# దర్శిలో రోజు రోజుకు పెరుగుతున్న టిడిపి గ్రాఫ్

## - నిత్యం టిడిపిలోకి భారీగా చేరికలు

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి టిడిపి ఎమెల్యే అభ్యర్థిగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని ప్రకటించిన నాటి నుండి కార్యకర్తలు ఉత్తేజంగా పార్టీ కోసం పని చేస్తున్నారు. నియోజకవర్గంలో గొట్టిపాటి కుటుంబానికి ఉన్నా మంచి పేరు



అయితే గాని, నారపుశెట్టి కుటుంబంతో ఉన్నా అనుబంధంతో నేమి గొట్టిపాటి లక్ష్మి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఒక వైపు గొట్టిపాటికి ప్రజలు బ్రహ్మరథం పడుతుంటే మరో వైపు నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాలు నుండి వైకాపా చెందిన కుటుంబాలు భారీ సంఖ్యలో టిడిపిలో చేరుతున్నారు. నియోజకవర్గం పరిధిలోని దొనకొండ మండలం, ఇండ్లచెరువు పంచాయతీ రాగమక్కపల్లె గ్రామానికీ చెందినా మండల పార్టీ అద్యక్షులు నాగులపాటి శివకోటేశ్వరరావు అద్వర్యంలో పైడిపోగు జేజేరావు, పైడిపోగు పెద్ద రవణయ్య, పైడిపోగు చెన్నయ్య ఆధ్వర్యంలో 20 కుటుంబాలు కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ కడియాల లలిత్ సాగర్ సమక్షంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. పైడిపోగు జేజేరావు, పైడిపోగు పెద్ద రావణయ్య పైడిపోగు తిమోతి,పైడిపోగు దేవయ్య, పైడిపోగు బర్నబాస్, పైడిపోగు పాలు, పైడిపోగు జాన్, పైడిపోగు చిన్న చెన్నయ్య, పైడిపోగు రమేష్,పైడిపోగు చిన్నయ్య, పొట్లపాడు రవి ఈ కార్యక్రమంలో ఇండ్లచెరువు పంచాయతీలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## - మార్కాపురం వైఎస్సార్సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు

మార్కాపురం, మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మార్కాపురం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్బంగా ఆదివారం మార్కాపురం పట్టణంలోని కోర్టు సెంటర్‌లో గల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే అన్నా, పలువురు వైసీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ సామాజిక అణిచివేతకు వ్యతిరేకంగా జరిగిన పోరాటానికి స్ఫూర్తి ప్రదాత, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గొప్ప రాజనీతిజ్ఞుడు, న్యాయ శాస్త్ర కోవిదుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల మన దేశంలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోందన్నారు. రాజ్యాంగ రచనలో అంబేద్కర్ మహాశయుని దూరదృష్టి చాలా గొప్ప విషయమన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుద్దాం అని నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే అన్నా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





**జగనన్నపై జరిగిన దాడికి నిరసనగా మౌన ప్రదర్శన**

**- నిరసన తెలిపిన ఎమ్మెల్యే అన్నా......**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిపై రాయితో దాడిని ఖండిస్తూ మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు అంబేద్కర్ విగ్రహం వద్ద మౌన ప్రదర్శన చేసి నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం మార్కాపురం పట్టణంలోని కోర్టు సెంటర్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ముందుగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో దాడులు చేయడం మంచి పద్దతి కాదని, ప్రతి ఒక్కరూ ఈ దాడిని ఖండించాలన్నారు. రాష్ట్రంలో ప్రశాంతంగా ఉన్న వాతవరణాన్ని చెడగొట్టడం మంచి పద్దతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలు పయనం టిడిపి వైపే

## - రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యం

## - టిడిపి హయాంలోనే అభివృద్ధి - గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని ప్రజలు టిడిపితోనే పయనం సాగించాలని నిర్ణయించుకున్నారని, సైకో జగన్ ప్రభుత్వాని గద్దె దించేందుకు ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి పట్టణంలోని 17, 12 వార్డ్‌లలో ఆదివారం ఎన్నికల ప్రచారంను గొట్టిపాటి లక్ష్మి నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలో అభివృద్ధి టిడిపి హయాంలోనే జరిగిందని అది ప్రజలకు కనపడుతుందని అన్నారు. తన తాత గొట్టిపాటి హనుమంతరావు, తన తండి నరసయ్య, బాబాయి రవికుమార్, నారపు శెట్టి శ్రీరాములు, పాపరావు, ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్య హయాంలో నే అభివృద్ధి చెందిదని అన్నారు.2014 నుండి 2019 వరకు టిడిపి హయాంలో దర్శి నియోజకవర్గం లో 3 వేల కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు చేయటం జరిగిందని ఏళ్ళ తరబడి నెలకొన్న సమస్యలు ను పరిష్కరించిన నేత చంద్రబాబు అని అన్నారు. ప్రతి గ్రామం లో సి.సి రోడ్లు వేసిన ఘనతా టిడిపి దక్కుతుందని అన్నారు. కొందరు 20 సంవత్సరాలు నుండి దర్శి ని అభివృధి చేస్తున్నామని అంటున్నారు. వారు చేసిన అభివృద్ధి గురుంచి చెప్పగలరా అని ప్రశ్నంచారు. అబ్దాలు మాయ మాటలు చెప్పే ఇటువంటి వారిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, అందుకు నిదర్శనమే ప్రజలు తన పై చూపిస్తున్న అభిమానమేనని గొట్టిపాటి లక్షి అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు, టిడిపి మ్యాని పేస్టో గురుంచి ప్రజలకు వివరిస్తూ టిడిపి కరపత్రాలను అందుచేస్తూ ఇంటింటికి ప్రచారంను గొట్టిపాటి లక్ష్మి నిర్వహించారు. గొట్టిపాటి లక్ష్మికి ప్రజలు బ్రహ్మ రధం పడుతున్నారు. గొట్టిపాటికి ఎదురేగి పూలు చల్లుతు హారతులు ఇస్తూ ఘన స్వాగతం పలుకుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ మాడపాకుల శ్రీను, దర్శి టౌన్ టిడిపి అధ్యక్షులు వాసు, జనసేన దర్శి మండల అధ్యక్షురాలు పుప్పాల భూలక్ష్మి పాపారావు, వార్డు కౌన్సిలర్ పానేం వాలిబాబు, నక్కా చంద్ర రంగా, మధు, శోభారాణి, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, మహిళలు, కార్యక్రకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.









# పోలవరం వైసిపి శ్రేణులు టిడిపి తీర్థం

## - గొట్టిపాటి లక్ష్మి, మాగుంట రాఘవరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరిక

దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గం టిడిపిలో రోజు రోజుకు జోష్ పెరుగుతుంది. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి నియోజకవర్గంలో పర్యటన



మొదలైన నాటి నుండి వైకాపా నుండి టిడిపిలోకి చేరికలు భారీగా కొనసాగుతున్నాయి. ముండ్లమూరు మండలం పోలవరం గ్రామానికి చెందిన 40 కుటుంబాలు వైకాపా నుండి టిడిపిలోకి చేరాయి. దర్శిలోని పార్టీ కార్యాలయంలో దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఒంగోలు యంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి తనయుడు రాఘవ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వారిని గొట్టిపాటి లక్ష్మి, రాఘవ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా టిడిపిలోకి ఆహ్వానించారు. జగన్ ప్రభుత్వంలో నిత్య అవసర సరుకులు కూడకొనే పరిస్థితిలో లెమని, వై.సి.పి అధికారంలోకి వచ్చిన నాటిన నుండి ధరలు బాగా పెరిగాయన్నారు. జగన్ బాదుడు తట్టుకోలేక టిడిపిలో చేరుతున్నట్లు తెలిపారు.

# జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి

మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, అంతర్జాతీయ మేధావి భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా ఆదివారం కళాశాల ప్రాంగణంలో గల అంబేద్కర్ భవన్ నందు గల ఆ మహ నీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రాజబాబు, డీన్ డాక్టర్ ఎం. మస్తానయ్య పూల మాలతో ఘనంగా నివాళులు అర్పించారు. కళాశాల కార్యదర్శి ఆదిమూలపు విశాల్ తమ సందేశములో అణగారిన వర్గాల అభ్యుదయానికి అలుపెరుగని కృషి సల్పిన సంఘ సంస్కర్త భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని వారి ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, డాక్టర్ పిపిఎస్ నాయక్, వై.వి.ఆది సత్యనారాయణ, వేంకటేశ్వర్లు, ప్రొఫెసర్ డేనియల్, ఆంజనేయులు, శ్రీరాములు, శిరీషా, పరిమళ, ఎన్ఎస్ఎస్‌పిఓ సురేష్ కుమార్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక అధ్యపకేతర సిబ్బందితో పాటు ఎంఎస్ఎస్ వాలెంటీర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## సానుభూతి కోసం జగన్ గులకరాయి డ్రామా

**- డా. నూకసాని బాలాజీ -**



ఒంగోలు, మేజర్‌న్యూస్: అధికారం కోసం ఎంతటికైనా దిగజారి, సానుభూతి డ్రామాలు కుట్ర రాజకీయాలు చేయడం జగన్ రెడ్డికి పరిపాటి అయిందని, నాడు కోడి కత్తి డ్రామా, గొడ్డలి వేటు కుట్రలు చేసిన జగన్ రెడ్డి నేడు గులకరాయి దాడి డ్రామా ఆడుతున్నారని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డా. నూకసాని బాలాజీ పత్రికా ప్రకటన ద్వారా విమర్శించారు. ఈ సందర్భంగా నూకసాని బాలాజీ మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్ రెడ్డి ప్రజలకు చెప్పుకోవడానికి ఒక్క మంచి పని లేదు. అనుభవరాహిత్యం, అవినీతి, అక్రమాలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ఐదేళ్లలో ఒక్క పరిశ్రమ తేలేదు. ఒక్క ప్రాజెక్టు పూర్తి చెయ్యలేదు. రాష్ట్ర పురోగతిని సైతం బలి ఇచ్చారు. అరాచకత్వంతో ఆంధ్రప్రదేశ్ ను అగాధంలోకి నెట్టారు. ఇప్పుడు జగన్ రెడ్డి చేపట్టిన ఎన్నికల ప్రచారంలో తీవ్ర ప్రజా వ్యతిరేకత వ్యక్తమవడంతో కొత్త డ్రామాకు తెరలేపారు. గొడ్డలి వేటు, కోడికత్తి డ్రామాలు అయిపోయాయి ఇప్పుడు గులకరాయి దాడి డ్రామాకు జగన్ తెరలేపారు. జగన్ బస్సు యాత్రకు ప్రజాస్పందన కరువయ్యింది. దీనితో గులాకరాయి డ్రామాకు ఒడిగట్టారు. జగన్ రెడ్డి రాజకీయ కుట్రల్ని సానుభూతి డ్రామాల్ని తిప్పి కొట్టక పోతే రాష్ట్ర ప్రజలు మరింత నష్టపోతారుని జగన్ రెడ్డి కుట్రలపై ప్రజా చైతన్యం పెంచి రాష్ట్రాన్ని కాపాడుదామని అని అన్నారు. గతంలో జగన్ రెడ్డి ఆడిన సానుభూతి డ్రామాలను నమ్మి ఓట్లు వేసి జగన్ రెడ్డి చేతిలో మోసపోయిన ఆంధ్ర రాష్ట్ర ప్రజలు నేడు వైసిపి కుట్ర రాజకీయాలను సానుభూతి డ్రామాలను తిప్పి కొట్టి, వైసీపీ పార్టీని ఆంధ్ర రాష్ట్రం నుండి తరిమి కొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని నూకసాని బాలాజీ తెలిపారు.

## సేవ్ ఒంగోలు....బైబై బాలినేని

**ఒంగోలు నుండి బాలినేనిని తరిమేద్దాం,**

**జగన్‌ను గద్దె దించుదాం**

**సైకిల్ గుర్తుకు ఓటేసి టిడిపికి పట్టం కడతాం**

**ఆర్యవైశ్య నేత సుబ్బారావు గుప్తా పిలుపు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ :రాష్ట్రంలో సైకోను గద్దె దించుదాం, ఒంగోలు నుండి బాలినేని తరిమికొడతామని ఆర్యవైశ్య మహా సభ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ ఛైర్మన్ సోమిశెట్టి సుబ్బారావు గుప్తా పిలుపునిచ్చారు. ఒంగోలులో జరిగిన ఓ కార్యక్రమంలో బాలినేనిపై సుబ్బారావు గుప్తా సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో సైకో జగన్ పోవాలి, ఒంగోలులో బాలినేనిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. సేవ్ ఒంగోలు, బైబై బాలినేని అనే నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. టిడిపి గెలుపుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని గుప్తా పిలుపునిచ్చారు.

# డా. బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం

**- జయంతి వేడుకల్లో దామచర్ల, మాగుంట, రియాజ్‌లు ఘన నివాళి -**





ఒంగోలు, మేజర్‌న్యూస్ : బడుగుల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్దన్, ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి అన్నారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డా బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడులకు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి, నగరంలోని హెచ్ఎం వద్ద ఉన్న విగ్రహానికి ఎన్డీయే కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్దన్, ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌లు పూల దండలు వేసి ఘన నివాళు లర్పించారు. ప్రపంచ మేధావి రాజ్యాంగ రచయిత భారతదేశంలో దళిత వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామని, ఆయన స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లి రాబోయే రోజుల్లో అందరం కలిసి సమ సమాజ నిర్మాణం కోసం పోరాడతామని జనార్దన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, దళిత నాయకులు పాల్గొన్నారు.

# కాపులకు అండగా ఉంటా

**ఒంగోలు గెలుపులో భాగస్వాములు కావాలి**

**అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ పిలుపు**





ఒంగోలు, మేజర్‌న్యూస్: కాపులకు అండగా ఉంటా, ఒంగోలు గెలుపులో భాగస్వాములు కావాలని ఎన్డీయే కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్దన్ అన్నారు. ఆదివారం నగరంలోని రాంనగర్ నగర్‌లో ఏర్పాటు చేసిన కాపు సంక్షేమ సంఘం కార్యక్రమానికి దామచర్ల తో పాటు జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, కార్పొరేటర్ మలగా రమేష్, కాపు సంఘ నేతలు పాల్గొన్నారు. దామచర్ల మాట్లాడుతూ ఒంగోలులోని కాపులకు నేను అండగా ఉంటానన్నారు. సైకిల్ గుర్తుకు ఓటేసి ఒంగోలు గెలుపులో భాగస్వాములుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం అధ్యక్షులు కొక్కిరాల సంజీవ్ కుమార్, షేక్ రియాజ్,ఈదర మోహన్, తోటకూర వెంకట్రావు, మూలగా రమేష్ మరియు గద్దె కృష్ణ పాల్గొన్నారు.

# ఏలూరి సమక్షంలో సైకిల్ ఎక్కిన వైకాపా నేతలు

**యద్దనపూడి, పూనూరు సొసైటీ అధ్యక్షులు టిడిపిలో చేరిక**

**వారితో పాటు పలువురు అనుచరులు చేరికలు**

**మార్టూరు మాజీ సర్పంచ్ దేవుని దయ టిడిపిలో చేరిక**

**పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఏలూరి**





యద్దనపూడి, మేజర్‌న్యూస్: యద్దనపూడి మండలం లోని వైసిపి ప్రజాప్రతినిధులు, సీనియర్ నేతలు సైకిల్ ఎక్కారు. తెలుగుదేశంపార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో వైసిపి నేతలు భారీ ఎత్తున తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే ఏలూరికి రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలంతా ముక్తకంఠంతో మద్దతు తెలుపుతున్నారు. దీంతో వైసిపి నేతలు అంతా ఏలూరి వెంట నడిచేం దుకు కదలివస్తున్నారు. ఇప్పటికే చిన్నగంజాం మండల వ్యాప్తంగా అనేక గ్రామాల నుంచి వేలాది మంది కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. తాజాగా యద్దనపూడి మండలానికి చెందిన వైసిపి నేతలు పెద్ద ఎత్తున టిడిపిలో చేరడంతో రెండు మండలాలలో ఎమ్మెల్యే ఏలూరికి అఖండ మెజారిటీ ఖాయమైంది. పూనూరు సొసైటి అధ్యక్షులు పావులూరి శ్రీనివాసరావు, యద్దనపూడి సొసైటి అధ్యక్షుడు చింతపల్లిపాడు చెందిన వైకాపా సీనియర్ నేత గోరంట్లసాంబశివరావు, గన్నవరం ఎంపీటీసీ సభ్యుడు గొట్టిపాటి సతీష్ కుమార్, గన్నవరం వైకాపా సీనియర్ నేతలు నర్రా పాపా రాయుడు, సోమేపల్లి స్వాములు, గడగుట్టూరు శ్రీధర్, నర్రా శ్రీనివాసరావు, చెరుకూరి నాగేశ్వరరావు, చెరుకూరి శ్రీహరిరావు, చెరుకూరి వేణుబాబు, సోమేపల్లి వీరా స్వామి, నర్రం వెంకటేశ్వర్లు మున్నగివారిపాలెం సీనియర్ నేత అనిల్ కుమార్ తదితరులతో పాటు వారి అను చరులు పలువురు నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. యద్దనపూడి వైసీపీకి కోలుకోలేని దెబ్బ తగిలిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అలాగే మార్టూరు మాజీ సర్పంచ్ కిలావత్తు దేవుని దయ పార్టీలో చేరారు. అలాగే వారి అనుచరులు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలో చేరారు.

**పూనూరులో...**

పావులూరి వెంకటేశ్వర్లు, పావులూరి శ్రీనివాసరావు, బట్టు సుబ్బారావు, గంగం వరప్రసాద్, గంగం శేఖర్, బత్తుల సోమశేఖర్, నర్రా అనిల్ బాబు,చెరుకూరి బ్రహ్మానందం, చెరుకూరి కృష్ణమూర్తి.

**కుంకలమర్రులో...**

సయ్యద్ ఉమ్మర్, షేక్ కాలేషా, షేక్ బాజి వలి, షేక్ బాబు, షేక్ హుస్సేన్, షేక్ భూరాన్, సయ్యద్ బాలి సైదా, మర్రిపాలెం సుబ్బారావు, కాకాని వీరాంజనే యులు, బొల్లపల్లి రవి,

**చెరుకూరులో...**

షేక్ ఇమ్రాన్, షేక్ కరిముల్ల, షేక్ ఖాసీం, షేక్ హాజహాన్, షేక్ మంజురుల్లా, షేక్ బుడా, షేక్, సుభాని, బాజి, షేక్ నాగూర్, షేక్ మహబ్బాషా షేక్ పండు.

**మార్టూరులో...**

మొహమ్మద్ అయ్యాజ్, షేక్ రియాజ్, మాబు సుభాని, షేక్ కాలేషా వలి, ముళ్ల అరషాద్, పఠాన్ జాన్ బాషా, షేక్ రబ్బానీ, మొహమ్మద్ అమీర్, షేక్ బాజి వలి షేక్ జమీర్, షేక్ దాలియవలి, పఠాన్ జాకీర్, ముళ్ల మస్తాన్ వలి, ఫియాజ్ ముళ్ల.

**మార్టూరు తండాలో...**

కిలావత్తు చంద్రలాల్, భూక్యా లోకానాయక్, కిలావత్తుచందునాయక్, భూ క్య హనుమ నాయక్, భూఖ్యా సుబ్బారావు నాయక్, మూడవత్తు నాగేశ్వరరావు నాయక్, భూక్య అంజయ్య నాయక్, కిలావత్తు నాగేశ్వరరావు, భూఖ్యా హుస్సేన్ నాయక్, భూఖ్యా రెడ్డి నాయక్, జడవత్తు చక్రియ నాయక్, భూఖ్యా కోటేశ్వరరావు, దేవసోత్ తులసి నాయక్, ముడవత్తు వెంకటేశ్వర్లు, జరబల రేఖ్యా నాయక్‌లు పార్టీలో చేరారు.

# అప్పుడు కోడికత్తి ... ఇప్పుడు రాయి

**- డ్రామాలు కట్టిపెట్టు జగన్**

**- నీ యాక్షన్ ప్రజలకు అర్థమైపోయిందిలే!**

కందుకూరు, మేజర్ న్యూస్ : జగన్ పై రాయి దాడి జరగడం, అది చంద్రబాబు చేయించినట్లు వైసిపి అండ్ నీలిమీడియా ప్రచారం చేయడాన్ని చూసి జనం తెగ నవ్వుకుంటున్నారు అని కందుకూరు టిడిపి, జనసేన బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరు నాగేశ్వరరావు ఒక ప్రకటనలో ఎద్దేవా చేశారు . 2019 ఎన్నికల్లో విశాఖలో కోడి కత్తి డ్రామా ఆడి సానుభూతి పొందావు. వైయస్ వివేకానంద రెడ్డి హత్య, చంద్రబాబు చేయించినట్లుగా సొంత మీడియాలో రాయించి ప్రజలను నమ్మించావు. మరో నెల రోజుల్లో ఎన్నికలు జరగబోతుండగా, ఐప్యాక్ ఐడియాతో ఈసారి రాయితో దాడి కి ప్లాన్ చేశావు. దాన్ని కూడా తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు నాయుడు కు ఆపాదించడం దారుణం అన్నారు. రాత్రి జరిగిన సంఘటనతో నీ యాక్షన్ గురించి ప్రజలకు పూర్తిగా అర్థమైంది. గతంలో నువ్వు నడిపించిన కథలన్నీ ఇలాంటివే అని జనం అర్థం చేసుకున్నారు. ఎన్నికల్లో ఓడిపోతామని ముందే గ్రహించి సరికొత్త నాటకానికి తెరలేపావు. ఇలాంటి డ్రామాలను రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని గుర్తుంచుకో. నీ దోపిడీ, నీ బెదిరింపులు, నీ దుర్మార్గపు పాలన వద్దని ప్రజలు బలంగా కోరుకుంటున్నారు. నెల తర్వాత తట్టా బుట్టా సర్దుకుని తాడేపల్లి ప్యాలెస్ నుంచి జైలుకు వెళ్లడానికి సిద్ధంగా ఉండు జగన్ అని అన్నారు.



## టిడిపిలో 20 కుటుంబాలు చేరిక

దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని ఇండ్ల చెరువు పంచాయతీ పరిధిలోని రాగమక్క పల్లి గ్రామానికి చెందిన 20 వైసీపీ కుటుంబాలు దొనకొండ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వైసీపీని వీడి దర్శి నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి గొట్టేపాటి లక్ష్మి భర్త కడియాల లలిత్ సాగర్ సమక్షంలో టిడిపిలో చేరారు వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేసి దర్శి ఎమ్మెల్యే అభ్యర్థిగా గొట్టపాటి లక్ష్మిని ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాస్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇండ్ల చెరువు గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## గొట్టిపాటి లక్ష్మికి మద్దతు తెల్పిన సాఫ్ట్ వేర్ ఉద్యోగులు

దర్శి, మేజర్‌న్యూస్: ముండ్లమూరు మండలంకు చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగులు దర్శి టిడిపి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మిని కలసి మద్దతు తెలిపారు. పోలవరం గ్రామానికి చెందిన ఉద్యోగులు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని కలసి సంఘీ భావం తెలిపారు. ఆ గ్రామానికి చెందిన కొర్రపాటి బాలకృష్ణ, హైదరాబాద్ నారాయణ కాలేజీ ప్రిన్సిపాల్ పరుచూరి సురేష్ బాబు, గొట్టిపాటి లక్ష్మి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం గొట్టిపాటి లక్ష్మిని ఆమె భర్త లలిత్ సాగర్‌ను పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.



## టిడిపిలో చేరిన 20 వైసీపీ కుటుంబాలు

పొదిలి రూరల్, మేజర్ న్యూస్ : మండలంలోని ఈగలపాడు గ్రామానికి చెందిన 20 వైసీపీ కుటుంబాలు ఆదివారం మార్కాపురం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విగ్నేష్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి



పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికారు. రాను ఎన్నికల్లో కూటమి పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి లను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల ,పట్టణ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# కందుకూరు అభివృద్ధి కోసం కలసిరండి

### హైదరాబాద్ లో వేలాదిమందితో ఆత్మీయ సమ్మేళనం





కందుకూరు మేజర్ న్యూస్ : ఒక నియంత పాలనలో రాష్ట్రం ఎంత నష్టపోయిందో కళ్ళారా చూస్తున్నాం. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేయడమే కాక ఉన్న పరిశ్రమలను వెళ్ళగొట్టారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక ఆంధ్ర రాష్ట్ర ప్రజలు పక్క రాష్ట్రాలకు వెళ్లాల్సిన దుస్థితిని కల్పించారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రాన్ని కాపాడగలిగేది చంద్రబాబు నాయుడు విజనరీ మాత్రమే. మీరంతా రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని బలపరచండి. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములవ్వండి... అని కందుకూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. హైదరాబాద్ లో స్థిరపడ్డ నెల్లూరు పార్లమెంటు పరిధిలోని ఓటర్ల ఆత్మీయ సమ్మేళన సమావేశం టిడిపి కూటమి నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ మియాపూర్ లోని నెరైన్ గార్డెన్స్ లో శనివారం రాత్రి జరిగింది. ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తో పాటు కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు , ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ , ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ఇంకా పలువురు నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ మెట్ట ప్రాంతమైన కందుకూరు నుంచి హైదరాబాద్ కు వలసవచ్చి ఎన్నో కష్టాలు పడుతూ కొన్ని వేలమంది బతుకుతున్నారు. అదే మన ప్రాంతంలో ఉపాధి, ఉద్యోగాలు చేసుకునే అవకాశం ఉండి ఉంటే ఇంత దూరం వచ్చే వాళ్ళు కాదు అన్నారు.



2014 ఎన్నికల తర్వాత చంద్రబాబు రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారు. రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలని ఎన్నో కలలు కన్నారు. కానీ ఒక్క ఛాన్స్ అన్న మాయలో పడి మోసపోయాం. రాజధాని ప్రాంతాన్ని నిర్వీర్యం చేయడంతో వలసలు వెళ్లక తప్పడం లేదు. ఇప్పుడు రాష్ట్ర ప్రజల చూపంతా చంద్రబాబు గారి వైపే ఉంది. ఆయన వస్తే మళ్లీ పరిశ్రమలు వస్తాయని, బిడ్డల భవిష్యత్తు బాగుంటుందని జనం ఆశతో ఎదురుచూస్తున్నారు. అందుకోసం మీరంతా తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉంది అన్నారు. రామాయపట్నం పోర్టు చుట్టుపక్కల వేలాది ఎకరాలను తన అల్లుడికి దోచి పెట్టేందుకు విజయసాయిరెడ్డి ప్లాన్ వేసి, కందుకూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలిసేలా కుట్ర చేశారు. అలాగే వైసిపి ఐదేళ్ల పాలనలో కందుకూరును అభివృద్ధి చేయలేకపోయారు అని నాగేశ్వరావు అన్నారు. హైదరాబాదులో స్థిరపడ్డ కందుకూరు నియోజకవర్గానికి చెందిన వ్యాపారులు, ఉద్యోగులు, ఇంకా వివిధ రంగాలలో ఉన్నవారు ఈ నెల రోజులు బాధ్యత తీసుకొని తమ గ్రామాలలో పార్టీ గెలిచేలా కష్టపడాలని పిలుపునిచారు .ఈ సమావేశంలో కందుకూరు నియోజకవర్గానికి చెందిన వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థులు, భవన నిర్మాణ రంగ కార్మికులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు వేలాదిగా పాల్గొన్నారు. ఇంటూరి నాగేశ్వరరావు గారి నాయకత్వానికి జై కొడుతూ నినాదాలతో హోరెత్తించారు.

## వైసీపీని వీడి 40 కుటుంబాలు బిఎన్ సమక్షంలో టిడిపిలోకి చేరిక

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: 2024 మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా చీమకుర్తి మండలం కెవి అగ్రహారం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శంఖారావం బాబు సూపర్ సిక్స్ కార్యక్రమంలో పాల్గొన్ని ఇంటి ఇంటికి వెళ్లి టీడీపీ మ్యానిపేస్ట్ పథకాల గురించి వివరిస్తూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి మీ విజయ్ కుమార్‌ని ఆశీర్వాదించాలని కోరారు. గ్రామంలో 40 కుటుంబాలు వైసీపీ నుండి సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్. విజయ్ కుమార్ సమక్షంలో టీడీపీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు మన్నం ప్రసాద్, టీడీపీ జనసేన మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, పల్లపు శివ, తాతినేని రాము, కాట్రగడ్డ రమణయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు వనిపెంట శ్రీనివాస రెడ్డి, పుట్టా బ్రహ్మయ్య, వేల్పుల శ్రీనివాసరావు, జ్యోతి, కొనంకి తిరమాల, పల్లపల్లి సుబ్బారావు, అరేతోటి వెంకటేష్, వాడపల్లి కోటయ్య, అరేతోటి అనిల్, జువ్విగుంట రాము, అరేతోటి చిరంజీవి, అరేతోటి ఆంజనేయులు, మామిడి శ్రీనివాస్, అరేతోటి వెంకటేశ్వర్లు, అరేతోటి అంజయ్య, వాడపల్లి రమణయ్య, వాడపల్లి రవి, పల్లపల్లి హనుమంతరావు, తోట్టెంపూడి వెంకటేశ్వర్లు, గౌరబోయిన శ్రీనివాసరావు, పల్లపల్లి కిషోర్, పల్లపల్లి అనేష్, పల్లపల్లి శివ, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.







## అక్రమంగా మద్యం అమ్ముతున్న మహిళ అరెస్ట్



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న జి.రవణమ్మ అనే మహిళను ఎస్ఐ ఏ.బాజిరెడ్డి ఆదివారం అదుపులోకి తీసుకొని ఆమె వద్ద నున్న 12 మద్యం సీసాలను స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## అక్రమ మద్యం పట్టివేత

కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల ప్రభుత్వ మద్యం షాప్ వద్ద అక్రమంగా మద్యం తీసుకొని వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను సెబ్ పోలీసులు అరెస్టు చేశారు. ఆ వ్యక్తుల వద్ద నుండి 119 (180యంయల్) మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ డిఎస్పి దుర్గాప్రసాద్ వెల్లడించారు. వాటి విలువ సుమారు రూ.20వేలు అని తెలిపారు. మద్యం తరలించే వ్యక్తులు జిఆర్వో.నెం. 08204 ప్రభుత్వ మద్యం షాప్‌లో సేల్స్ మెన్‌గా పనిచేస్తున్న నలబుల శేషారావు, నరాల రమణ రెడ్డి అని వారి ఇద్దరిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించామని వెల్లడించారు. అనంతరం మార్కాపురం సెబ్ డీఎస్పీ దుర్గాప్రసాద్ సెబ్ సీఐ బాలకృష్ణ, ఎస్ఐ సత్యనారాయణరావు, సిబ్బందిని అభినందించారు.



## నేడు మండలంలో గొట్టిపాటి లక్ష్మీ ఎన్నికల ప్రచారం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రసిద్ధి చెందిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన గుంటి గంగమ్మ వద్ద నుండి తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కడియాల ఎన్నికల ప్రచార ర్యాలీ మొదలవుతుంది. ఈ కార్యక్రమంలో ఆమె భర్త గొట్టిపాటి లలిత సాగర్, దర్శి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నారపాశెట్టి పాపారావు, దర్శి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ గరికిపాటి వెంకట, ఒంగోల పార్లమెంట్ అభ్యర్థి మాగంటి శ్రీనివాస్ రెడ్డి కోడలు మాగుంట చందన ఇతర ప్రముఖులు పాల్గొంటున్నారు. అని మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బిజెపి పార్టీ అందరూ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా అని అన్నారు.

## అంబేద్కర్ కు నివాళులర్పించిన బాపట్ల రైల్వే స్టేషన్ ఎంప్లాయిస్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జన్మదిన పురస్కరించుకొని రైల్వే స్టేషన్ ఆవరణ లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఏడిఈఎన్ శ్రీనివాసరావు, స్టేషన్ సూపరిండెంట్ కే ఎం మీనా,రామకృష్ణ, రాంబాబు,కిరణ్ కుమార్, నరేష్,శ్యాం సుందర్,రాహుల్, ప్రసాద్,నాగేశ్వరావు, ప్రేమ్ చంద్, రైల్వే సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయంగా జయప్రదం చేశారు.

## బడుగు బలహీనుల అభివృద్ధి తోనే సమాజ అభివృద్ధి : బాపట్ల రవికుమార్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: అంబేద్కర్ జయంతి సందర్భంగా రైల్వే స్టేషన్ వద్దనున్న ఆయన విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన దిశగా నేడు బిసి, మైనార్టీ, దళిత, బహుజనులు అడుగులు వేస్తున్నారని, రానున్న ఎన్నికలలో సరైన నిర్ణయాన్ని ప్రకటిస్తారన్నారు. బడుగు బలహీనుల అభివృద్ధితోనే సమాజ అభివృద్ధి సాధ్యమవు తుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి మారం రవికుమార్, నియోజక వర్గ మహిళ అధ్యక్షరాలు కంకణాల బాలమ్మ, నాయకులు వేల్పుల శ్రీనివాసులు, సాయి తదితరులు పాల్గొన్నారు.

### బాపట్ల జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ...



బాపట్ల కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ హాల్ నందు అంబేద్కర్ జయంతి వేడుకలు బార్ అసోసియేషన్ అధ్యక్షులు విన్నకోట సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. న్యాయవాదుల సంఘం సభ్యులు అందరూ అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో న్యాయవాదులు సి. ప్రేమ్చంద్, కె. రవిబాబు, యాతం సతీష్ రాజా, వై.నరేష్ బాబు, తోట రామాంజ నేయులు, కత్తి నాగలక్ష్మి, జి. శ్రీహరి, కట్ట కొర్నేలియా, డి బెంజి రహీం,బి.నాగ ప్రసాద్, అంగలకుదురు. నటరాజన్, టి హరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ 133వజయంతివేడుకలు



కొల్లూరు,మేజర్‌న్యూస్: కొల్లూరుమండల జువ్వలపాలెం మాల పల్లి తురకపాలెం కొల్లూరు గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలకి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బూరగ సుబ్బారావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బల ఓహీ ఓన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడికొండ వెంకటేశ్వరరావు, అమృతలూరు మండల అధ్యక్షులు దేవరపల్లి అంబేద్కర్ భట్టిప్రోలు మండల అధ్యక్షులు నిజాంపట్నం ఏడుకొండలు బాపట్ల జిల్లా బీసీ సెల్ చైర్మన్ యార్లగడ్డ గోపి భట్టిప్రోలు టౌన్ ప్రెసిడెంట్ ప్రసాద్, సిపిఐ నాయకులు బాలాజీ, బండారు శ్రీనివాస్, సిపిఎం మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# బాబా సాహెబ్ అంబేద్కర్ కి మండల ప్రజలు ఘన నివాళి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రపంచం లోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని వ్రాసి సగర్వంగా అందించిన విశ్వ మానవుడు భారతరత్న బిఆర్ అంబేద్కర్ అని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు సోదరుడు వైసిపి నాయ కుడు హరినాథ్ బాబు తెలియజేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జన్మదిన వేడుకలు మండలంలోని మిరి యాల వారి పాలెం, తోట్ల బారు, హరిజన టవాడ, అమ్ముదాలపల్లి గ్రామస్తుల టతో కలిసిఘనంగా జరుపు కున్నారు. ముందుగా అముదాలపల్లి గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హరినాథ్ బాబు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలే స్ఫూర్తిగా సమగ్ర సమీకృత సమ్మెలత సమతుల్యం పాటించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రపంచంలోనే ఎత్తైన అంబేద్కర్ విగ్రహం ఎంతో ఘనంగా మన రాష్ట్రం నడిబొడ్డున ఆవిష్కరించుకున్న ఘనత వైసిపి పార్టీకి దక్కిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా గడిచిన ఐదు సంవత్సరాలు శ్రమించి పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా అభివృదే ధ్యేయంగా పనిచేశామన్నారు. యువత బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తిని సిద్ధాంతాలను తీసుకుని వాటిని భావితరాలకు అందించిన నాడే బాబాసాహెబ్ అంబేద్కర్ కి నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, మహిళలు బారీ సంఖ్యలో చేరుకుని స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో సొసైటీ ప్రెసిడెంట్ మరక శ్రీనివాసరావు ,బోట్లు అసోసియన్ యూనియన్ ప్రెసిడెంట్ మోపిదేవి శ్రీనివాసరావు, కన్నా శ్రీనివాసరావు, ఎంపీటీసీ నాజర్ ఖాన్, మోపిదేవి శివ నాగరాజు, నాయుడు వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. బోధించు, సమీకరించు, పోరాడు అనే నినాదాలతో నేటి యువత అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ బాపయ్య అన్నారు. మండల కేంద్రమైన నిజాంపట్నం లోని యుటిఎఫ్ కార్యాలయంలో యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాపయ్య మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, త్యాగశీలి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. చిన్నతనంలో ఎన్నో అవమానాలు అసమతలు అంటరానితనానికి గురై దేశ ప్రజలందరి మన్ననాలు పొందిన త్యాగశీలి అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నిజాంపట్నం మండల శాఖ సహాయ అధ్యక్షులు అబ్దుల్ మాలిక్, యుటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ డి. హరిబాబు, ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా అధ్యక్షులు శివ శంకర్ సుబ్రహ్మణ్యం, పాత్రికేయుడు జి సాల్మన్ రాజు, సుబ్రహ్మణ్యం, వాసు, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని కూచినపూడి, కొత్తపాలెం, అడవుల దీవి, తదితర గ్రామాలలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని నాయకులు గ్రామ ప్రజలు ఘనంగా జరుపుకుని నివాళులర్పించి శుభాకాంక్షలు తెలిపారు.

## నేటి యువత రోల్ మోడల్ గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్: డా. ఎల్. ఏడుకొండలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల బాపట్లలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది, విద్యార్థులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి కళాశాల అసోసియేట్ డీన్ డా. ఎల్. ఏడుకొండలు అధ్యక్షత వహించి డాక్టర్ బీ. ఆర్ అంబేద్కర్ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించి ఆయన్ని తమ రోల్ మోడల్ గా ఎంచుకొని గొప్ప భావిభారత పౌరులుగా ఎదగా లని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జీవిత చరిత్ర పై, ఎస్ సి ఎస్ టి సెల్ ఇన్చార్జి డాక్టర్ విమల, వ్యాస రచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమ తులు అంద జేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు అంబేద్కర్ ఘన కీర్తిని కొనియాడారు. కార్యక్రమంలో డాక్టర్ సోమేశ్వరరావు, డాక్టర్ బ్లేస్సి సాగర్, బోధనేతర సిబ్బంది, టైం స్కేల్, పొరుగు సేవల, ఒప్పంద సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజ హిత భావాల ప్రచార సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: రాజ్యాంగ నిర్మాతగా అన్ని వర్గాలకు న్యాయం చేయటం ద్వారా డా.బి.ఆర్ అంబేద్కర్ సమ సమాజ స్థాపకుడుగా నిలచారని సత్యశోధన సమాజ హిత భావాల ప్రచార సంస్థ అధ్యక్షులు తమలపాకుల భాస్కరరావు కొనియాడారు. ఆదివారం అంబేద్కర్ 133 వ జయంతిని పురస్కరించుకొని యన్.జి.ఓ హొమ్, బాపట్ల ఆవరణలో ఆయన సంస్థ సభ్యులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ఉన్నతమైన రాజ్యాంగాన్ని నిర్మించటం కోసం అంబేద్కర్ వివిధ దేశాలను సందర్శిస్తూ, దాని కోసం అధ్యయనం చేస్తూ తన శక్తినంతా ధార పోశారు. ఆయన ముందు చూపు వల్లే నేడు భారతదేశం ప్రపంచ దేశాల ముందు అజేయశక్తిగా నిలబడింది అని చెప్పారు. సంస్థ ప్రధాన కార్యదర్శి రౌతు వేణుగోపాల్ మాట్లాడుతూ అంబేద్కర్ ను ఒక రిజర్వేషన్ల కోణంలోనే చూడటం సరికాదు.ఆయన దార్శినికత వల్లే నేడు భారతదేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా వెలుగొందుతోంది. బలమైన రాజ్యాంగం లేని దేశాలు కాల క్రమంలో పతనమౌతాయని మన పొరుగు దేశాలు చెబుతున్నాయి. సామాజిక, రాజకీయ, ఆర్థిక స్థితిగతులపై ఆయన వెలుబుచ్చిన భావాలను అధ్యయనం చేయటం ఈనాటి కాలానికి ఎంతో అవసరం అని చెప్పారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు అరిగెల వెంకటేశ్వరరావు (పి.వి), శెట్టి సురేష్, ఏనుగుల సురేష్, గుంటూరు జాన్ సురేష్, కుమార్ కట్టా ఆనంద్, బి.వి రెడ్డి జండా కృష్ణ. జంపాని శ్రీను,మద్దిబోయి సుధాకర్, జాన్, కామరాజుగడ్డ శ్రీనివాసరావు, కొల్లిపర దుర్గ పాల్గొన్నారు.

# ప్రపంచమేధావి భారతరత్న బి.ఆర్.అంబేద్కర్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన దేశానికి దిశానిర్దేశం చేయడానికి అనతికాలంలోనే భారత రాజ్యాంగాన్ని నిర్మించిన మహనీయుడు ప్రపంచ మేధావి,బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని జిల్లా వైయస్ఆర్ టియుసి అధ్యక్షుడు మేకల చినతిరపతయ్య యాదవ్,పలువురు నాయ ఓకులు అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి వేడుకలను స్థానిక మండల వైసిపి కార్యాలయంలో మేకల బాలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాల వారికి ప్రాతినిధ్యం కల్పిస్తూ చట్టసభల్లో రిజర్వేషన్లు అదేవిధంగా దేశాభివృద్ధికి తీసుకోవలసిన చర్యలు వసతులు గురించి ప్రపంచంలో పలుదేశాలు తిరిగి మేధావుల నుండి సమాచారం సేకరించి భారత రాజ్యాంగం నిర్మించి ప్రపంచస్థాయి మేధావుల ప్రశంసలు అందుకున్న మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని ఆయన దేశానికి అందించిన సేవలను స్మరించుకుని ఆయన చూపించిన సన్మార్గంలో పయనించి దేశాభివృద్ధికి ప్రతిఒక్కరు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, మండల జెసియస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, జిల్లా వైయస్సార్టియుసి అధ్యక్షుడు మేకల చినతిరపతయ్య యాదవ్, యూత్ అధ్యక్షుడు బి.రమణయ్య, ఎంపిటిసి మన్నేపల్లి వి.పెద్దన్న, పులిమి ఆదినారాయణ, హ్యూమన్ రైట్స్ డాక్టర్ షేక్ గౌస్ బాషా, సర్పంచులు వై.సుబ్బయ్య, డి.వెంగళరావు, నాయకులు బోయినజానీ, వాడా లక్ష్మిరెడ్డి, సంగిశెట్టి వాసు, ఎ.రామసుబ్బయ్య, పెరుగు రమేష్, నారాయణ, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: టిడిపి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఎమ్మార్పీఎస్ నాయకులు జెపి రాజ్ మాదిగ, వెలిగండ్ల మండల అధ్యక్షుడు గూడూరు శేఖర్ మాదిగ, టిడిపి మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు ఇంద్ర భూపాల్ రెడ్డి, శ్రేష్ట ఫౌండేషన్ అధినేత తగరం ఇమ్మానుయేలు, మినుగా కాశయ్య, మండల మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎంఆర్పిఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సత్కరించడం జరిగినది. అనంతరం ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు ఒక మార్గదర్శిగా ఈరోజు నిలిచినాడు అంటే ఆయన శ్రమ ఎంతో దాగి ఉందని ఆయన భారత రాజ్యాంగం రాయబట్టే ఈరోజు అవకాశాలన్నీ అందిపుచ్చుకుంటున్నామని ఆయనను స్మరించుకోవటం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఈ 133వ జయంతి వేడుకలకు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి రావడం చాలా సంతోషకరంగా ఉందని ఇంత ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించటానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి మందకృష్ణ మాదిగ తరపున ఉద్యమాభి వందనాలు తెలియజేసుకు ంటున్నా ఓమని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి యద్దనపూడి సల్మాన్ రాజ్, బీసీ సెల్ అధ్యక్షులు కసునూరి మౌలాలి, కొండు భాస్కర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన వెంకటయ్య, సర్పంచ్ బబ్బా రమణారెడ్డి, పిన్నిగ బాలకోట య్య, మండల మైనార్టీ అధ్యక్షుడు మజ్జహర్, కారంపూడి వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

## బెల్లంకొండను మద్దతు కోరిన మాగుంట

పొదిలి, మేజర్ న్యూస్: ఒంగోలు టిడిపి పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆదివారం ఒంగోలు నుండి కనిగిరి ఎన్నికల పర్యటననిమిత్తం వెళ్తూ మార్గ మధ్యంలో పొదిలి బెల్లంకొండ నగర్ లోని





ఆస్థ ప్యాలస్ లో బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, జిల్లా బి.జే.పి అధికార ప్రతినిధి శ్రీమతి బెల్లంకొండ విజయలక్ష్మి , మద్దుల శ్రీనివాసులును కలిసి రానున్న పార్లమెంట్ ,అసెంబ్లీ ఎన్నికలలో ఎన్డీఏ కూటమికి మద్దతు ఇవ్వాలని కోరారు, ఈ సందర్భంగా బెల్లంకొండ విజయలక్ష్మి శ్రీనివాస్ లు మాగుంట శ్రీనివాస్ రెడ్డికి స్వాగతం పలికి పూలమాలవేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కల్లూరి రవికుమార్ రెడ్డి, నారపుశెట్టి నాయుడు ,కల్లూరి విజయభాస్కర్ రెడ్డి , తోట శ్రీనివాసులు ,నేలటూరి దిబ్బారెడ్డి , జవాజి నరసింహారావు, జవ్వాజి వెంకటేశ్వర్లు ,మద్దుల నరసింహారావు, పుట్టా వెంకటేశ్వర్లు, భార్గవ నాయుడు, మద్దుల లక్ష్మీ కుమారి, ఝాన్సీ ప్రియా నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి:కొండారెడ్డి

దర్శి, మేజర్‌న్యూస్: దేశం, రాష్ట్రం కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి చెందుతాయని దర్శి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పుట్లూరి కొండారెడ్డి అన్నారు. సాయి నగర్‌లోని ఇంటింటికి వెళ్లి ఇందిరమ్మ అభయ హస్తాము పాంప్లెట్లను కరపత్రాలను పంచుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు సమస్యలు తెలుసుకుంటూ వారికి అభయా



హస్తం ఇస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించమని స్థానిక నాయకునిగా ఒక రైతు బిడ్డగా ఒకసారి ఎమ్మెల్యేగా గెలిపించమని వాళ్ళని ప్రాదేశిస్తూ ప్రతి ఇంటి గడప గడప తిరిగి ఓట్లు వేయాలని ప్రజలను కోరారు.

## అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలి

పొదిలి ,మేజర్ న్యూస్: రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని అన్న కృష్ణ చైతన్య కోరారు. అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా స్థానిక ఏబీఎన్ పాఠశాల ఆవర ణలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పిం చారు.



కార్యక్రమం లో వైకాపా మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్ బేగం, జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, గూడూరి వినోద్, మాజీ ఎంపిటిసి దోర్నాల చిన్న నారాయణరెడ్డి, మాజీ వార్డు సభ్యులు షేక్ చోటా ఖాసీం, మందలపు శ్రీనివాసరెడ్డి, మండల మహిళా నాయకురాలు దోర్నాల వరలక్ష్మమ్మ, షేక్ గౌస్ బాషా, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వేల్పుల సురేష్, డేవిడ్ ,వేల్పుల ఎలీషా బాబు, జి ఆంటోనీ, టి నాని ,బండి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సానుభూతి కోసం జగన్మోహన్ రెడ్డి మరో కోడి కత్తి డ్రామా

**- రాయితో గాయం అంటూ కొత్త నాటకం**

**- సీఎం భద్రత వలయాన్ని ఛేదించి రాయి ఎలా తగులుతుంది**

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ సానుభూతి కోసం మరో కోడి కత్తి డ్రామా ఆడుతున్నాడని, రాయితో గాయం అంటు మరో కొత్త నాటకనికి తెర లేపడాని దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి అన్నారు. ఇది కేవలం ముఖ్యమంత్రికే ఎందుకు దెబ్బ తగులుతుంది చుట్టూ ఉన్నవాళ్లకు దెబ్బలు తగలవాదీనిపై ఉన్నత పోలీస్ అధికారులు బాధ్యత వహించాలి. పోలీస్ అధికారుల వైఫల్యంగా చెప్పవచ్చు. వెంటనే దీనిపై



సమగ్ర విచారణ జరపాలి సానుభూతి కోసం సొంత మనుషులతో రాయి దాడి డ్రామాగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై ఎలక్షన్ కమిషన్ జోక్యం చేసుకొని దాడికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని గొట్టిపాటి లక్ష్మి డిమాండ్ చేశారు.

# ఈసారి గెలిపించకుంటే రాజకీయాలు మానుకుంటా : ఉగ్ర

**- వైసీపి లాంటి చెత్త పార్టీని ఎప్పుడూ చూడలేదు ..ఎంపి మాగుంట**

కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని టీడీపి ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి అన్నారు. కనిగిరి మండలం గురవాజిపేటలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సంధర్భంగా స్థానిక అమరావతి గ్రౌండులో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం టీడీపి బిజేపి, జనసేన పార్టీల నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. బల్లిపల్లి అడ్డ రోడ్డు నుండి గురవాజిపేట వరకు బైకు ర్యాలీ నిర్వహించారు. గ్రామ గ్రామాన ఎంపీ మాగుంట, టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి ప్రజలు ఘన స్వగతం పలికారు.







గురవాజిపేటలో భారీ గజ మాలతో టీడీపి శ్రేణులు స్వగతం పలికారు. ఈ సంధర్భంగా ఎంపీ మాగుంట మాట్లాడుతూ వైసీపి లాంటి చెత్త పార్టీని ఎన్నడూ చూడలేదన్నారు. గత టీడీపి పాలన, ప్రస్తుత వైసీపి పాలనను బేరీజు వేసుకోవాలన్నారు. 5 ఏళ్ల వైసీపి పాలనలో అభివృద్ధి ఏమి జరగలేదన్నారు .రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో ఉందన్నారు .కనిగిరి నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న ట్రిపుల్ ఐటీ ,నిమ్జ్ ,వెలిగొండ ప్రాజెక్టు, రైల్వే లైను, ఇంటింటికి కుళాయి వంటి సమస్యలు పరిష్కారం కావాలంటే తాను ఎంపీగా, ఉగ్ర నరసింహారెడ్డి ఎమ్మెల్యేగా గెలవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. నడికుడి రైల్వే లైను నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన 50 శాతం వాటా ఇవ్వలేదని ఈ ప్రాంత పరిస్థితి గురించి ప్రధాని మోడీ దృష్టికి తీసుకెళ్లగా కేంద్రమే 100 శాతం నిధులు కేటాయించినట్లు తెలిపారు. ప్రస్తుతం దర్శి వరకు రైల్వే నిర్మాణం పూర్తీ అయ్యిందని టీడీపి అధికారంలోకి రాగానే రైల్వే లైను నిర్మాణం పూర్తీ చేయిస్తామని చెప్పారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మార్కాపురం జిల్లా కేంద్రంగా ,వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తీ చేస్తామని మార్కాపురం సభలో చంద్రబాబు చెప్పినట్లు వివరించారు. తన కుమారుడు రాఘవరెడ్డిని ఎంపీగా పోటీ చేయించాలని తమ కుటుంబం నిర్ణయించుకుందని ఎన్డీయే కూటమి సీనియర్లు కావాలని సూచించడంతో తాను ఎంపీగా పోటీ చేస్తున్నానని తెలిపారు. ఎన్డీఏ కూటమి కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని చెప్పారు. జనసేన, టీడీపి, బిజేపి నాయకులు సమిష్టిగా పనిచేసి ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ గురవాజిపేటకు తారు రోడ్డు వేయించానని, అలాగే విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజనలో గురవాజిపేటను మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు ఎంపీ మాగుంట సహకారంతో కృషి చేస్తానని చెప్పారు. కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఏ బూత్‌లలో పార్టీకి మెజార్టీ వస్తుందో అక్కడ ఎంపీ, ఎమ్మెల్యే నిధులు మంజూరుకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. 2014, 2019 రెండు సార్లు ఎమ్మెల్యే గా పోటీ చేసి ఓడి పోయానని ఈసారి తనను గెలిపించకపోతే రాజకీయాల నుండి వైదొలిగి పోతానని చెప్పారు .మీకు ఎప్పుడూ అందుబాటులో ఉండే తనను ఆదరించి ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు కొండిశెట్టి రమణయ్య, ఇండ్ల సత్యం, జనసేన నాయకులు వి.నాగరాజు, జానపాటి రాజ్ కుమార్, టీడీపి మండల పార్టీ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, పిచ్చాల శ్రీనివాసులు రెడ్డి, బి.వెంగయ్య, పువ్వాడి వెంకటేశ్వర్లు, వేమూరి రామయ్య, ఎమ్.వెంకటరెడ్డి, ఎస్.తిరుపతిరెడ్డి, నాయకులు రాచమళ్ళ శ్రీనివాసులురెడ్డి, బేరి పుల్లారెడ్డి, ఎమ్ చెంచిరెడ్డి, ఎన్.తిరుపతిరావు, పోతు కొండారెడ్డి, కేటీఆర్, నాగిరెడ్డి, లక్ష్మిరెడ్డి, మన్నెపల్లి శ్రీనివాసులు, బాబ్బూరి రమేష్, బత్తుల రమణయ్య, ఎన్.మాలకొండయ్య, చింతలపూడి తిరుపాలు, గోనా ప్రతాప్, కోటపాటి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

టంగుటూరు, మేజర్‌న్యూస్: 133 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సింగరాయకొండ మండలం, జరుగుమల్లి మండలం, టంగుటూరు మండలంలో సుమారు 15 అంబేద్కర్ విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఇప్పుడున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి సొంత ఎజెండాతో పాలన సాగిస్తూ బడుగు బలహీన వర్గాలను వారి భవిష్యత్తును గాలికి వదిలేసారని దుయ్యబట్టారు. రాబోవు రోజుల్లో కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అనూహ్య విజయం సాధించబోతుందని కాంగ్రెస్ కు ఓట్లు వేయడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రంలోని



అగ్ర నాయకత్వం కేంద్రంలోని అగ్ర నాయకత్వం త్వరలో కొండేపిలో పర్యటించబోతున్నారని ఆ పర్యటన మొత్తం విజయవంతం చేయాలని కొండేపి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎస్.కె.రసూల్, కొండేపి డాక్టర్ సెల్ ఇంచార్జ్ డాక్టర్ శ్రీపతి సురేష్, డాక్టర్ నాగరాజు, యువజన కాంగ్రెస్ నాయకులు బుజ్జి,సునీత్,జరుగుమల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

## నమ్మకానికి అందలం కోటపాటి జనార్ధన్

**- టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా కోటపాటి జనార్ధన్ నియామకం**

**- టిడిపి శ్రేయస్సు కోసం అనునిత్యం శ్రమించిన నేత**

**- అమ్మ విశాలక్షమ్మ జిల్లా, రాష్ట్రస్థాయిలో సర్పంచిగా గుర్తింపు**

**- కోటపాటి జనార్ధన్ రావు టిడిపి పట్ల చూపిన విదేయత ఆయనకు రాష్ట్రస్థాయి పదవి**

**- కోటపాటి జనార్ధన్ కు అభినందనలు తెలిపిన ఉగ్ర, పువ్వాడి, ఏలూరి, యారవ**

పామూరు, మేజర్ న్యూస్ : పామూరు మండలంలోని బొట్లగూడూరు గ్రామానికి చెందిన కోటపాటి జనార్ధన రావు అంచెలంచెలుగా ఎదిగి ఓ పారిశ్రామిక వేత్త గా స్థిరపడి తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలను అందిస్తున్న సేవలను గుర్తించిన టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు టిడిపి రాష్ట్ర కార్యవర్గంలో కోటపాటి జనార్ధనరావుకు టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక య్యారు. తెలుగుదేశం పార్టీలో క్షేత్రస్థాయిలో అంకితభావంతో పనిచేస్తూ పార్టీ పట్ల విధేయత కనపరుస్తూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాటను ధిక్కరించకుండా ఆయన నోటి నుంచి వచ్చే ఆదేశాలను పాటిస్తూ ఆయన నాయకత్వానికి విధేయత చూపించిన వారందరికీ ఏదో ఒక రూపంలో గుర్తింపు లభిస్తుంది అందులో భాగంగానే బొట్లగూడూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచి కోటపాటి విశాలక్షమ్మ తనయుడు కోటపాటి జనార్ధన రావు కు టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన తల్లి సర్పంచిగా జిల్లా, రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. అదే స్థానంలో ఆమె తనయుడు కోటపాటి జనార్ధనరావు తెలుగుదేశం పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి టిడిపి రాష్ట్ర నాయకత్వం రాష్ట్ర కార్యదర్శిగా నియామక పత్రం అందజేశారు. కోటపాటి జనార్దన రావుకు రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం పట్ల తెలుగుదేశం పార్టీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అభినందనలు తెలిపారు



**కోటపాటి జనార్ధనరావుకు అభినందనలు**

మండలంలోని బొట్లగూడూరు గ్రామానికి చెందిన కోటపాటి జనార్ధన రావు టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక కావడం పట్ల టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, తెలుగు రైతు ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు, టిడిపి యువ నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త యారవ శ్రీనివాసులు, ఐటీడీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ మార్నేని రామకృష్ణ, నేటి దినపత్రిక సూర్య రిపోర్టర్ ఉప్పుగండ్ల రమేష్, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, పువ్వాడి రామారావు, వాడి రామకృష్ణ, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగళూరు), అడుసుమల్లి నరసింహులు, గుర్రాల నాగేశ్వరరావు, షేక్. గౌస్ బాషా, మన్నం రమణయ్య, కోటపాటి రాజా తదితరులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఆదివారం వెలిగండ్ల మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లే దారిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ప్రకాశం జిల్లా జడ్పిటిసిల సంఘం అధ్యక్షుడు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుంటగ తిరపతి రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప రాజ్యాంగ సృష్టికర్త అని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ ముఖ్య నాయకులు మాజీ జెడ్పిటిసి రామన తిరుపతి రెడ్డి, వెలిగండ్ల మండల వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, వై.నాగూర్ యాదవ్, ఎలికా నారాయణ, ఎలికా రమణయ్య, కుప్పనబోయిన వెంకట్రామయ్య మండల సచివాలయ కన్వీనర్ పోలా సుబ్రహ్మణ్యం, గంజి రవీంద్ర రెడ్డి, గజ్జల నాగిరెడ్డి, గజ్జల నాగేశ్వరరావు, మండల వైసీపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొని అంబేద్కర్‌కి నివాళులర్పించారు.

## దద్దాల గెలుపు కృషి చేయండి - గుంతక



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రకాశం జిల్లా జడ్పిటిసిల సంఘం అధ్యక్షుడు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి వెలిగండ్ల మండల ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా మండలంలోని మోటుపల్లి వైసిపి కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆదివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్నారు. కనిగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే డాక్టర్ దద్దాల నారాయణ యాదవును రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలన్నారు. వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ గెలుపు కోసం జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి వెలిగండ్ల మండలంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ముఖ్య నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



రేపల్లె మేజర్‌న్యూస్: ప్రపంచం మొత్తం అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ ఆయన స్ఫూర్తి సిగ్నంగా విగ్రహాలు ఏర్పాటు చేసి జయంతి వర్ధంతి వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారని వైయస్సార్ పార్టీ పట్టణ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి అన్నారు ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతులు పుష్కరించుకుని స్థానిక వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి అనంతరం ఆయన చిత్రపటానికి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా గడ్డం మాట్లాడుతూ ప్రతి ఒక్కరం అంబేద్కర్ నడిచిన మార్గంలో నడవడం వల్ల మేధాశక్తి పెరుగుతుందని తద్వారా గ్రామాలు పట్టణాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ కట్టమంగ,వైస్ చైర్మన్ లు గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్,తూనుగుంట్ల కాశీ విశ్వనాధ గుప్తా, ఛందోలు దేవదాస్, కౌన్సిలర్ కోషన్స్ సభ్యులు వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ భీంరావు అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఆదివారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు అధ్వర్యంలో టిడిపి ఎస్సీసెల్ నాయకత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కేక్ కటింగ్ చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశానికి అవసరమైన మౌళికవసతుల కల్పన ప్రజల జీవనహక్కులు సమాజంఅభివృద్ధికి చేపట్టవలసిన అంశాలపై ప్రపంచంలో పలుదేశాలు తిరిగి భారత రాజ్యాంగాన్ని రచించి నిర్మించిన మహనీయులు అంబేద్కర్ అని అంతేకాకుండా దేశంలో అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించి ప్రపంచ మేధావుల ప్రశంసలు అందుకున్న వ్యక్తి అంబేద్కర్ అని ఆయన రచించిన రాజ్యాంగం స్ఫూర్తితో నేడు భారతదేశం అన్నిరంగాల్లో అభివృద్ధి చెంది ప్రపంచదేశాలకు ఆదర్శంగా నిలిచి ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నట్లు ప్రతిఒక్కరు అంబేద్కర్ మార్గదర్శకాలు పాటించి సమాజాభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, మండల తెలుగురైతు అధ్యక్షుడు తులాబందుల చినగురవయ్య, క్లస్టర్ ఇంచార్జి యన్.సి.మాలకొం డయ్య, మండల తెలుగుయువత అధ్యక్షుడు బత్తుల రమణయ్య(సర్పంచ్), స్థానిక సర్పంచ్ శ్రీరాంపద్మావతి, ఉపసర్పంచ్ పి.నరసయ్య, పాలకొల్లు వెంకటేశరరెడ్డి, బొబ్బూరి రమేష్, టిడిపి ఎస్సీసెల్ రాష్ట్రకార్యదర్శి దాసరి మల్లికార్జున, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కె.యేసు రత్నం, మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకట సత్యం, మండల జనసేన అధ్యక్షుడు జానపా టిరాజా నాయకులు కామనబోయిన వెంకటస్వామి(సర్పంచ్) జె.లక్ష్మీదేవి, బోయినరాయుడు, బత్తుల వెంకటాద్రి, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, బి.వెంకటరామయ్య, రామ కృష్ణంరాజు,షేక్ నాయబ్ రసూల్, శ్రీనివాసరాజు, ఖాజా రెడ్డి, వి.సుబ్బారాయుడు, పలువురు టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబెడ్కర్ జన్మదిన వేడుకలు



రేపల్లె, మేజర్‌న్యూస్: అంబెడ్కర్ జీవితం ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేసన వెంకట గోపాలరావు అన్నారు ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పుష్కరించుకుని బార్ అసోసియేషన్ సమావేశ మందిరంలో అంబెడ్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేసన ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ పేద ,బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు మరువరానివని , అంబేద్కర్ పేద ప్రజల అభ్యున్నతికి తన జీవితాన్ని సైతం దార పోసాడని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పలురు న్యాయవాదులు అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలోబార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పమిడిపాముల భూషణం సీనియర్ న్యాయవాదులు దారం సాంబశివరావు, గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్, కార్యవర్గ సభ్యులు ఆళ్ల సూరిబాబు, రామారావు సీనియర్ న్యాయవాదులు కొలుసు రామారావు, మునిపల్లి సుబ్బయ్య, విజయ కుమారి పలువురు ప్రజా సంఘాల నాయకులు , మానవతావాదులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ అందరివాడు: భూషణ్ కుమార్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాలకి చెందిన వాడు అని రేపల్లె కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కురేటి భూషణ్ కుమార్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక ఐలాండ్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శుభాకాంక్షలు బడుగు బలహీన వర్గాలకే కాకుండా పేదల ప్రతి ఒక్కరికి రాజ్యాంగ ఫలాలు అందించాలని ఉద్దేశంతో రాజ్యాంగ నిర్మించారు. ఆ మహానుభావుడు అందించిన మనకు ఇచ్చిన ఆయుధం ఓటు హక్కు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కూడా ఓటు హక్కు అనే ఆయుధాన్ని వినియోగించుకుని మనకు మంచి చేసే వ్యక్తిని ఎన్నుకునే హక్కు మనకి కల్పించారు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మండే సురేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అబ్రహం, జిల్లా కార్యదర్శి పేరికల మురళి, ఎస్సీ సెల్ అధ్యక్షులు సువర్ణ రాజు, జూటూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో 6వ రోజు వసంత నవరాత్రి పూజలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్:ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన భట్టిప్రోలులోనున్న శుక్ర వారోత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో తొమ్మిది రోజులు శ్రీరామ మరియు శ్రీలలిత సహస్రనామ పారాయణ కార్యక్రమం, వసంత నవరాత్రి పూజలు నిర్వహిస్తున్నట్లు ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణ కుమారి తెలిపారు.ఆరవ రోజైన ఆదివారం కోట మురళీకృష్ణ-లలిత దంపతుల గృహంలో పూజా కార్యక్రమం నిర్వహించారు.ఆదిపరాశక్తి సమస్త జగత్తుకి ఆధారభూతమైన తల్లిఅని,అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని అరుణ కుమారి పేర్కొన్నారు ఋతువులలో వసంత రుతువు చాలా విశేషమైనదని,కృష్ణ పరమాత్మ తనకి ప్రీతికరమైన రుతువు అని గీతలో తెలియజేశారన్నారు. శ్రీరామచంద్రమూర్తిని ఈ వసంత నవరాత్రులు తొమ్మిది రోజులు కూడా విశేషమైన పూజలు మరియు ఆధ్యాత్మిక ఉపన్యాసాలు అనేక ప్రదేశాల్లో మానవాళికి అందించడానికి రామాయణం గురించి తెలియజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కోట హారిక, ఆదిలక్ష్మి,తూనుగుంట్ల కన్యాకుమారి,యెండూరి సూర్యప్రభ, హేమలత,తూనుగుంట్ల శ్రీవాణి దర్శిశశి,పాలకుర్తి నిర్మల పలువురు మహిళా మాతలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారని.అరుణకుమారి తెలిపారు.

## జగన్ అభిమాని టీడీపీలో చేరిక



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామానికి చెందిన ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు జగన్ అభిమాని పాదర్తి సురేశ్ దర్శి నియోజకవర్గం కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మీ సమక్షంలో తెలుగు దేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో ఆర్యవైశ్య నాయకులను కలిసి కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మీకి సహకారం అందిస్తామని ఆయన అన్నారు.

## వేమూరులో 133 కేజీల కేక్ కటింగ్



వేమూరు( భట్టిప్రోలు)మేజర్ న్యూస్: భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మండల గ్రామాల్లోఅంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిఘన నివాళులు అర్పించారు, వేమూరు మెయిన్ రోడ్ లో గంగా వాటర్ ప్లాంట్ యాజమాన్యం అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా 133 కిలోల భారీ కేకును కట్ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మాల మహానాడు ప్రధాన కార్యదర్శి బుస్సా నాగరాజు, పాముల అనీల్ లు భారతదేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు.అదేవిధంగా వేమూరు లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, అంబేద్కర్ యూత్ సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు.జంపని, వరాహాపురం,చావలి,పెరవలి, కోడిపర్రు, చంపాడు,కుచ్చళ్ళపాడు, చదల వాడ,అబ్బనగూడవల్లి తదితర గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

మార్టూరు, మేజర్‌న్యూస్: మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలనేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్టూరు గ్రామ సర్పంచ్ సునీత బాయి, రాజా నాయక్, మండల ఎంపీపీ భుక్యా శాంతి బాయ్, బాబు నాయక్, మండల ఎస్టీసెల్ అధ్యక్షులు మోషే నాయక్, అటూరి సుకుంద రావు, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ రాష్ట్ర ముస్లిం మైనార్టీ కార్యదర్శి గడ్డం మస్తాన్వలి, మండల కన్వీనర్ పటాన్ కాలేశావళి, షేక్ మహమ్మద్ రషీద్, సులేమాన్, మార్టూరు ఉప సర్పంచ్ కాకోలు రామారావు, ఉప్పలపాటి అనిల్ పాల్గొన్నారు.






# బడుగుల ఆశాజ్యోతి డా. బీఆర్ అంబేద్కర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఒంగోలులో ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత విగ్రహాలకు పూల దండలు వేసి ఘన నివాళులర్పించారు. ప్రతీ ఒక్కరూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతీ ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు.

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో....**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమాన్ని ఒంగోలులోనిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ఈదా సుధాకర రెడ్డి, ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బిఆర్ గౌస్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ ఎస్సీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జునరావు, పిసిసి సభ్యులు షేక్ రసూల్, జిల్లా నాయకులు ఉంగరాల శ్రీనివాసరావు, పటాన్ కరిముల్లా ఖాన్, షేక్ అబ్దుల్ రావుఫ్, దాసరి రవి, సుదర్శి రవి, నల్లమోతు సురేష్, యువజన కాంగ్రెస్ నాయకులు సుభాని, కిషోర్ గిద్యోన్, తదితరులు పాల్గొన్నారు.

**ఒంగోలు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో....**

ఒంగోలు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 133 వ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ కోర్టు, 8వ అదనపుజిల్లా న్యాయమూర్తి అమ్మన్న రాజా మాట్లాడుతూ విద్యతోనే మనిషి ఉన్నతస్థాయికి చేరుకోవచ్చనని పేర్కొన్నారు. 1వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఆర్.శివకుమార్, రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి, ఎంఏ సోమశేఖర్ లకు వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

**సివీఎన్ రీడింగ్ రూంలో....**

నగరంలోని సివియన్ రీడింగ్ రూమ్ ఆవరణలో ఆదివారం సాయంత్రం శ్రీ నాగినేని నరసింహారావు మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత డా. అంబేద్కర్ చిత్ర పటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో సంస్థ అధ్యక్ష,కార్యదర్శులు మిడసల మల్లిఖార్జునరావు, కనమాల రాఘవులు, శ్రీకృష్ణదేవ రాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు, లలితకళ అకాడమీ అధ్యక్షులు సంతవేలూరి కోటేశ్వర రావు, మెడబలిమి సాంబశివ రావు, యు.వి.రత్నం, కొప్పోలు వెంకటేశ్వర్లు ,ఐనంపూడి నరసింహారావు,రాయపాటి ఆశీర్వాదం, దామవరపు మునలయ్య, అంగలకుర్తి ప్రసాద్, నున్నా ఆంజనేయులు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

**మాల మహానాడు ఆధ్వర్యంలో....**

ఒంగోలు నగరంలో మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య అధ్యక్షతన జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ సుమిత్ సునీల్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల వెంకటరావు, రాష్ట్ర సెక్రటరీ లింగంగుంట కార్తీక్ మేడికొండ లక్ష్మీనారాయణ, పాలేటి బాబురావు, మాలమహానాడు కార్యకర్తలు పాల్గొన్నారు.

**జీజీహెచ్‌లో....**

డా అంబేడ్కర్ 133 జయంతి వేడుకలు పురస్కరించుకొని ఆదివారం ఉదయం జిజిహెచ్‌లో అంబేద్కర్ కు ఘణంగా నివాళి అర్పించారు. ఈ కార్యమ్రంలో కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డా సుధాకర్‌బాబు, అసిస్టెంట్ పొ. డా తిరుమలరావు, డా రిచర్డ్స్, జిజి హెచ్ వైద్య కళాశాల అంబేద్కర్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యవర్గ సభ్యులు, సిబ్బంది, విద్యార్థుల సమక్షంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా పలువురు అంబేద్కర్ ఘనతిని కొనియాడారు.

**ఎల్‌బీజి భవన్‌లో....**

నగరంలోని ఎల్బీజీ భవన్ నందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రఘురామ్, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, జీఎంపిఎస్ జిల్లా కార్యదర్శులు సిహెచ్. వినోద్, కెఎఫ్ బాబు, టి. తిరుపతిరావు, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు అట్లూరి రాఘవులు, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, రజక వృత్తుదారుల సంఘం జిల్లా నాయకులు శ్రీనివాసులు రవణమ్మ జన విజ్ఞాన వేదిక నాయకులు నల్లూరి వెంకటేశ్వరరావు, యస్.వి.రంగారెడ్డి, యన్.నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

**నిడమనూరులో...**

టంగుటూరు మండలంలోని యం. నిడమలూరు గ్రామంలో ప్రపంచ మేధావి, జ్ఞాని, న్యాయ కోవిదుడు, ఆర్థికవేత్త, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దళిత జనసేవ సంఘం, రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మేళం శ్రీనివాసరావు, పి.మోహనరావు. పి. సురేష్ బాబు. డి.బాబ్జి. యం.రమేష్ బాబు టి. రవి వైవి.పి.దేశింగరావు. పి. బ్రహ్మయ్య యం. శ్రీను. మరియు అంబేద్కర్ యువజన సంఘం పాల్గొన్నారు.

**కొత్తపట్నంలో...**

కొత్తపట్నంలో బి.ఆర్ అంబెడ్కర్ 33 జయంతి వేడుకలు ఘనంగా మండల నిర్వహించారు. నంది అవార్డు గ్రహీత పిన్ని వెంకటేశ్వర్లు, ఈతముక్కల, అల్లూరు, పాదర్తి, మడనూరు గ్రామాలలోని అంబేద్కర్ విగ్రహాలకు స్థానిక యువకులు, పెద్దలు అశేషంగా తరలివచ్చి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. గ్రామాలలోని పురవీధుల్లో అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గడ్డం అమృతపాణి, శ్రీనివాసరావు, శాంతారావు, శ్రీనివాస్, రవి, ఏడు కొండలు, జజ్జర శ్రీను పాల్గొన్నారు.

బిటిఏ ఆధ్వర్యంలో....

బహుజన టీచర్స్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా శాఖ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలతో నివాళులర్పించారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పర్రె వెంకట్రావు, ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం సిండికేట్ నెంబర్ టి.సుమతి, మండల విద్యాశాఖ అధికారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతి కిషోర్ బాబు, ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎం హర్ష ప్రీతం, ఎంఈఓల సంఘం జిల్లా అధ్యక్షులు బత్తుల నాగేంద్ర వదన్, బిటి ఏ రాష్ట్ర కార్యదర్శి మద్దిరాల శరత్ చంద్రబాబు పాల్గొన్నారు.

**రాజ్యాంగాన్ని మారుస్తామన్న**
**బీజేపీని ఓడించండి : నీలం**

భారత రాజ్యాంగాన్ని మారుస్తామంటున్న భారతీయ జనతా పార్టీని ఓడించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు పిలుపునిచ్చారు. ఆదివారం భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఒంగోలు పట్టణంలోని నీలంపాలెం అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగాయి.

ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన నీలం నాగేంద్రరావు మాట్లాడారు. నీలం పాలెం అంబేద్కర్ యూత్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏలూరి శ్రీనివాసరావు, మాల మహా నాడు దారా అంజయ్య, కాకుమాను రవి, ముత్తన పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

**శక్తి సదన్‌లో....**

శ్రీబాబాసాహెబ్ అంబేద్కర్ 133వజయంతి పురస్కరించుకొని ఒంగోలులోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఆంధ్రప్రదేశ్ మహిళాభ్యుదయ సమితి నిర్వహిస్తున్న శక్తి సదన్ లో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి .ఆయన చిత్రపటానికి దండ వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సమితి కోశాధికారి బీరం అరుణ అధ్యక్షత వహించగా సమితి అధ్యక్షురాలు తేళ్ల అరుణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి సదన్ సిబ్బంది సిహెచ్ కనకదుర్గ గుంటుపల్లి శ్రీదేవి నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

**బిఎస్‌పి ఆధ్వర్యంలో....**

డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ 133వ జన్మదిన వేడుకలు పురస్కరించుకుని బిఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఒంగోలు నియోజకవర్గ అసంబ్లీ అభ్యర్థి తాటిపర్తి వెంకటస్వామి, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి ధరనికోట లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొని కలెక్టరేట్ ఎదుట ఉన్న అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## జగనన్నపై జరిగిన దాడి అమానుషం

### దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలి

### వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి చేరెడ్డి డిమాండ్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిపై దాడిచేయడం అమానుషమని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర యువజన కార్యదర్శి చేరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో నిరసన తెలిపారు. దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. జగనన్న చెప్పట్టిన సిద్ధం సభలు, బస్సుయాత్రకు వస్తున్న ప్రజా ఆదరణను చూసి ప్రతి పక్షాలు ఓర్వలేక జగనన్నపై హత్యాయత్నానికి పాల్పడటం దురదృష్టకరమన్నారు. జగనన్నకు వస్తున్న అశేష జనాదరణను చూసి సహించలేకనే కదా చంద్రబాబు నీ పచ్చమూకలతో ఇలాంటి దుశ్చర్యకు ఒడిగట్టావన్నారు. ఇలాంటి కుట్రకు పాల్పడిన నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ ఈసారి రాజకీయ సమాధి అవడం ఖాయమని చేరెడ్డి తెలిపారు.

## నల్లబ్యాడ్జీలతో వైసీపీ నాయకులు నిరసన

తాళ్లూరు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పై దాడికి నిరసనగా దర్శి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఆదేశాలతో నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. తాళ్లూరు మండలం లోని తూర్పు గంగవరం వైసీపీ పార్టీ కార్యాలయంలో ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్నకు వస్తున్న ఆదరణ చూసి చంద్రబాబు ఆయన టీం ఇటువంటి భౌతిక దాడులకు దిగుతున్నారని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మండల ఇంచార్జిలు మస్తాన్ రెడ్డి, యం.నరసింహారెడ్డి, మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు తూము సుబ్బారెడ్డి జడ్పీటీసీ మారం వెంకట రెడ్డి, వైస్ ఎంపీపీలు వెంకటేశ్వర రెడ్డి, మంచాల ప్రియాంక నాగార్జునరెడ్డి, జేసిఎస్ కన్వీనర్ యాడిక శ్రీనివాసరెడ్డి, తాళ్లూరు మాజీ ఎంపీపీలు మధుసూదన్ రెడ్డి, మోషే, సొసైటీ అధ్యక్షులు యల మందారెడ్డి, జయరామిరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు ఇంద్రసేనారెడ్డి, సుబ్బారెడ్డి, మంచాల



వెంకటేశ్వరరెడ్డి, వెంకటరామిరెడ్డి, తాళ్లూరు ఎంపీటీసీ ప్రభుదాస్, సుమలత శ్రీకాంత్ రెడ్డి, చార్లెస్, మందా శ్యాంసన్ వెంకటేశ్వర్లు, గుజ్జుల యోగిరెడ్డి, గోపు శ్రీనివాస రెడ్డి, యత్తపు మధు, గుజ్జుల తిరపతిరెడ్డి, అధ్యక్షులు సంగ్గ కొండారెడ్డి, యత్తపు కొండారెడ్డి, మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు పునూరి దేవదానం, మన్నెరెడ్డి భీమిరెడ్డి, నాగమల్లేశ్వర రెడ్డి, గూడ గోపాల్ రెడ్డి, వెంకట్రావు, రవి చంద్ర రెడ్డి, సింగారెడ్డి శ్రీనివాసరెడ్డి, జక్కుల రామకృష్ణ, కాలేషా, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గృహ సారధులు, అభిమానులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న పోలేరమ్మ దేవస్థానం ఆలయంలో ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి ఆలయంలో చేరుకున్నారు భక్తులకు కోరిన కోరికలు తీర్చే తల్లి పోలేరమ్మ అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించినట్లు ఆలయ ఈవో ఆర్.శివ శంకర్ రావు తెలిపారు.



## సీఎం జగన్మోహన్ రెడ్డిపై దాడి అమానుషం



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎమ్మెల్యే అన్నా రాంబాబు నివాసంలో సమావేశమై. శనివారం విజయవాడలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై దాడి చేయడం హేయమైన చర్య అని, ప్రజల మన్ననలు పొందుతూ, ప్రజా బలంతో ముందుకు సాగుతున్న జననేతపై రాళ్ల దాడి చేయడం అప్రజాస్వామికమని, ప్రజాస్వామ్యంలో ప్రత్యక్షంగా ఎదుర్కోవాలని ఇలా దొంగచాటుగా రాళ్ళు వేపించడం సరికాదన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే అన్నారాంబాబు సతీమణి దుర్గాకుమారి, తర్లుపాడు జెడ్పీటీసీ వెన్నా ఇందిర హనుమారెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ గుంటక వనజాక్షి, ఇతర మహిళా నాయకులు పాల్గొన్నారు.

## వృద్ధ మహిళను కాపాడిన పోలీసులు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు గ్రామానికి చెందిన దార్ల కొండమ్మ అను వృద్ధ మహిళ కుటుంబ సమస్యల నేపథ్యంలో విరక్తి చెంది చనిపోవాలనే ఉద్దేశంతో అలగాయపాలెం రైల్వే గేట్ దాటి రైలు పట్టాలపై లోపలికి నడుచుకుంటూ వెళ్తుండ టాన్ని గమనించిన గేట్ మాన్ వెంటనే డయల్ 100కి ఫోన్ చేయగ, అక్కడి నుండి వచ్చిన సమాచారం మేరకు ఉలవపాడు ఎస్.ఐ ఏ.బాజిరెడ్డి ఆ ప్రాంతానికి చేరుకుని మహిళను ఆత్మహత్య ప్రయత్నం విరమింప చేసి పోలీస్ వాహనంలో ఇంటికి తీసుకెళ్లి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్



కర్లపాలెం,మేజర్‌న్యూస్: పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని టీడీపీ ,జనసేన,బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి నరేంద్ర వర్మ తనయుడు రాకేష్ వర్మ అన్నారు.కర్లపాలెం ఐలాండ్ సెంటర్లోని బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ పార్టీ కార్యాలయంలో రాకేష్ వర్మ మాట్లాడుతూ బి ఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాలన్నారు. జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ గుంపుల కన్నయ్య ,ప్రముఖ న్యాయవాది బెజ్జం వెంకటేశ్వర్లు,మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు వై భూపతిరావు, కత్తి దానియేలు ,గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ బాజి తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మెట నాగేంద్ర రెడ్డి, కుమ్మరికుంట దాస్ ,ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష,మాజీ కో ఆప్షన్ సభ్యులు బాష,కరిముల్లా ఖాన్ ,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌పై రాయి విసిరిన వారిని వెంటనే అరెస్టు చేయాలి: గోన రంజిత్ కుమార్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: జగన్మోహన్ రెడ్డిపై రాయితో దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని వైసిపి క్రిస్టియన్ మైనార్టీ విభాగ జిల్లా అధ్యక్షులు గోన రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. గిద్దలూరులో ఆయన మాట్లాడుతూ దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశాను. భవిష్యత్తులో ఇలాంటి ఫలితాలు మరల పునరావృతం కాకుండా చర్య తీసుకోవాలని ఒక ప్రకటనలో కోరారు.

# ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అభ్యర్థులకు ఘన స్వాగతం

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: మే నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిపై ఒకటి, ఎమ్మెల్యే అభ్యర్థిపై మరొకటి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తు పై ప్రతి ఒక్కరూ ఓటు వేసి వేయించి గెలిపించాలని ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, యర్రగొండపాలెం వైసీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అభ్యర్థించారు. ఆదివారం యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఐదు మండలాల్లో కార్యకర్తల సమావేశంలో భాగంగా పుల్లలచెరువు మండల, యర్రగొండపాలెం మండలల్లో వైసీపీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో వారు పాల్గొన్నారు. ముందుగా పుల్లలచెరువులోని నాయకులు కార్యకర్తలతో సమావేశం అయ్యారు. అనంతరం యర్రగొండపాలెంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంనకు వచ్చిన ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి భాస్కర్ రెడ్డికి ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్‌కి



ఎర్రగొండపాలెం వైఎస్సార్‌సీపీ నాయకులు యువత సభ్యులు భారీ బైక్ ర్యాలీ ఏర్పాటు చేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అభ్యర్థులు బైక్ పై ర్యాలీ లో పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశం లో వారు మాట్లాడుతూ ప్రతి పేదవానికి మంచి చేయాలన్నదే జగనన్న లక్ష్యం అన్నారు. అలాంటి మంచి చేస్తున్న ప్రభుత్వానికి మనమందరం అండగా ఉండి రానున్న ఎన్నికల్లో జగనన్న బల పరచిన వైసీపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. మార్కాపురం నియోజకవర్గ అభివృద్ధికి మేము ఎల్లవేళలా అందుబాటులో ఉండి కృషి చేస్తామన్నారు. గత ఐదేళ్ల జగనన్న పాలనలో లక్షలాది కుటుంభాలకు లబ్ది చేకూరిందన్నారు. సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా పనిచేసిన జగనన్న పాలన ను మరలా అత్యధిక మెజారిటీ తో గెలిపించుకుందామన్నారు.ముందుగా పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు భారీ గజమాలతో ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్‌లను ఘనంగా సన్మానించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి యర్రగొండపాలెం పుల్లల చెరువు మండలాల పరిది లోని వైసీపీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతిని ధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం బాగుపడాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి: జెడి శీలం

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్:ఆంధ్ర రాష్ట్రం బాగు పడాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని బాపట్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జెడి శీలం అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా చెరుకుపల్లి ఐలాండ్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగాలన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ షర్మిలారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు జరిగిందన్నారు. చెరుకుపల్లి ఐలాండ్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడానికి కొన్ని దుష్టశక్తులు ప్రయత్నం ప్రయత్నం చేస్తున్నార న్నారు.



విగ్రహాన్ని ఇక్కడ నుంచి ఒక అంగుళం కూడా కదిలించే ప్రయత్నం చేస్తే కాంగ్రెస్ పార్టీ తరఫున పోరాటం చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో రేపల్లె అసెంబ్లీ అభ్యర్థి నీఅఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కూరేటి భూషణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్మోహన్ రెడ్డిపై జరిగిన దాడిని ఖండించిన వైసీపీ నేతలు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: ఎస్ఐ వేముల సుధాకర్ బాబుకు వినతిపత్రం అందజేసిన వైసిపీ నేతలుతర్లుపాడు మండలం కేంద్రం అయిన తర్లుపాడులో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిపై దాడిని నిరసిస్తూ నల్ల బ్యాడ్జిలతో పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి ఎస్ఐ సుధాకర్‌కు వినతిపత్రంను వైసిపీ నాయకులు అందజేశారు. విజయవాడలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిపై దాడి చేయడం హేయమైన చర్య అని, ప్రజల మన్ననలు పొందుతూ,ప్రజా బలంతో ముందుకు సాగుతున్న జననేతపై రాళ్ల దాడి చేయడం అప్రజాస్వామికమన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రత్యక్షంగా ఎదుర్కోవాలని ఇలా దొంగచాటుగా రాళ్ళు వేపించడం సరికాదన్నారు. మరొకసారి ఇటువంటి ఘటనలు పునరావృతమైతే ప్రజలే నేరుగా ప్రతిపక్ష నాయకులకు బుద్ధి చెబుతారని,రాబోయే ఎన్నికల్లో వారికి డిపాజిట్లు కూడా రావని వారు హెచ్చరించారు. ఈ



కార్యక్రమంలో సర్పంచ్ పల్లెపోగు వరాలు, ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు దూదేకుల పెద్ద మస్తాన్, తర్లుపాడు మండల ఇంచార్జి శివన్నారాయణ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు ఎక్కంటి రామిరెడ్డి, పోతలపాడు సర్పంచ్ గాయం శ్రీనివాసరెడ్డి, వైసిపీ మండల నాయకులు సూరెడ్డి సుబ్బారెడ్డి, షేక్ అక్బర్ అలీ, కంది ప్రమీల రెడ్డి, వెలుగు వెంకటేశ్వర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డి సానుభూతి కోసం కొత్త డ్రామాకు తెరలేపారు



రేపల్లె, మేజర్‌న్యూస్: ఎన్నికలు దగ్గర పడడంతో జగన్ రెడ్డి కొత్త డ్రామాలు తెరలేపి సానుభూతి పొందేందుకు సిద్ధపడటం ఆయన పైన ప్రజలకు లేని నమ్మకాన్ని కల్పించేందుకేనని రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్య ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. గొడ్డలి వేటు కోడి కత్తి డ్రామాలు అయిపోయాయని ఇప్పుడు గులకరాయి దాడి డ్రామాకు జగన్ తెరలేపారని హెద్దేవా చేశారు. జగన్ రెడ్డి ప్రజలకు చెప్పుకోవడానికి ఒక మంచి పని కూడా లేదని అనుభవ రాహిత్యం అవినీతి అక్రమాలతో రాష్ట్రాన్ని సర్వనం సర్వనాశనం చేశారన్నారు. ఒక పరిశ్రమ తీసుకురాలేదు ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని రాష్ట్ర పురోగతిని సైతం బలి ఇచ్చారని ఆరోపించారు. అరాచకత్వంతో ఆంధ్రప్రదేశ్ ను అగాధ%శి%లోకి నెట్టారని ఇప్పుడు జగన్ రెడ్డి చేపట్టి ఎన్నికల ప్రచారంలో తీవ్ర ప్రజా వ్యతిరేకత వ్యక్తం కావడంతో కొత్త డ్రామాకు సిద్ధ పడ్డారని ఆరోపించారు. నాలుగు రోజుల్లో సంచలనమైన సంఘటన జరుగుతుందని ఎన్నికల మూడ్ ను మార్చేస్తుందంటూ వైసీపీ నేత అవుత శ్రీధర్ రెడ్డి చెప్పిన నాలుగవ రోజే ఈ గులకరాయి సంఘటన జరగడం ఈ డ్రామాలో ఒక భాగం కాదా అని ప్రశ్నించారు. రాత్రి 7 గంటల నుంచి బస్సు యాత్ర జరుగుతున్న ప్రాంతంలో కరెంటు తీసివేయడం ఎనిమిది గంటల పది నిమిషాలకు దాడి ఘటన అంటూ ప్రచారం చేయడం రాత్రి 11 గంటలకు కుటుంబ సమేతంగా వైద్యశాలకు వెళ్లడం ఇదంతా మీ సానుభూతి నాటకాలు కావాలని ప్రశ్నించారు. ఘటన జరిగిన నాలుగవ నిమిషానికి క్యాట్ బాల్ ఉపయోగించి గాయపరిచారు అని సాక్షి బులుగు మీడియా కు జగన్ సోషల్ మీడియాకు ఎలా తెలుసు అని ప్రశ్నించారు. డ్రామా జరిగినప్పుడు చుట్టూ ఉన్నది వైసీపీ కార్యకర్తలు పోలీసులు మరి నిందితుడిని ఎందుకు పట్టుకోలేకపోయారని ప్రశ్నించారు. మీరే చేయించుకున్నారని కుట్ర కాబట్టి పట్టుకోలేదని ఎద్దేవా చేశారు. క్యాట్ బాల్ తో దాడి జరిగితే సరిగ్గా కనుబొమ్మపై ఎలా తగులుతుందని ప్రజలు అమాయకులు కాదు అన్న సంగతి వైసిపి తెలుసుకోవాలని తెలిపారు. విజయవాడ పోలీస్ కమిషనర్ వైపల్లమా భాగస్వామ్యమా గుర్తు తెలియని వ్యక్తి రాళ్లు విసురుతుంటే భద్రత ఏమైందని ప్రశ్నించారు. విజయవాడలో సీఎం పర్యటనలకు మూడు గంటలు కరెంటు కోత ఎందుకు విధించారని సీఎం ర్యటన ప్రాంతానికి కరెంట్ ఇవ్వలేని దుస్థితిలో ఈ రాష్ట్రం ఉందా అని ఎద్దేవా చేశారు. చీకట్లో జగన్ రోడ్ షోకు ఎలా అనుమతించారు ఇది ముందస్తు కుట్రలో భాగం కాదా అని ప్రశ్నించారు. జగన్ గొడ్డలి కోడి కత్తి అయిపోయి ఇప్పుడు క్యాట్ బాల్ డ్రామా మొదలు పెట్టారని అర్థమైందన్నారు.

## వైసీపీ నాయకులు టీడీపీలో చేరిక



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం, బసివిరెడ్డిపాలెం కు చెందిన రెడ్డి సామజిక వర్గానికి చెందిన వైసిపీ కార్యకర్తలు 26మంది బాపట్ల మండల మాజీ అధ్యక్షులు కావూరి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ముడుగు వెంకటేశ్వర్లు రెడ్డి, మర్రుప్రోలు వెంకటేశ్వర్లు రెడ్డి, కోకి యలమంద రెడ్డి, మర్రుప్రోలు యదలా రెడ్డి, కోకి ఉమా కోటి రెడ్డి, మంచాల కొండలు రెడ్డి, కోకి అంజిరెడ్డి, కోకి తిరుపతి నాగరాజు, మున్నం వెంకట స్వామి రెడ్డి, కోకి లక్ష్మి నారాయణ రెడ్డి, ఆట్ల ముత్యాల రెడ్డి, ఆసోది సురేష్ రెడ్డి, కోకి బ్రహ్మ రెడ్డి, మర్రుప్రోలు చందు రెడ్డి, కోకి ఏడుకొండలు రెడ్డి, మర్రుప్రోలు గోపి రెడ్డి, మున్నం విజయ సింహ రెడ్డి,మున్నం మణికంఠ రెడ్డి, ముడుగు మణికంఠ రెడ్డి, మున్నం సుబ్రహ్మణ్యం రెడ్డి, కోకి శివాజి రెడ్డి, మర్రుప్రోలు శివ దుర్గ రెడ్డి, మర్రుప్రోలు వెంకటేశ్వర రెడ్డి, కోకి శ్రీనివాస రెడ్డి, మర్రుప్రోలు రామ కోటి రెడ్డి టీడీపీ, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ కండువాకప్పుకొని పార్టీ లోకి చేరారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

నగరం, మేజర్‌న్యూస్: ఎన్నో అవమా నాలు, అసమానతలు, అంటరానితనా నికి గురైన డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ దేశంలోని పేద ప్రజల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, ఆయన రచనలు దేశ ప్రగతికి మూలమని ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పలువురు వక్తలు ఉద్బోదించారు. ఆది వారం డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా అంబేడ్కర్ 133వ జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల పరిధిలోని నగరం, తాడివాక వారిపాలెం, వెనిగళ్ళ వారిపాలెం, పూడి వాడ, పెదపల్లి, మట్ల పూడి, బోరమా దిగపల్లి, ధూళిపూడి, మంత్రిపాలెం తది తర గ్రామాల అంబేడ్కర్ యూత్ సభ్యు లు, గ్రామస్తులు, డివైఎఫ్ఐ రేపల్లె నియోజకవర్గ కన్వీనర్ కెవి లక్ష్మణరావు తదితరులు డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.







## పుల్లలచెరువు పట్టణం ఎస్సీ పాలెం నుండి 15 వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరిక

పెద్ద దోర్నాల, మేజర్ న్యూస్ : పుల్లలచెరువు పట్టణంలోని ఎస్సీ పాలెం నుండి 15 వైసిపి కుటుంబాలు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ కూటమిఅభ్యర్థి  గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి ఎరిక్షన్ బాబు . కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. జమ్మి వైసిపి ఎంపిటిసి బత్తినేని వెంకటేశ్వర్లు వైసీపీ నుండి టిడిపిలో చేరారు.చంద్రబాబు.ఎరిక్షన్ బాబు పై ఉన్న నమ్మకంతో తమ గ్రామ అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని అందుకే తాము టీడీపీలో చేరినట్లు వారు తెలిపారు.. టీడీపీలో తగిన గౌరవం గుర్తింపు కల్పిస్తామని .ఎరిక్షన్ బాబు తెలిపారు. ఆయన మాట్లాడుతూ. చంద్రబాబు లోకేష్ పవన్ సభలకు వస్తున్న ఆదరణ చేస్తే ప్రజలు ఎటువైపుఉన్నారు ఈపాటికి అందరికీ అర్థమవుతుందన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ అభివృద్ధి కుంటుపడింది అన్నారు. అభివృద్ధి జరగకపోవడంతో దీంతో ప్రజలు కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంకూటమి ఎంపీ అభ్యర్థి మా గుంట శ్రీనివాస్ రెడ్డి. ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపిస్తే మళ్లీ బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. చంద్రబాబు విజన్ ఐటీరంగం అభివృద్ధి చేశారు. అభివృద్ధి సంక్షేమం చంద్రబాబు దెయ్యం. సూపర్ సిక్స్.పథకాలతో ప్రవేశపెట్టారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3000. నిరుద్యోగి యువకులకు. ప్రభుత్వం రాగానే మొదటి సంతకంతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తాము. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు కార్పొరేషన్ ద్వారా వారికి అవకాశాలు కల్పిస్తాం. మార్కాపురం జిల్లా కేంద్రంగా చేస్తాం. వెలుగొండ ప్రాజెక్ట్ మేము పూర్తి చేస్తాం. దివ్యాంగులకు 6000 పింఛన్. బీసీ కార్పొరేషన్ ద్వారా ఆదరణ పనిముట్లు అందజేస్తాం. డిప్ ఇరిగేషన్ ద్వారా 90% సబ్సిడీకి రైతులను ఆదుకుంటాం. అన్నారు. ఈ కార్యక్రమంలో దోర్నాల తెలుగుదేశం నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి. అంబటి వీరారెడ్డి. లాయర్ కాశయ్య. దొడ్డ శేషాద్రి. ఈదర మల్లయ్య. జనసేన అధ్యక్షులు కేతి. మురళి. బిజెపి నాయకులు తంగిరాల సీతారెడ్డి. తంగిరాల అశోక్ రెడ్డి. పుల్లలచెరువు గ్రామం నుండి టిడిపిలో చేరిన వారు రావూరి శేషయ్య. రావూరి. ఏసేపు. రావూరి పిచ్చయ్య. రావూరి చిన్న ఆనంద్ రావు. రావూరి .సాయి. జమ్మలమూడి ఏసుబాబు. బడిపాటి పెద్దకోటయ్య. జయలక్ష్మి. అనేకమంది నాయకులు చేరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం .జనసేన .బిజెపి .నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఎన్డీఏ కూటమికి ఎమ్మార్పీఎస్ మద్దతు



కొండపి, మేజర్‌న్యూస్: ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 12 నియోజకవర్గాలలోని ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ మద్దతు తెలుపుతున్నట్లు ప్రకాశం జిల్లా ఎంఎస్పి అధ్యక్షులు తొరటి ఆనంద మాదిగ తెలిపారు. ఆదివారం స్థానిక సాయి సీతారామ కళ్యాణ మండపంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆనంద్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కట్టుబడి ఉన్నారని అందులో భాగంగా ఎన్డీఏ కూటమి మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు కూడా వర్గీకరణకు కట్టుబడి ఉన్నట్లు హామీ ఇచ్చారన్న విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వర్గీకరణ కట్టుబడి ఉంటానని గతంలో హామీ ఇచ్చారని అంతేకాకుండా తన తండ్రి దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సమాధి సాక్షిగా ఆనాడు మొదటి ప్లీనరీలో కూడా వర్గీకరణకు హామీ ఇచ్చారని అంతకుముందు ఎంపీగా ఉన్నప్పుడు మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రి ఉన్న సమయంలో కూడా లేఖ రాయడం జరిగిందన్న విషయాన్ని పత్రిక విలేకరులతో చెప్పారు. వర్గీకరణకు అడ్డుపడే శక్తులతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అండగా నిలిచారని ఆవేదన వెలబుచ్చారు. కొండపి నియోజకవర్గం ఎంఎస్పి ఇన్చార్జి పూనూరి క్రిస్టఫర్ మాదిగ మాట్లాడుతూ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ఎన్డీఏ కూటమికి అభ్యర్థికి మద్దతు ఇస్తుందని అందులో భాగంగానే ఎన్డీఏ అభ్యర్థులు గెలుపుకు ఎమ్మార్పీఎస్ కృషి చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో ఆరు మండలాల ఎంఆర్పిఎస్ ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల నాయకులు ఎం.రాజారామ్, ఎంఆర్పిఎస్ సింగరాయకొండ అధ్యక్షులు పులి వెంకటేశ్వర్లు, జరుగుమల్లి ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పొన్నలూరు మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పంది ప్రభుదాస్, మర్రిపూడి మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు మోయిడీ బసవయ్య మాదిగ, టంగుటూరు మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు తలారి కోటేశ్వరరావు మాదిగ, కొండేపి మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు పెముల జగన్ మాదిగ, మర్రిపూడి మండల విహెచ్పిఎస్ అధ్యక్షులు కిందిరా ఇజ్రాయిల్ మాదిగ, కొండపి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ నాయకులు మన్నం రాజేష్, ఆర్‌జై కుమార్, దేవరపల్లి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తి పలు దేశాలకు ఆదర్శప్రాయం

**- బీజేపీ నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి**



మార్కాపురం, మేజర్‌న్యూస్: రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతిని పురష్కరించుకొని దేశవ్యాప్తంగా జయంతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. బీజేపీ నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఆ మహనీయుడికి హైదరాబాద్‌లో నివాళులు అర్పించారు. కూకట్ పల్లిలోని వై.జంక్షన్‌లో ఉన్న అంబేద్కర్ సర్కిల్‌లో విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ అభిమానులతో కలిసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానం, భావి భారత వికాస దిక్సూచి ఆయన చూపిన రాజ్యాంగ స్ఫూర్తి పలు దేశాలకు ఆదర్శప్రాయం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నేతలు, బహుజన వాదులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగింది. మండలంలోని చాకిచర్ల, శ్రీశ్రీ నగర్‌లో అంబేద్కర్ యువజన సంఘం, చాగొల్లు సర్పంచ్ లేళ్ళపల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకం

**- అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పువ్వాడి వెంకటేశ్వర్లు**

పామూరు, మేజర్‌న్యూస్: బడుగు బలహీన వర్గాల కోసం అన్ని రకాల హక్కులను కల్పించిన ఘనత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు దక్కుతుందని అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం అని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. బాబా సహెబ్ అంబేద్కర్ 134వ



జయంతి సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివాసులు, ఐ టిడిపి నియోజకవర్గ కో ఆర్డినేటర్ మార్నేని రామకృష్ణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు డోలా శేషాద్రి, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, షేక్. గౌస్ బాషా, సయ్యద్ అమీర్ బాబు, మన్నం రమణయ్య, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగుళూరు)మోరుబోయిన హుస్సేన్ రావు యాదవ్, యారవ ప్రసాద్ రెడ్డి, మద్దిశెట్టి రమాదేవి, బొల్లా నరసింహారావు, ఉప్పలపాటి హరిబాబు, పోకా

## అంబేద్కర్ సేవలు అభినందనీయం

మార్టూరు, మేజర్‌న్యూస్: అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు ఆధ్వర్యంలో స్థానిక ఎఫర్ట్ ఆఫీస్ నందు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా రోటరీ క్లబ్ సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి భారతదేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ప్రపంచంలో అత్యంత తెలివైన నాయకులలో అంబేద్కర్ ఒకరని రోటరీ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు, రోటరీ సభ్యులు కొనియాడారు.



## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు తర్లుపాడు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదటిగా ర్యాలీ నిర్వహించి జై భీమ్ నినాదలతో బస్టాండ్ సెంటర్‌కు చేరి మహనీయుడి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వనపర్తి నాగేంద్ర, ఇట్టే వెంకటయ్య, బేడుదూరి పుల్లయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగ శిల్పి అంబేద్కర్ అని రాజ్యాంగానికి లోబడి అన్ని వ్యవస్థలు పనిచేస్తున్నాయి. ఈ దేశ మొదటి న్యాయశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన గొప్ప నాయకుడు దేశ ప్రజల్లో సమానత్వం కోసం అహర్నిశలు పరితపించిన కృషీవలుడు, మేథావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని బ్రిటీష్ పాలకుల కబంధ హస్తాల నుంచి దేశమంతా స్వేచ్ఛా వాయువుల కోసం తపిస్తోన్న స్వాతంత్ర్యోద్యమ కాలంలో బడుగు, బలహీన వర్గాల సామాజిక, రాజకీయ హక్కుల కోసం నిరంతర పోరాటం చేసిన ధీశాలిబాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మన అందరికీ ప్రతి సామాన్యుడికి సమానమైన హక్కులు కల్పించే విధంగా చేతికి ఒక ఆయుధం అందించారు. ఆయుధం పేరే ఓటు మీ ఓటుతో మీ తలరాత ను మీరే మార్చుకోండి అని గొప్ప సందేశాన్ని ఇచ్చారు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆయన ఆశయాలకు తగ్గట్టు అదే సిద్ధాంతాలతో ఓటు హక్కును మద్యానికి డబ్బుకు అమ్ముకోకుండా ప్రజాసేవ చేసే వారికే వివువైన ఓటు వేయాలని తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్, డ్రింక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తర్లుపాడు అంబేద్కర్ యూత్, మెండెం కాశీకొండలు, రామయ్య, బెనర్జీ, సన్నీ, మెండెం కాశీరావు, ప్రసాద్, విజయ్, నాగేంద్ర, వెంకటయ్య, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ముండ్లమూరు, మేజర్ న్యూస్. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ముండ్లమూరులో ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు. దళిత నేతలు పాలేపోగు డాగ్లాస్, గోపనబోయిన ఫిలిప్ రాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలును నిర్వహించారు. ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు బ్రేడ్, పండ్లు పంపిణీ చేశారు. పోలవరం గ్రామంలో లైన్ మాన్‌గా పనిచేస్తున్న వీరంజనేయులు ఇటీవల మృతి చెందారు. ఆయన చిత్రపటానికి, అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం మజ్జిగ ప్యాకెట్‌లు పంపిణీ చేశారు.

## సింగరాయకొండలో సైకిల్ హుషారు



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటమి అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ప్రత్యమని కొండపి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మండలం సోమరాజుపాలెం గ్రామానికి చెందిన అలహరి బాలాజీ, అలహరి సుబ్బారావు, గుండ్రెడ్డి శివ ప్రసాద్, శీలం లక్ష్మయ్య, శీలం వెంకట్రావు గ్రామ పార్టీ అధ్యక్షులు శీలం సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో టిడిపిలో చేరగా వారికి శాసనసభ్యులు లిడాఎం డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిలి కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి తగిన గౌరవం ఉంటుందని అందరూ సమానంగా పనిచేసే రాబోయే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసరెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థిగా తనని గెలిపించాలని కోరారు. సంక్షేమ అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్యే స్వామి అన్నారు. బాబు సూపర్ సిక్స్ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

## ఎమ్మెల్యే డాక్టర్ స్వామి ఇంటింటా ప్రచారం



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన టంగుటూరులో ఆదివారం రాత్రిఅరుంధతి నగర్, బుచ్చి రాజుపాలెం ప్రాంతాలలో కొండేపి ఎమ్మెల్యే డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి ఆయా ప్రాంతాల ప్రజలతో మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలనువివరించారు. తాము అధికారంలోకి వస్తే దళిత ప్రజల సంక్షేమం కోసం కృషి చేసి వారి ఆర్థిక ఎదుగుదలకు పాడుపడతామని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ మాటలు నమ్మి మోసపోవద్దని, ఇప్పటికే రాష్ట్రము అన్ని విధాల నష్టపోయిందని తెలిపారు. రానున్న ఎన్నికలలో తనను కొండేపి ఎమ్మెల్యేగా, మా గుంట శ్రీనివాసులు రెడ్డిని ఒంగోలు పార్లమెంటు సభ్యులుగా గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కే.విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు, టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం జగన్మోహనరెడ్డిపై దాడి అమానుషం

**- మాజీ ఎమ్యెల్యే కదిరి బాబురావు**



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిపై విజయవాడ సింగునగరులో మేమంతా సిద్ధం బస్సుయాత్ర చేసే సమయంలో రాయితో దాడి చేయడం అమానుషమని మాజీ ఎమ్యెల్యే వైసీపి సీనియర్ నాయకులు కదిరిబాబురావు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మాట్లాడుతూ సీఎం జగన్ దాడి వెనుక కుట్రదాగి ఉన్నట్లు ప్రజల్లో జగన్మోహనరెడ్డికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక టీడీపి నేతలు దారుణాలకు పాల్పడుతున్నారని అన్నారు.అదేవిధంగా ఇలాంటి దాడులకు సీఎం జగన్ భయపడేవారు కాదని దాడుల తో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి వచ్చేఎన్నికల్లో లబ్ది పొందాలనుకోవడం భ్రమమాత్రమేనని పేర్కొన్నారు . రాష్ట్రంలో ప్రశాంతంగా ఉన్న వాతావరణాన్ని చెడగొ ట్టడం మంచి పద్దతి కాదని ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని సీఎంపై రాళ్లదాడిని తీవ్రంగా ఖండి స్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రిపై దాడివెనుక ఎంత పెద్దవారు ఉన్న దాడి ఘటనపై పూర్తి స్థాయిదర్యాపు చేసి కఠినంగా శిక్షించాలని కదిరి బాబురావు ప్రకటనలో అన్నారు.

# టీడీపీ తీర్థం పుచ్చుకున్న మాజీ మార్కెట్‌చైర్మన్ జాస్టి వెంకట నారాయణ



- ఎంపీటీసీ జాస్టి హేమలత
- సర్పంచ్ గర్నపూడి కోటమ్మ చిన్నబ్బాయి
- మాజీ సర్పంచ్ జాస్టి గోపాల కృష్ణ
- ఉప సర్పంచ్ కొమెర వెంకటేశ్వర్లు
- 500 కుటుంబాలు తెలుగుదేశంలో చేరిక
- తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఏలూరి

మార్టూరు, మేజర్‌న్యూస్: వైసీపీ సీనియర్ నేత మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాస్టి వెంకటనారాయణ (బాబు) తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షు ఓలు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు ఆయనకు ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతోపాటు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్, ఎంపీటీసీ లతో పాటు వందమంది వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ జాష్టి వెంకటనారాయణ బాబు మాట్లాడుతూ కూటమి అభ్యర్థి తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నాయకత్వాన్ని బలపరిచేందుకు భారీ మెజార్టీ సాధించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా ఎమ్మెల్యే ఏలూరి విశేష కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్ గర్నెపూడి కోటమ్మ, మాజీ సర్పంచ్ జాష్టి గోపాలకృష్ణ, ఎంపీటీసీ జాష్టి హేమలత, మాజీ ఎంపిటిసి ఉప సర్పంచ్ కొమర వెంకటేశ్వర్లు, పంచాయతీ మెంబర్లు కొమరవెల్లి చిన్నబ్బాయి చాటగడ్డ బ్రహ్మ దేవి, గోపతోటి వెంకటేశ్వర్లు, నల్లపనేని రంగారావు, నాగండ్లదేవి, తాటి లక్ష్మి, బండి సుబ్బాయమ్మ ,తన్నీరు మహాలక్ష్మి, గోపతోటి నాగేశ్వరరావు తో సహా 500 కుటుంబాలు వైసీపీని వీడి ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో టిడిపిలో చేరారు.

## సానుభూతి డ్రామాలు చెల్లవు జగన్: ఎమ్మెల్యే స్వామి



పొన్నలూరు, మేజర్‌న్యూస్: ప్రతి ఎన్నికల్లో సానుభూతి డ్రామాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో ఉండరని కొండపి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మండల కేంద్రమైన పొన్నలూరులో ఆదివారం ఏర్పాటు చేసిన 133వ అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వచ్చిన ప్రతిసారి సీఎం జగన్ సానుభూతి డ్రామాలు వేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి జగన్మోహన్ రెడ్డి ఇలాంటి చౌకబారు పనులు చేయడం తగదని సూచించారు. వైకాపా అభ్యర్థి సురేష్ నియోజకవర్గంలో అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి కార్యకర్త కష్టపడి ఇంటింటికి చంద్రబాబు ప్రకటించిన బాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని స్వామి సూచించారు. రాబోయే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా శ్రీనివాస్ రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనని గెలిపించాలని స్వామి కోరారు. ముందుగా అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన కేక ని కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు, మాజీ అధ్యక్షులు మండవ ప్రసాద్, సీనియర్ నాయకులు కర్ణ కోటిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు కుర్ర మల్యాద్రి, ఎస్సీ సెల్ అధ్యక్షులు అరోణ్, ఒంగోలు పార్లమెంట్ ఎస్టి సెల్ ప్రధాన కార్యదర్శి రాపూరి కోటేశ్వరమ్మతోపాటు పలు గ్రామాలకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## వైసీపీ సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి: దద్దాల



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలోని వైసిపి ప్రభుత్వ సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి వైసిపికి అధికారం కల్పించి ప్రజలకు సేవలు అందించడానికి సహకరించి వైసిపిని గెలిపించాలని కనిగిరి వైసిపి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని కంభంపాడు, కె.అగ్రహారం గ్రామానికి చెందిన పలువురు వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా కంభంపాడు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ నుండి వైసిపిలో చేరినవారికి కండువాలు వేసి ఆహ్వానించారు. అనంతరం దద్దాల మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న సంక్షేమపాలన దేశానికీ ఆదర్శంగా నిలిచినట్లు అదేవిధంగా గత అయిదు సంవత్సరాల వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో అర్హతకలిగిన ప్రతికుటుంబానికి సంక్షేమపథకాలు అందించిన వైసీపీ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు సహకరించి రానున్న ఎన్నికల్లో సామాన్య కుటుంబానికి చెందిన నన్ను ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించడానికి అవకాశం కల్పించి అండగా నిలబడి గెలిపించాలని అదేవిధంగా ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని భారీఆధిక్యంతో గెలిపించి వైసీపీ సంక్షేమ ప్రభుత్వ స్థాపనకు కృషిచేయాలని ఆశీర్వదించి గెలిపించాలని కోరుతూ పార్టీలో చేరినవారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దద్దాల వెంట రాష్ట్రరెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచేరువు సత్యనారాయణరెడ్డి, పిడిసిసి బ్యాంకు చైర్మన్ వైయం ప్రసాదరెడ్డి(బన్నీ), జిల్లా వైయస్ఆర్‌టియుసి అధ్యక్షుడు మేకల బాలు, పలువురు మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ముక్తేశ్వరంలో గొట్టిపాటి కమల కిషోర్ ఎన్నికల ప్రచారం



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని ముక్తేశ్వరం గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌కు మద్దతుగా ఆదివారం గొట్టిపాటి కమల కిషోర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఆదివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆగిపోయిన అద్దంకి నియోజకవర్గ అభివృద్ధిని కొనసాగాలంటే మే 13న జరగనున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు బాపట్ల ఎంపీగా టి.కృష్ణ ప్రసాద్ అద్దంకి ఎమ్మెల్యేగా గొట్టిపాటి రవికుమార్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా కమల కిషోర్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మాటలు తప్ప చేసిందేమి లేదన్నారు. అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని. అన్నీ రోడ్లు పాడైపోయి రవాణా వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారై ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అస్తవ్యస్త విధా నాలతో జగన్ రెడ్డి రైతుల జీవితాలను దుర్భరం చేశాడ న్నారు. చంద్రబాబుపై కక్షతో 11లక్షల ఎకరాలకు నీరందించే పట్టిసీమను నిర్వీర్యం చేశాడన్నారు. పోలవరం ప్రాజెక్టును నాశనం చేశాడన్నారు. విపత్తుల సమయంలో సైతం రైతులను పరామర్శించే తీరిక లేకుండా పోయిందని, సాగునీరు ఇచ్చే దిక్కులేదని మండిపడ్డారు. ఐదేళ్ల పాలనలో వ్యవసాయ రంగాన్ని నాశనం చేసిన జగన్ రైతు ద్రోహిగా చరిత్రలో నిలిచిపోతాడన్నారు. 25వేల కోట్ల సబ్ ప్లాన్ నిధు లు దారి మళ్లించారని ఆగ్రహం వ్యక్తం చేసారు, దళితుడిని చంపి డోర్ డెలివరీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అంబే ద్కర్ విదేశీ విద్య పథకాన్ని అటకెక్కించారని అంబేద్కర్ పేరు తీసి తన పేరు పెట్టుకోవడం నిరంకుశ వైఖరికి నిదర్శనమన్నారు. దళితుల నెత్తిన భస్మాసుర హస్తం పెట్టిన జగన్మోహన్ రెడ్డికి ప్రజలు ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

## టీడీపీతోనే బీసీల అభివృద్ధి

**- నూకసాని బాలాజీ**



దర్శి, మేజర్‌న్యూస్: బిసిల పార్టీ టిడిపి అని, బి.సిలను రాజకీయంలోకి ఆహ్వానించింది ఎన్.టి.ఆర్ అని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ అన్నారు. ఈ నెల 16న దర్శిలో జయహో బిసి సదస్సు జరగనుండగా ఏర్పాట్లుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బిసిలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించినది స్వర్గీయ నందమూరి తారక రామారావు అన్నారు. వైకాపా పాలనలో బిసిల పై దాడులు పెరిగాయాని అన్నారు. టిడిపి అధికారం చేపట్టిన వెంటనే బిసిలకు రక్షణ చట్టంను చంద్రబాబు అమలు చేస్తారని అన్నారు. ఈ నెల 16వ తేదిన సాయంత్రం 4గంటలకు కురిచేడు రోడ్డులోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వెనుక వైపు ఖాళీ స్థలంలో నియోజకవర్గ స్థాయి జయహో బిసి సభ జరుగుతుందని, ఈ సభకు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ లలిత్ సాగర్,మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, పిడతల నేమిలయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు యాదగిరి వాసు, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు మోడి వెంకటేశ్వర్లు, బీజేపీ ఇంచార్జి మాడపాకుల శ్రీను, తిండి నారాయణ రెడ్డి, నాయకులు శాసనాల వీరబ్రహ్మం, మారెళ్ల వెంకటేశ్వర్లు, తిరుపతి రావు, బాలయ్య, శోభారాణి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ జయంతి



కంభం, మేజర్‌న్యూస్: ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కంభం పట్టణం కందులాపురం సెంటర్ నందు గల ఆర్ అంబేద్కం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా 133వ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు పానుగంటి శాలెం రాజు మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే నేడు అన్ని రాజకీయ వర్గాలకు స్వేచ్ఛ వచ్చిందని రాజ్యాంగమే లేకుంటే దళిత మైనారిటీ బీసీల పరిస్థితి చాలా దారుణంగా ఉండేదని రాబోయే రోజులలో రాజ్యాంగంపై దాడి జరిగే విధంగా పాలకుల ఆలోచన ఉందని ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయ పౌరుడుపై ఉందని రాజ్యాంగంపై వ్యాఖ్యలు చేస్తున్న రాజకీయ పార్టీలకు అంబేద్కర్ వారు ఇచ్చిన ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎమ్మార్పీఎస్ కార్యదర్శి నేదరపల్లి జయరాజ్ మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ వెనుకబడిన దళిత వర్గాల ప్రజలకు రెండు కళ్ళు లాంటి వారని వారిని సమానంగా గౌరవించవలసిన అవసరం సమాజంలో ఉన్న మనందరి బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, బీసీ మైనారిటీ నాయకులు దాసరి యోబు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మూడికొండయ్యయాదవ్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మండలంలోని వెంకటాయచెరువు గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త రియల్టర్ మూడికొండయ్య యాదవ్ కలిశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మహానగరానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై సంక్షేమపథకాలు అమలుపై ప్రజలు ఆనందంగా ఉన్నట్లు తెలిపారు.

## ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి



దర్శి, మేజర్‌న్యూస్: త్వరలో జరగబోవు ఎన్నికల నేపథ్యంలో ప్రకాశం జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కె. నాగేశ్వరరావు దర్శి పోలీస్ స్టేషన్ పరిధిలోని వీరయపాలెం, ముండ్లమూరు పరిధిలోని ఈదరలో పలు గ్రామాలను సందర్శించి ఓటర్లకు వినూత్న రూపంలో గ్రామాల్లోని ప్రజలకు ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై ఏమి చేయవచ్చు,చేయకూడదు అనే విషయాలపై అవగాహన కల్పించారు. ఎన్నికల్లో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా దానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని, ప్రతీ ఒక్కరు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలని విజ్ఞప్తి చేస్తూ గ్రామాలు, కాలనీలలో ఎన్నికల వేళ గొడవలు,అల్లరులు, సమస్యలకు దూరంగా ఉండాలని, సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా జరిగేలా అందరు సహకరించాలని పోలీసులు కోరారు. గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని ఎ.ఎస్.పి తెలియచేశారు.

# బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం

- తెలుగుదేశంతోనే బీసీల అభ్యున్నతి
- జనాధరణ కరువై.. కోడికత్తి లాంటి మరో డ్రామా
- రానున్న తెలుగుదేశం పాలనలో బీసీలకు సంక్షేమ పాలన
- గౌరవం లేని చోట ఉండకండి తెలుగుదేశం పార్టీలోకి రండి
- వైసీపీ నేతలు కార్యకర్తలకు ఎమ్మెల్యే ఏలూరి పిలుపు
- జయహెూ బీసీ సదస్సులో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, మేజర్‌న్యూస్: రానున్న తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని అమలు చేసి వారికి అండగా నిలుస్తామని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఆదివారం మార్టూరులో జయహెూ బీసీ సరస్సుకు హాజరై ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలో దుర్మార్గపు పాలన రాజ్యమేలుతుందన్నారు. రాష్ట్ర భవిష్యత్తుకు ప్రజలందరూ సరైన నిర్ణయం తీసుకోవాలని పిలుపునిచ్చారు. చంద్రబాబుతోనే రాష్ట్రంలో స్వర్ణ యుగం సాధ్యమవుతుం దన్నారు. రానున్న తెలుగుదేశం పాలనలో బీసీలకు సంక్షేమ పాలన అందిస్తామన్నారు. బీసీలకు అనేక సంక్షేమ పథకాలు అందించేందుకు మేనిఫెస్టో రూపొందించామన్నారు. బీసీల అభ్యున్నతికి తెలుగుదేశం కృషి చేస్తుదన్నారు. మళ్లీ అడ్డదారిలో అధికారం కోసం జగన్మోహన్ రెడ్డి డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. కోడికత్తి తగలబోతుందని నాడు తెలుసు.. రాయి పడబోతుందని నిన్న కూడా జగన్ కు తెలుసు అని కావాలనే తెలుగుదేశం పార్టీపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. జగన్ పై రాళ్ల దాడి కుట్రలో భాగమే. మళ్లీ ఒక అమాయకుడిని బలి చేసేందుకు పన్నాగం పన్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఎదుర్కొంటున్నారన్నారు. జగన్ చేతకానితనం వల్ల అవగాహన రాహిత్యం వల్ల అహంకారం వల్ల అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించారన్నారు. కేవలం డబ్బు సంపాదన కోసం మాత్రమే అధికారాన్ని ఉపయోగిస్తున్నారు. అనేక సంక్షేమ పథకాలను ఎత్తేసి ప్రజలకు పథకాలను దూరం చేశారన్నారు. ప్రజలకు ఎలాంటి సేవ చేయకుండా...గౌరవం లేని పార్టీలో ఉండడం అవసరమని ప్రశ్నించారు. పదిమందికి సహాయపడేలా... పదిమందికి ఉపయోగపడే పని చేసేందుకు రాజకీయం ఉండాలని... అక్కడ నాయకులంతా తెలుగుదేశం పార్టీలోకి రావాలని పిలుపునిచ్చారు. దుర్మార్గపు పాలన దుర్మార్గపు పాలన అంతం సాగనంపి... ప్రజలకు ఆత్మ గౌరవాన్ని అభివృద్ధిని ఇచ్చే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ఈ సమావేశంలో బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వా కార్యదర్శి గుంజి వెంకటరావు, బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు శివరాత్రి శ్రీనివాసరావు, మార్టూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు,రజక సాధికార కమిటీ పార్లమెంటు సభ్యులు పోలూరి సింగయ్య, పర్వతాలు, గురవయ్య, పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఆదినారాయణ, మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ రజాక్, పట్టణ అధ్యక్షుడు కామినేని జనార్ధన్, మహిళ నేతలు రమాదేవి, రాధా తదితరులు పాల్గొన్నారు.

# వైకాపాతోనే అభివృద్ధి సాధ్యం: బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి





ముండ్లమూరు, మేజర్‌న్యూస్: వైకాపాతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అని, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కాలన్న జగనన్న తోనే సాధ్యం అని దర్శి వైకాపా అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి అన్నారు. ముండ్లమూరు మండలంలోని పలు గ్రామా ల లో ఆదివారం శివ ప్రసాద్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ సారథి జగనన్న అని ఆయనను మరల సియం చేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకా యమ్మ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభి వృద్ధి ప్రదాత జగనన్న అని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పలు అభివృద్ధి, సంక్షేమ పథకా లను అమలు చేయటం జరిగిందని అన్నారు. ఈ నెల 18 న శివ ప్రసాద్ రెడ్డి దర్శి ఎమెల్యే అభ్యర్థిగా నామి నేషన్ వేయనున్నారని వైకాపా నాయకులు, కార్య కర్తలు, బూచేపల్లి అభిమానులు హాజరు కావాలని ఆమె కోరారు. ఆయా గ్రామాల ప్రజలు బూచేపల్లి కుటుంబానికి ఘన స్వాగతం పలికారు.

# ఇంటింటి ప్రచారంలో ఇంటూరి సౌజన్య

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని18 వ వార్డు, సిపిఐ కార్యాలయము, కోటారెడ్డి హాస్పిటల్ ఎదురువైపు ప్రాంతములలో ఇంటింటి ప్రచారంను కందుకూరు నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు గెలుపు కోసం భార్య సౌజన్య బిజెపి, జనసేన నాయకులు తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు . నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులతో విశేష సేవలు అందించి తమకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకొని ఎంతో మందిని ఆదుకున్న ఇంటూరి నాగేశ్వరరావు ను గెలిపించాలని ఇంటింటికి తిరిగి ఓటర్లను అభ్యర్థించారు..తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలో పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాల పంపిణీ చేశారు.. మే 13వ తారీకు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు పార్లమెంట్ ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కందుకూరు నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కందుకూరు



నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ ఘట్టమనేని హరిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షుడు మల్లేపల్లి ప్రసాదరావు, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు అధ్యక్షులు నగర జై కృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ ఈదర రవణమ్మ, రావి జాలయ్య, చిడిపోతు కోటేశ్వరరావు, గనిపినేని మల్లికార్జున, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు..

## తులసి బాయ్ మృతి తీరని లోటు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పులిపాడు తండాలో తులసి బాయ్ అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె మృతి టిడిపికి తీరని లోటు అని టిడిపి నాయకులు కడియాల సురేష్ అన్నారు. ఆమె మృతదేహానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట మాజీ యంపి టీసి తులసి నాయక్, స్థానిక టిడిపి నేతలు పాల్గొన్నారు.